హిజ్రి 14వ శతాబ్దపు అంతము

# ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ

రచన

**మౌల్వి ముహమ్మద్ ఆజమ్ ఇక్సీర్**

*మురబ్బి సిల్సిల ఆలియ అహ్మదియ్య*

అనువాదము

**హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్**

ప్రచురణ

నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

జిల్లా: గుర్దాస్ పూర్, పంజాబ్, ఇండియా- 143516

Padunalugava Shatabdapu Antamu
Imam Mahdi Alihissalam Avatarana
(Telugu)

The End of the Forteenth Century and
ADVENT OF THE IMAM MAHDI
(Peace be upon him)

(Choudveen Sadi Ka Ikhtitam aur
Zahoore Imam Mahdi Alihissalam)
(Urdu)

First Edition : 2015
Copies : 1000
Printed at : Fazl-e-Umar Printing Press Qadian
Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India, 143516

ISBN : 978-93-83882-67-0

ఇతర వివరములకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No.: 1800-3010-2131

**అహ్మదియ్య సంఘ స్థాపకులు**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి**

# ప్రకటన

"నేను అల్లాహ్ తాలా తరపున వాగ్దత్త మసీహ్, ప్రకటిత మహ్దీ, బాహ్యాంతర విభేదాలకు న్యాయ నిర్ణేతనని పవిత్ర దైవవాణి ద్వారా నాకు తెలుపనైనది."

(అర్బయీన్ నం.1, రూహానీ ఖజాయిన్ 17/345)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

# ముందు మాట

10 నవంబరు 1980 అనగా ఒకటి ముహ్హర్రముల్ హరామ్ 1401 హిజ్రి నుండి హిజ్రి సంవత్సరాది 15వ శతాబ్దము ప్రారంభమైనది. ఇస్లాం ప్రపంచమంతయు నూతన శతాబ్దమునకు ఘన స్వాగతము పలుకుతూ పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకొనెను. ప్రస్తుతం నేటికి 15వ శతాబ్దము లోని 37 సంవత్సరములు కూడ గడిచినవి.

14వ శతాబ్దపు ఆరంభము నుండే పవిత్ర ఖురాన్, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనములు, గత పండితుల వాఖ్యాల ఆధారముగా గత ముస్లిములు ఈ శతాబ్దపు ముజద్దిద్, ఇమామ్ మహ్దీ, వాగ్దత్త మసీహ్ అవతరణ కొరకు ఎదురు చూచుచూ యుండిరి. ఆ సందర్భమున అనగా ఈ (14వ) శతాబ్దపు ఆరంభములో అల్లాహ్ తాలా ఆజ్ఞానుసారము అహ్మదియ్య సంఘ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం గారు తానే ఈ కాలపు ముజద్దిద్, ఇమామ్ మహ్దీ, వాగ్దత్త మసీహ్ అని ప్రకటించుకొనిరి. హుజూర్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

1. “పదమూడవ శతాబ్దము ముగిసి పదునాలుగవ శతాబ్దము ప్రారంభమగుచుండగా అల్లాహ్ తాలా తన సువార్తవాణి ద్వారా నీవు ఈ శతాబ్దమునకు (ముజద్దిద్) సంస్కర్తవని నాకు తెలిపెను.”

(కితాబుల్ బరియ్యత్, రూహానీ ఖజాయిన్ 13/201).

2. “నేను అల్లాహ్ తాలా తరపున వాగ్దత్త మసీహ్, ప్రకటిత మహ్దీ, బాహ్యాంతర విభేదాలకు న్యాయ నిర్ణేతనని పవిత్ర దైవవాణి ద్వారా నాకు తెలుపనైనది.”

(అర్బయీన్ నం.1, రూహానీ ఖజాయిన్ 17/345)

3. “అల్లాహ్ తాలా పిడికిలిలో నా ప్రాణమున్నది. అతని సాక్ష్యముగా నేను ప్రకటించునదేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన హదీసులలో తెలిపిన వాగ్దత్త మసీహ్‌ని నేనే. ఇది సహీ బుఖారీ, ముస్లిం, ఇతర ఆరు సరియైన హదీసు గ్రంథాలలో ప్రస్తావించబడినది. وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا (అల్లాహ్ యే ఉత్తమ సాక్షి).”

(మల్ఫూజాత్: సంపుటి1, పుట 313)

పైన పేర్కొనబడిన అహ్మదియ్య సంఘ స్థాపకులు అలైహిస్సలాం గారి ప్రకటనలు నిజమైనవేనని అల్లాహ్ తాలా సహాయ, సహకారము, భూమ్యాకాశ సాక్ష్యాలు నిరూపించినవి. సత్బుద్ధి, చిత్తశుద్ధి గలవారు ఈ దైవ పురుషుని సంఘములో చేరి ఇస్లాం ధర్మ ప్రచార అనుగ్రహము పొందుచున్నారు. కాని సాధారణ ముస్లిములు, పండితులు నిరాకరించుచు తమ దృష్టిలో నేటికి 14వ శతాబ్దపు సంస్కర్త, ఇమామ్ మహ్దీ, వాగ్దత్త మసీహ్ అవతరణకై నిరీక్షించుచున్నారు. నిస్సందేహముగా పవిత్ర ఖురాన్, ప్రవక్త హదీసులలో ప్రస్తావించబడిన చిహ్నములు పూర్తయినవి. కాని వారు

15వ శతాబ్ది యందు ప్రవేశించినను వారి దృష్టిలో ఇప్పటి వరకు ఆ వాగ్దత్త అవతరించలేదు. తీవ్ర నిరీక్షణ పిదప ముస్లిములు నిరాశ, నిస్పృహకు లోనవుచున్నారు. ఈ అపనమ్మకము వలన ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ ప్రస్తావన గల హదీసులే సరియైనవి కావని అభిప్రాయ పడుచున్నారు. కావున మసీహ్, మహ్దీ రాక కొరకు నిరీక్షించుట శూన్యము. ఇట్టి విషయాన్ని

- ప్రఖ్యాత కవి అల్లామా ఇఖ్బాల్ ఇట్లు తెలిలిపిరి.

میناردِل پہ اپنے خدا کا نزول دیکھ     اب انتظارِمہدی وعیسیٰ بھی چھوڑ دے

అనగా నీ హృదయములోనే అల్లాహ్ అవతరణను గమనించు. ఇక మహ్దీ, ఈసా ఆగమన ఆశలు వదులుకొనుము.

- గౌ॥ శోరిష్ కాశ్మీరీ "చట్టాన్ లాహోర్" పత్రిక సంపాదకులు ఇట్లు అభిప్రాయపడిరి. "ఇక వాగ్దత్త మహ్దీ విశ్వాసము పరాజితుల, సాహసరహితుల బృందముతో గాయపరచబడినది."

**(చట్టాన్, లాహోర్ 2 మే 1962)**

ఇమామ్ మహ్దీ అవతరణ 14వ శతాబ్దములో అగునని ఎక్కడా వ్రాసి లేదని ఇంకొందరు తమకు తాము భావించుకొంటున్నారు. వాస్తవానికి పలు ముస్లిం దేశాలు 15వ శతాబ్దమును ఘనంగా స్వాగతించినను 14వ శతాబ్దము అంతము కానే కాదని మరికొందరు ముస్లిం సోదరులు తృప్తిపడుచున్నారు.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం, అహ్మదియ్య సంఘ స్థాపకుల ప్రకటనపై మన ముస్లిం సోదరులు ఇప్పటికైనా సహృదయము, చిత్తశుద్ధితో ఆలోచించినచో బాగుండును. వారీ విధముగా

ప్రకటించిరి.

اِسمعوا صَوت السمآء جآء المسیح جآء المسیح　　نیز بشنو از زمیں آمد امام کامگار
آسماں بارد نشاں الوقت میگوید زمیں　　ایں دو شاہد از پئے من نعرہ زن چوں بیقرار
وقت تھا وقتِ مسیحا نہ کسی اور کا وقت　　مَیں نہ آتا تو کوئی اور ہی آیا ہوتا

1. మసీహ్ అవతరించెనని భూమ్యాకాశపు పిలుపును వినుము.

2. భూమ్యాకాశము తగిన సమయములో నా రాక గురించి సాక్ష్యమిచ్చెను. ఈ రెండు సంకేతములు పదే పదే ప్రకటించినందున శ్రద్ధగా గమనించుము.

3. ఇది మసీహ్ అవతరణ సమయముగా నిర్ణయించబడెను. నేను రానిచో మరొకరు అవతరించియుండెడివారు.

కావున ఈ దైవదూత పిలుపును స్వీకరించుచు వారి సంఘములో ప్రవేశము పొంది నిరాశ, నిస్పృహ నుండి తేరుకొని ఒక సజీవ, జాతీయ ఉత్సాహముతో ఇస్లాం సేవలో నిమగ్నము కాగలరు. ఈ విధంగా తమ ఉజ్వల భవిష్యత్తు వైపు ముందడుగు వేయగలరు.

గౌ॥ మౌల్వి ముహమ్మద్ ఆజం ఇక్సీర్ మురబ్బి సిల్సిల ఆలియ అహ్మదియ్య గారు ఈ వ్యాసమును హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం గారి అవతరణ గురించి రచించిరి. ఇందులో వారు పవిత్ర ఖురాన్ సూక్తులు, ప్రవక్త సల్లం ప్రవచనములు, గత పండితుల వాఖ్యానములు పొందపరచిరి. వీటి ద్వారా ఇమామ్ మహ్ది అలైహిస్సలాం 14వ శతాబ్దములో అవతరించుదురని స్పష్టమగును. ఆయా శుభవార్తల ప్రకారము వారు అవతరించిరి. ఈ చిహ్నములన్నియు అహ్మదియ్య సంఘ స్థాపకుల పవిత్ర

అవతరణతో పూర్తయినవి.

సభ్యుల ప్రయోజనార్థము జాతీయ ప్రచురణ విభాగము (నజారత్ నష్రో ఇషాఅత్) ఖాదియాన్ ఆధ్వర్యములో ఈ వ్యాసమును పుస్తక రూపంలో తెలుగులో మొదటి సారి ప్రచురించడం జరుగుతుంది.

తెలుగు భాషలో దీనిని హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గారు అనువదించిరి. రివ్యూ కమిటి ఆధ్వర్యములో గౌ॥ షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్ గారు, గౌ॥ షబ్బీర్ అహ్మద్ యాకూబ్ గారు, గౌ॥ షేఖ్ మీరా మొహియుద్దీన్ గార్లు పునఃపరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేసిరి. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన ఇతర సభ్యులందరికి అల్లాహ్ తాలా గొప్ప ప్రతిఫలము నొసంగుగాక ! ఈ పుస్తకము అనేకులకు మార్గదర్శనముగా ఉపయోగపడుగాక! ఆమీన్

హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్
నజారత్ నష్రో ఇశాఅత్ ఖాదియాన్

بسم الله الرحمن الرحيم

نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞ

మన నాయకులు, ప్రవక్తల నాయకులు, ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ముస్లిం వ్యక్తికి తన తల్లిదండ్రులు, పిల్లలు, బంధుమిత్రుల కంటే ఎక్కువ ప్రియులు. ప్రవక్త విధేయత భావము ముస్లిముల హృదయములలో గొప్పగా ఉప్పొంగుచుండును. ఇస్లాం క్షీణించు, పతనమగు కాలమున వారి గొప్ప ఆధ్యాత్మిక శిశువుని అవతరణ శుభవార్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిరి. అతడు ధర్మము పునరుజ్జీవము, శాసనమును నిలుపుటకు లేదా ఇస్లాం ద్వితీయ కాలముకై కంకణం కట్టుకొనును. అల్లాహ్ తాలా అతని ద్వారా సర్వ జాతులను పరాజయం పాలుచేసి భూమండలంపై ఇస్లాం కు విజయము నందించును. ఇటువంటి గొప్ప అంతర్జాతీయ ఉద్దేశముతో అవతరించుచున్న వాగ్దత్త కు సహాయ సహకారం అందించుట ప్రతి ముస్లిం కర్తవ్యముగా భావించనైనది. అందుకే దైవ ప్రవక్త స.అ.స ఇట్లు ఆదేశించిరి.

”فَاِذَا رَأَیْتُمُوْهُ فَبَایِعُوْهُ وَلَوْ حَبْوًا عَلَی الثَّلْجِ فَاِنَّهٗ خَلِیْفَةُ اللّٰهِ الْمَهْدِیُّ۔“ (ابوداؤد جلد ۲ باب خروج المہدی)

(అబూదావూద్ సంపుటి 2 అధ్యాయము ఖురూజుల్ మహ్దీ, బహారుల్ అన్వార్ సంపుటి 13 పుట 21, ఇబ్నె మాజ ముద్రణ ఫారూఖి ఢిల్లీ పుట 310 4వ వరుస అధ్యాయము ఖురూజుల్ మహ్దీ)

అనగా "ఓ ముస్లిములారా! మీకు అతని గూర్చి తెలిసిన వెంటనే అతన్ని ఆశ్రయించుము. ఇందుకు మీరు మంచు కొండలపై నుండి మోకరిల్లుతూ పోవలసివచ్చినను పొమ్ము. ఎందుకనగా అతడు అల్లాహ్ ప్రతినిధి మహ్దీగా అవతరించును".

మరో చోట హజ్రత్ ముహమ్మద్ స.అ.స ఇట్లు ఉపదేశించిరి.

"فَلْيَقْرِئْهُ مِنِّىْ السَّلَامَ۔" (دُرمنثور جلد۶ صفحہ۴۴۵۔ بحارالانوار جلد۱۳ صفحہ۱۸۳ مطبوعہ ایران)

అతన్ని గుర్తించిన వ్యక్తి "నా తరపున అతనికి సలామ్ అందించవలెను". (దుర్రెమన్సూర్ సంపుటి 2 పుట 445, బహారుల్ అన్వార్ సంపుటి 13 పుట 183 ముద్రణ ఈరాన్)

## ఏకగ్రీవ విశ్వాసము :

షియా, సున్నీ పుస్తకముల ప్రకారము ముహమ్మదీయ సమాజపు సదా ఏకగ్రీవ నమ్మకము ఏమనగా ఆ వాగ్దత్త అవతరించినప్పుడు ప్రతి ముస్లిం వ్యక్తి అతన్ని ఆశ్రయించి అతనికి హజ్రత్ ముహమ్మద్ స.అ.స సలామ్ అందించుట అనివార్యము. ముహమ్మదీయ సమాజమును మూసా సమాజముతో పోల్చబడినందున ఆ వాగ్దత్త 13వ శతాబ్దపు అంతములో లేదా 14వ శతాబ్దపు ఆరంభములో ఈసా ఇబ్నె మర్యమ్ లక్షణములతో అవతరించునని తీర్మాణించబడినది. ఇటుల ప్రపంచ ఇతర జాతులపై ఇస్లాంకు విజయము లభించును. ఈ విజయ వాగ్దానము పవిత్ర ఖురాన్‌లో ఇట్లు గలదు.

”هُوَ الَّذِیۡ اَرۡسَلَ رَسُوۡلَهٗ بِالۡهُدٰی وَدِیۡنِ الۡحَقِّ لِیُظۡهِرَهٗ
عَلَی الدِّیۡنِ كُلِّهٖ وَلَوۡ كَرِهَ الۡمُشۡرِكُوۡنَ۔“(الصّف:۱۰)

(సూరతుస్సఫ్:10) అనగా అవతరించే వాగ్దత్త ను ఈ సూక్తికి చెందినవాడేనని వివిధ నామములతో ఈ సమాజపు మహానులు గుర్తు చేసుకున్నారు. *మసీహ్, మహ్ది, ఇమామ్, ఖాయిమ్ ఆలె ముహమ్మద్* స.అ.స అను నామములకు అతనొక్కడే అర్హుడు.

1) తఫ్సీర్ ఇబ్నె జరీర్‌లో ఇట్లు వ్రాయబడెను.

”هٰذَا عِنْدَ خُرُوْجِ الْمَهْدِیِّ“ (تفسیر ابنِ جریر)

అనగా ఈ సూక్తిలో ప్రస్తావించబడిన ఇస్లాం విజయము మహ్ది కాలములో సంభవించును.

2) తఫ్సీర్ జామివుల్ బయాన్ సంపుటి 29 లో ఇట్లు వ్రాయబడెను.

”وَذٰلِکَ عِنْدَ نُزُوْلِ عِیْسَی ابْنَ مَرْیَمَ“ (تفسیر جامع البیان جلد۲۹)

అనగా ఈ విజయము ఈసా ఇబ్నె మర్యమ్ అవతరణ కాలములో లభించును.

3) షియా వారి ప్రఖ్యాత పుస్తకము బహారుల్ అన్వార్ సంపుటి 13 పుట 13 లో ఇట్లు వ్రాయబడెను. (بحار الانوار جلد۱۳ صفحہ۱۳) ”نَزَلَتْ فِی الْقَائِمِ مِنْ اٰلِ مُحَمَّدٍ“

అనగా ఈ సూక్తి అల్‌ఖాయిమ్ గూర్చి అవతరించెను.

4) షియా వారి మరో గుర్తింపుపొందిన పుస్తకము ఘాయతుల్ మఖ్సూద్ సంపుటి 2 పుట 123లో ఇట్లు వ్రాయబడెను.

”مراد از رسول دریں جا امام مہدی موعود است“(غایة المقصود جلد۲ صفحہ۱۲۳)

అనగా ఈ సూక్తిలో వాగ్దత్త ఇమామ్ మహ్దిని రసూల్ అని అభివర్ణించడం జరిగినది.

## మసీహ్, మహ్దీ

ప్రవచనములు, వివరణలలో వాగ్దత్త వ్యక్తికి వివిధ లక్షణముల ఆధారంగా అనేక నామములు తెలుపబడినవి. కాని అధిక శాతం రెండు నామములు మసీహ్, మహ్దీ ఎక్కువ వాడుకలో వున్నవి. మసీహ్, మహ్దీ వాస్తవముగా ఒకే వ్యక్తి ఉనికిని రెండు నామములతో గుర్తించనైనదని స్పష్టమగుచున్నది. ఈ విషయమును తెలుపుకొనుటకు పలు అంశములు క్రింద ప్రస్తావించబడినవి.

1) ఒక హదీసులో హజ్రత్ ముహమ్మద్ స.అ.స ఇట్లు ఉపదేశించిరి.

”وَلَا الْمَهْدِیُّ اِلَّا عِیْسَی ابْنَ مَرْیَمَ“ (ابن ماجہ باب شدۃ الزمان ص ۲۵۷، کنز العمال جلد ۷ ص ۱۵۶)

అనగా ఈసా ఇబ్నె మర్యమ్ తప్ప మరెవ్వరూ అల్‌మహ్దీ లేరు.

(ఇబ్నె మాజ అధ్యాయము షిద్దతుజ్జమాన్ పుట 257 ముద్రణ మిస్రి, కన్జుల్ ఉమ్మాల్ సంపుటి 7 పుట 156)

2) హజ్రత్ ముహమ్మద్ స.అ.స వాగ్దత్త ఈసా ఇబ్నె మర్యమ్ ను ఇమామ్ మహ్దీగా అభివర్ణించుతూ స్పష్టముగా ఒక హదీసులో ఇట్లు తెలిపిరి.

”یُوْشِکُ مَنْ عَاشَ مِنْکُمْ اَنْ یَّلْقٰی عِیْسَی ابْنَ مَرْیَمَ اِمَامًا مَهْدِیًّا“ (مُسند احمد بن حنبل جلد ۲ ص ۴۱۱ مصری)

అనగా మీలో ఎవరైతే జీవించివుందురో బహుశా ఇమామ్ మహ్దీగా అవతరించు ఈసా ఇబ్నె మర్యమ్ ను దర్శించుకొను అనుగ్రహము పొందెదరు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 411, మిస్రీ)

3) షియా వారికి చెందిన బహారుల్ అన్వార్ పుస్తకములో హజ్రత్ అబుద్దర్దా (రజి) గారి ద్వారా ఇట్లు తెలుపబడెను.

”اَشْبَهُ النَّاسِ بِعِيْسَى ابْنِ مَرْيَمَ“ (کتاب الانوار)

అనగా మహ్దీ అందరికంటే ఎక్కువ ఈసా ఇబ్నె మర్యమ్ పోలికలు కలిగి వుందురు.

## నుజూల్ భావము:

ఈసా ఇబ్నె మర్యమ్ అవతరణ గూర్చి హదీసులలో "నుజూల్" అవతరించు పదము ఉపయోగించనైనది. కావున వారు ఆకాశము నుండి అవతరించెదరని పలువురు భావించిరి. వాస్తవానికి ఆకాశము నుండి నేరుగా ఎవరు అవతరించరు. గత మహా పురుషుని అవతరణ అనగా అతని లక్షణాలతో మరొకరు జన్మించుటయే.

❖ ఇమామ్ సిరాజుద్దీన్ ఇబ్నుల్‌వర్దీ తమ పుస్తకము "ఖరీదతుల్ అజాయిబ్ వ ఫరీదతుర్రఘాయిబ్" నందు పేజి 214 లో ఇట్లు వ్రాసిరి.

”وَقَالَتْ فِرْقَةٌ مِنْ نُزُوْلِ عِيْسٰى خُرُوْجُ رَجُلٍ يَشْبَهُ عِيْسٰى فِى الْفَضْلِ وَالشَّرْفِ كَمَا يُقَالُ لِلرَّجُلِ الْخَيْرِ مَلَكٌ وَلِشَّرِيْرِ شَيْطَانَ تَشْبِيْهًا بِهِمَا وَلَا يُرَادُ الْاَعْيَانُ۔“ (خریدۃ العجائب وفریدۃ الرّغائب صفحہ ۲۱۴)

అనగా ఉన్నత, గౌరవ స్థానములో ఈసాను పోలివున్న వ్యక్తి అవతరణయే ఈసా అవతరణ భావముగా ఒక వర్గం విశ్వసించుచున్నది. ఉదాహరణకు ఒక సత్యవంతున్ని దేవదూతగా, ఒక నేరస్తున్ని షైతాన్‌గా అభివర్ణించడం సర్వసాధారణం. కాని ఈ వాఖ్యానముతో అతన్ని నిజమైన దేవదూత లేదా షైతాన్ అని ఎవరూ ఊహించరు.

❖ ఇలాగే షైకుల్ మషాయిక్ జనాబ్ ముహమ్మద్ అక్రమ్ సాబ్రీ తమ పుస్తకము "ఇఖ్తిబాసుల్ అన్వార్" నందు పేజి 52 లో ఈ విధంగా పేర్కొనిరి.

''رحانیت کمل گاہے برارباب ریاضت چناں تصرف مے نماید کہ فاعلِ افعالِ شاں مے گردد۔ واِیں مرتبہ راصوفیاء بروز مے گویند۔ بعضے برآنند کہ روحِ عیسیٰ درمہدی بروز کند واز نزول عبارت ہمیں بروزاست۔ مطابق ایں حدیث کہ لَاالْمَهْدِیُّ اِلّاَ اِلَّا عِیْسیٰ۔''

అనగా సంపూర్ణ సత్యవంతుల ఆధ్యాత్మికత ఒకానొక సందర్భమున సత్పురుషులను ఆవహించుకొని వారి కార్యముల కర్తగా మారును. ఈ స్థానము పొందుటను మత గురువులు ''బురూజ్'' పోలికలతో అవతరించుటగా పేర్కొనిరి. "ఈసా తప్ప మరెవ్వరూ అల్‌మహ్ది లేరు" అను హదీసు ప్రకారము హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారి ఆత్మ మహ్దిలో అవతరించునని, ఈసా అవతరణ భావము ఇదేనని పలువురు విశ్వసించుచున్నారు.

❖ షైకుల్ ముతసవ్విఫీన్ హజ్రత్ ముహియుద్దీన్ ఇబ్నె అరబీ (రహ్మ) ఇట్లు ఉపదేశించిరి. ''وَجَبَ نُزُوْلُهٗ فِیْ اٰخِرِ الزَّمَانِ بِتَعَلُّقِهٖ بِبَدَنٍ اٰخَرَ۔'' అనగా అంతిమ కాలములో నిశ్చయముగా మసీహ్ ఈసా ఇబ్నె మర్యమ్ గారి అవతరణ మరొకరి దేహములో జరిగితీరును. (తఫ్సీర్ అరాయిసుల్ బయాన్ సంపుటి 2 పుట 262, ముద్రణ నవల్ కిశోర్)

❖ షియ వారి సంప్రదాయ పుస్తకము ఘాయతుల్ మక్సూద్ పేజి 21 లో ఇట్లు వ్రాయబడినది.

''میبذی درشرح دیوان آورده کہ روحِ عیسیٰ درمہدی علیہ السلام بُروز کندونزولِ عیسیٰ عبارت ازیں بروزاست۔''

అనగా అల్లామా మేబజి షర్హె దీవాన్‌లో తెలిపినదేమనగా ఈసా (అ) గారి ఆత్మ మహ్ది అలైహిస్సలాం లో అవతరించును. కనుక ఈసా అవతరణ భావము మహ్ది అవతరించుటయే.

# ఇమామ్ మహ్దీ అలైహిస్సలామ్ స్థాయి

హజ్రత్ ముహమ్మద్ స.అ.స సేవకునిగా, గొప్ప ఆధ్యాత్మిక సుకుమారునిగా హజ్రత్ ఇమామ్ మహ్దీ (అ) అవతరించుచున్నందున వారు గత ప్రవక్తలు, సత్పురుషులందరి నామములు పొందుటకు అర్హులు. అందుకే హజ్రత్ షేక్ ముహియుద్దీన్ ఇబ్నె అరబి (రహ్మా) ఇట్లు పేర్కొనిరి.

”اِنَّ الْمَهْدِىَّ الَّذِىْ يَخْرُجُ فِىْ اٰخِرِالزَّمَانِ يَكُوْنُ جَمِيْعُ
الْاَنْبِيَآءِ تَابِعِيْنَ لَهٗ فِى الْعُلُوْمِ وَالْمَعَارِفِ لِاَنَّ قَلْبَهٗ قَلْبُ
مُحَمَّدٍ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ۔“ (شرح فصوص الحکم:۳۵)

(షరహ్ ఫుసూసుల్ హకమ్ పేజి 35)

అనగా అంతిమ కాలమున మహ్దీ అవతరించెదరు. అప్పుడు విద్య, దైవ జ్ఞానములో మిగతా ప్రవక్తలందరిని అతను మించిపోవును. ఎందుకనగా అతని హృదయము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హృదయముగా మారును.

”لِاَنَّ بَاطِنَهٗ بَاطِنُ مُحَمَّدٍ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ۔“

అనగా అతని అంతరంగికము హజ్రత్ ముహమ్మద్ స.అ.స అంతరంగికము నుండునను వివరణాత్మక పదములు కూడ వెలువడినవి. (అబ్దుర్రజ్జాక్ అల్‌కాషానీ అలా ఫుసూసిల్‌హకమ్).

❖ హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ ముహద్దిస్ (రహ్మా) ఢిల్లీ గారు ఇట్లు వ్యాఖ్యానించిరి.

”يَزْعُمُ الْعَامَّةُ اَنَّهٗ اِذَانَزَلَ اِلَى الْاَرْضِ كَانَ وَاحِداً مِنَ الْاُمَّةِ۔ كَلَّا
بَلْ هُوَ شَرْحٌ لِلْاِسْمِ الْجَامِعِ الْمُحَمَّدِىِّ وَنُسْخَةٌ مُنْتَسِخَةٌ مِنْهُ
فَشَتَّانَ بَيْنَهٗ وَبَيْنَ اَحَدٍ مِنَ الْاُمَّةِ۔“ (الخیر الکثیر :۷۲مطبوعہ بجنور مدینہ پریس)

అనగా మసీహ్ ఈ భూమి పై అవతరించే వేళ అతడు కేవలం ఒక సామాజిక వ్యక్తిగానే ఉండునని సాధారణ ప్రజల అభిప్రాయము. ఇది వాస్తవం కాదు అతడు ముహమ్మద్ సల్లం నామమునకు పూర్తి ప్రతిబింబముగా నుండును. (అనగా మహా ప్రవక్త గారి సంపూర్ణ ఛాయ, శిశువునిగా వుండును.) ఎందుకనగా  వారి సల్లం అంతరంగికుడు (నిజమైన నకలు అనగా ట్రూ కాపీగా మహా ప్రవక్త సల్లం ద్వితీయ అవతరణగా వుండును.) కావున అతని స్థానము, ఒక సామాజిక వ్యక్తి స్థానములో ఎంతో భేదముండును. ”حَقٌّ لَهٗ اَنْ يَّنْعَكِسَ فِيْهِ اَنْوَارُ سَيِّدِ الْمُرْسَلِيْنَ“ వాగ్దత్త మసీహ్ హక్కులో భాగంగా అవతారుల నాయకుని సంపూర్ణ కాంతులు అతనిలో ప్రకాశించును.

❖ షియా ప్రముఖులు హజ్రత్ ఇమామ్ జాఫర్ సాదిఖ్ అలైహిస్సలాం గారు ఇట్లు తెలిపిరి. ఇమామ్ మహ్దీ అవతరించినప్పుడు కాబాకు ఆనుకొని కూర్చొని ప్రజలనుద్దేశించి ఇట్లు ఉపదేశించెదరు.

” اَلَا مَنْ اَرَادَ اَنْ يَّنْظُرَ اِلٰى مُحَمَّدٍ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّم وَاَمِيْرَ الْمُؤْمِنِيْنَ صَلَوٰتُ اللّٰهِ عَلَيْهِ فَهَا اَنَا ذَا مُحَمَّدٌ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّم وَاَمِيْرَ الْمُؤْمِنِيْنَ۔اَلَا وَمَنْ اَرَادَ اَنْ يَّنْظُرَاِلَى الْاَئِمَّةِ مِنْ وُلْدِ الْحُسَيْنِ فَهَا اَنَا ذَا الْاَئِمَّةُ۔ اَجِيْبُوْالِيْ مَسْئَلَتِيْ فَاِنِّيْ اُنَبِّئُكُمْ بِمَا نُبِّئْتُمْ بِهٖ ومَا لَمْ تُنَبَّئُوْا بِهٖ۔“ (بحارالانوار جلد۱۳ باب ما یکون عند ظھورہ:۲۰۲)

అనగా ఓ ప్రజలారా వినుము ! నేనే ఆదమ్, షీస్‌ను వారిని దర్శించు కోరిక గల వారు నన్ను చూడగలరు. నేనే నూహ్, అతని తనయుడు

సామ్‌ను కావున వారిని చూడాలనుకొనువారు నన్ను చూడగలరు. ఇబ్రాహీమ్, ఇస్మాయీల్ ను చూడాలనుకొనువారు వినుము నేను ఇబ్రాహీమ్, ఇస్మాయీల్‌ను. మూసా, యూసును చూడాలనుకొనువారు వినుము నేనే మూసా, యూనును. యేసు, షమ్వూన్‌ను చూడాలనుకొనువారు నన్ను చూడగలరు. నేనే యేసు, షమ్వూన్‌ను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, అమీరుల్ మునీన్ రజియల్లాహు తాలా అన్‌హును చూడాలనుకొనువారు నన్ను చూడగలరు. నేనే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, అమీరుల్ మునీన్ రజియల్లాహును. హుసేన్ సంతానములోని నాయకులను చూడాలనుకొనువారు నన్ను చూడగలరు నేనే వారందరి రూపమును. మీకు తెలుపబడిన విషయాలను, తెలుపబడని అంశాలను మీకు వివరించెదను. కావున నా ఆహ్వానాన్ని స్వీకరించగలరు.

**సూచన:** అరబ్బీ పంక్తిలోని మొదటి భాగము వదిలినను అనువాదము మాత్రము మొత్తం చేయనైనది. కాబాకు ఆనుకొని ఉపదేశించడమనగా స్వప్న విశ్లేషణ లో ఇస్లాం పై స్థిరపడుట.

❖ భారత దేశ మహా గొప్ప కవి ఎంత వాస్తవము తెలిపియుండిరో చూడగలరు.

دیکھ کر اُس کو کریں گے لوگ رجعت کا گماں
یُوں کہیں گے مُعجزے سے مُصطفےٰ پیدا ہوا

అతనిని దర్శించుకొనిన వారు మరల అవతరించినారని భావించెదరు. అద్భుతముతో ముస్తఫా సల్లం మరల జన్మించినారని ప్రకటించెదరు.

---

ప్రపంచ అధినేత, మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా,

అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధ్యాత్మిక గొప్ప తనయుడు అయిన అంతిమ కాలపు సంస్కర్త, మసీహ్, మహ్దీ లేదా ఖాయిమ్ ఆలె ముహమ్మద్ గారి గూర్చి హదీసులు, వ్యాఖ్యానాలలో, సమాజపు మహనీయుల ఉపదేశాలలో ఛాయ, శిశువునిగా అనేక నామములు ప్రస్తావించబడినవి. ఇకపై ఈ పుస్తకములో మేము ప్రపంచ జాతుల వాగ్దత్త లేదా సర్వ ప్రవక్తల ప్రతీక గా నిలిచిన వీరిని "**ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం**" గానే ప్రస్తావించెదము.

## ఇమామ్ మహ్దీ - దైవవాణి

హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం గారి అత్యున్నత స్థానము, అతి గొప్ప గౌరవము దృష్ట్యా సజీవమైన అల్లాహ్ తాలా లేదా దైవ ఆస్థానముతో అతనికి సజీవ సంబంధముండుట అనివార్యము. అనగా అతనిని దైవవాణి, దైవ సంభాషణతో సత్కరించవలెను. దైవ సన్నిధి గల దైవదూతలు అతనికి మార్గము చూపుట, అతని ప్రతి ప్రకటన ప్రతి కార్యము దైవవాణికనుగుణంగా వుండవలెను.

1) మహా ప్రవక్త సల్లం ఇట్లు ఉపదేశించిరి.

"اَوْحَى اللّٰهُ اِلٰى عِيْسَى ابْنِ مَرْيَمَ ۔" (مُسلم جلد۲:۴۱۱، مشکوٰۃ:۴۷۳)

(ముస్లిం పుట 1 పేజి 411, మిష్కాత్ పేజి 473)

అనగా అల్లాహ్ తాలా తన వాణితో అతనికి మార్గదర్శనము చేయును.

2) ప్రముఖ పండితుడు ఇబ్నె హజర్ అల్ హైసమీ రహ్మాతుల్లాహ్ అలైహి గారిని ఇట్లు సందేహము తీర్చమని కోరబడెను.

వాగ్దత్త మసిహ్ (ఇమామ్ మహ్దీ) అవతరించినప్పుడు అతనికి

దైవవాణి అందునా ? వారిట్లు బదులిచ్చిరి.

”نَعَمْ،يُوْحٰى اِلَيْهِ وَحْىٌ حَقِيْقِىٌّ كَمَا فِىْ حَدِيْثِ مُسْلِمٍ۔وَذٰلِكَ الْوَحْىُ عَلٰى لِسَانِ جِبْرِيْلَ اِذْ هُوَ السَّفِيْرُ بَيْنَ اللّٰهِ تَعَالٰى وَاَنْبِيَآئِهٖ۔“ (روح المعانی جلد۷:۶۵)

అనగా అవును ముస్లిం హదీసులో తెలుపబడిన విధంగా అతనికి నిజమైన దైవవాణి అందును. ఆ దైవవాణి దేవదూత జిబ్రాయిల్ ద్వారా అతనికి అందును. ఎందుకనగా ప్రవక్తలకు దైవవాణి అందించు బాధ్యత జిబ్రాయిల్‌కే అప్పగించనైనది.

3) నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు ముస్లిం హదీసానుసారము ఇట్లు పేర్కొనిరి. “వాగ్దత్త మసిహ్ (ఇమామ్ మహ్ది) అలైహిస్సలాంనకు జిబ్రాయిల్ ద్వారా దైవవాణి అందించబడును.” (హుజజుల్ కిరామా పేజి 431)

4) షియా పుస్తకములలో హజ్రత్ అబూ జాఫర్ (రజి) ఇట్లు తెలిపిరి.

”وَيُوْحٰى اِلَيْهِ فَيَعَمَلُ بِالْوَحْىِ بِاَمْرِ اللّٰهِ ۔“ (النجم الثاقب جلد۱:۶۶

(అన్నజ్ముస్సాఖిబ్ సంపుటి 1 పుట 66)

అనగా ఇమామ్ మహ్ది అలైహిస్సలాంనకు దైవవాణి అందును. అతను అల్లాహ్ తాలా ఆజ్ఞానుసారము ఆ దైవవాణి ప్రకారము నడుచుకొనును.

5) హజ్రత్ ఇమామ్ జాఫర్ సాదిఖ్ అలైహిస్సలాం ఇట్లు వ్యాఖ్యానించిరి.

”فَاِذَا نَامَتِ الْعُيُوْنُ وَغَسَقَ الَّيْلُ نَزَلَ اِلَيْهِ جِبْرِيْلُ وَمِيْكَائِيْلُ وَالْمَلائِكَةُ صُفُوْفًا۔فَيَقُوْلُ لَهٗ جِبْرِيْلُ يَاسَيِّدِىْ! قَوْلُكَ مَقْبُوْلٌ وَاَمْرُكَ جَائِزٌ فَيَمْسَحُ يَدَهٗ عَلٰى وَجْهِهٖ۔“ (بحارالانوار جلد۱۳:۲۰۲)

(బహారుల్ అన్వార్ సంపుటి 13 పుట 202)

అనగా “నేత్రములు నిద్రించుచుండగా అనగా రాత్రి వేళలో అతని (మహ్ది) వైపు జిబ్రాయీల్, మీకాయీల్ ఇతర దేవదూతలు వరుసగా అతని వద్దకు వచ్చెదరు. జిబ్రాయీల్ అతనితో ఇట్లనును. ఓ నా నాయకుడా ! నీ వాక్యము ఆమోదితమైనది, నీ కార్యము సమంజసమైనది. తన హస్తముతో వారి (అ) ముఖమును స్పృశించి శుభప్రదము చేయును.”

పైన ప్రస్తావించబడిన విషయాల తర్వాత వారు విపులముగా ఇట్లు తెలిపిరి.“ఇమామ్ మహ్ది ప్రభవించి ప్రవక్తలందరి గ్రంథములను వినిపించును. అప్పుడు ప్రజలు ఇట్లందురు. అల్లాహ్ సాక్ష్యము ఇవే నిజమైన గ్రంథములు. మాకు వీటి పట్ల జ్ఞానము లేకుండెను. ఆ మహ్ది పవిత్ర ఖురాన్ పఠించును. అల్లాహ్ సాక్ష్యముగా మేము మరచి పోయిన హజ్రత్ ముహమ్మద్ సల్లంకు అందించబడిన నిజమైన పవిత్ర ఖురాన్ ఇదేనని ముస్లిములు ప్రకటింతురు.” (బహారుల్ అన్వార్ సంపుటి 13 పుట 203)

ఈ విధంగా షియా, సున్నీ వారి అభిప్రాయము ప్రకారము ఇమామ్ మహ్ది (అ) దైవవాణి పొందుట, అల్లాహ్ ఆస్థానముతో సజీవ సంబంధమేర్పడుట స్పష్టముగా తెలియవచ్చును.

## సమయము, ప్రాంతము, లక్షణములు

హజ్రత్ ముహమ్మద్ సల్లం రాబోయే తన మహ్ది స్థానము తో పాటు అనేక భవిష్యవాణీలు, సూచనల ద్వారా ముస్లిం సమాజమునకు

- ఇమామ్ మహ్ది అలైహిస్సలాం అవతరణ సమయము
- ఇమామ్ మహ్ది అలైహిస్సలాం అవతరణ ప్రాంతము
- ఇమామ్ మహ్ది (అ) లక్షణములు, చిహ్నములను కూడ వివరించిరి.

ఈ భవిష్యవాణీలు, సూచనల ఆధారముగా హిజ్రీ పదమూడవ

శతాబ్ది ముగింపులో లేదా పదునాలుగవ శతాబ్ది ఆరంభములో హజ్రత్ ఇమామ్ మహ్దీ (అ) ప్రభవించవలసినదని స్పష్టముగా అవగతమవుతుంది. ఆసియా ఖండము లేదా భారత దేశములో అతను అవతరించునని తెలుపనైనది.  రమజాన్ మాసములో సూర్య, చంద్ర  గ్రహణం, ముస్లిం సమాజ తిరోగమనం, శిలువ మత ఆవిర్భావం, భూమ్యాకాశముల క్రొత్త క్రొత్త విద్యలు వెలుగు చూడటం, అత్యాధునిక పరిశోధనల వలన జీవన విధానము నూతన కోణంలో మారిపోవుట లాంటివి ముఖ్యమైన లక్షణములలో గలవు.

## ఇమామ్ మహ్దీ అవతరణ ప్రకటన

ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ సమయము, ప్రాంతము, లక్షణముల సవివరణ కంటే ముందు ప్రపంచ ముస్లిం సమాజమునకు మేము శుభవార్త అందించునదేమనగా సర్వ భవిష్యవాణీల ప్రకారము సరిగ్గా నిర్ణీత సమయమున, సూచించబడిన ప్రాంతములో, అన్ని సూచనలను పూర్తి చేస్తూ  ఆ వాగ్దత్త ఇమామ్ మహ్దీ (అ) గుర్దాస్ పూర్ జిల్లాలోని ఖాదియాన్ (పంజాబ్) గ్రామములో హిజ్రీ 1250 లో జన్మించి హిజ్రీ 1290 లో దైవవాణి, సంభాషణతో సత్కరించబడి అవతరించిరి. వారి నామము **హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం**.  వారిట్లు ప్రకటించిరి.

1. “పదమూడవ శతాబ్దము ముగిసిన వెంటనే అనగా పదునాలుగవ శతాబ్దము ప్రారంభము కాగానే నీవు ఈ శతాబ్దమునకు సంస్కర్త అని అల్లాహ్ తాలా తన సువార్త వాణి ద్వారా నాకు తెలిపెను.”

(కితాబుల్ బరియ్యహ్:168, సూచన)

2. అల్లాహ్ తాలా ఆస్థానము నుండి తన సువార్త వాణి ద్వారా తమరికిట్లు సూచించెను. “ جَعَلْنٰكَ الْمَسِيْحَ ابْنَ مَرْيَمَ మేము నిన్ను మరియమ్మ కుమారుడు మసీహ్ గా పంపితిమి.” (ఇజాలయె ఔహామ్:632)

3. అల్లాహ్ తాలా వారికిట్లు సందేశమిచ్చెను.

“అల్లాహ్ ప్రవక్త, మరియమ్మ కుమారుడు మరణించెను. వాగ్దానము మేరకు అతని లక్షణములతో నీవు అవతరించితివి. وَكَانَ وَعْدُاللّٰهِ مَفْعُوْلًا పూర్తయిన అల్లాహ్ తాలా వాగ్దానమిది.” (ఇజాలయె ఔహామ్ : 561)

4. వారిట్లు ఉపదేశించిరి. “నేను అల్లాహ్ తాలా తరపున వాగ్దత్త మసీహ్, ప్రకటిత మహ్ది, అంతర, బాహ్య విభేదాలకు న్యాయ నిర్ణేతనని పవిత్ర దైవవాణి ద్వారా నాకు తెలుపనైనది.”(అర్బయీన్ నం.1 పుట 3)

## దైవవాణి పై సంపూర్ణ విశ్వాసము

అల్లాహ్ తాలా వైపు నుండి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం కు అందిన సువార్తవాణి పై, వారి రాక దైవ నిర్ణయమని సంపూర్ణ విశ్వాసము కలిగియుండిరి. అల్లాహ్ సాక్ష్యముగా వారిట్లు ప్రకటించిరి.

☼ “అసత్యముకు శత్రువు, అబద్దీకున్ని నాశనము చేయువాడైన అల్లాహ్ తాలా సాక్ష్యముగా నేను అతని వైపు నుండే వచ్చితిని. అతను పంపినందుకే నిర్ణీత సమయమున అవతరించితిని. అతని ఆజ్ఞతోనే నేను నిలిచితిని. నా ప్రతి అడుగున అతను నా వెంట ఉన్నాడు. అతను చేయదలచిన కార్యములన్నిటిని పూర్తి చేసేంతవరకు నన్ను వృథా చేయడు. నా సంస్థను నాశనము కానివ్వడు.” (అర్బయీన్ 3వ భాగము పుట 2)

☼ “నేను అల్లాహ్ తాలా సాక్ష్యముగా ప్రకటించునదేమనగా ఇబ్రాహీమ్

(అ) తో సంభాషించిన విధముగా తర్వాత ఇస్‌హాఖ్ (అ), ఇస్మాయీల్ (అ), యాఖూబ్ (అ), యూసుఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడు యేసు (అ) అందరి తర్వాత మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అత్యుత్తమ స్థాయిలో అత్యంత పవిత్రమైన సువార్తవాణి అందించెను. అటులనే అతను నన్ను కూడ దైవ సంభాషణతో సన్మానించెను. కాని మహా ప్రవక్త సల్లం అనుసరణ వలన నాకీ సత్కారము లభించినది. ప్రపంచములోని అన్ని పర్వతములకు సమానముగా నా సత్కార్యములుండినను నేను హజ్రత్ ముహమ్మద్ సల్లం సమాజములో జన్మించక పోయినచో, వారిని అనుసరించనిచో నాకీ దైవసంభాషణ లాంటి అనుగ్రహము లభించకపోవును.” (తజల్లియాతె ఇలాహియ్యా పుట 24)

☼ “దేవదూతల రెక్కలపై నా ద్వి హస్తములున్నవి. అదృశ్య శక్తుల సహాయముతో దైవ విద్యలు నాకు నేర్పబడుచున్నవి.”

(ఇజాలయె ఔహామ్ : 698)

☼ “నా ప్రాణము ఎవరి అధీనములో నున్నదో ఆ శక్తి సాక్ష్యముగా... ఒక అదృశ్య శక్తి నన్ను రక్షించుచున్నది. ఒక కనిపించని కాంతి నాకు దారి చూపుచున్నది. ఒక ఆకాశపు ఆత్మ నాకు బలము అందించుచున్నది. మౌల్వీలనబడుచున్న వారిని సంతోష పెట్టదలచినవారు నన్ను ద్వేషించవచ్చును. అల్లాహ్ సాక్ష్యముగా ! నా వెంట వున్న వాని పైనే నా దృష్టి కేంద్రీకృతమైనది. అల్లాహ్ తప్ప ఇతరులను కీటకాల కంటే హీనంగా భావించెదను. నన్ను పంపిన వాడు నాకు చాలడా ! నేను తీసుకొచ్చిన ఆహ్వానాన్ని అతనెన్నుడూ వృధా చేయడని నాకు గట్టి నమ్మకము గలదు.” (జమీమ ఇజాలయె ఔహామ్ 2వ భాగము పుట 14, ప్రథమ ముద్రణ)

☼ నా ప్రాణము ఎవరి ఆధీనములో నున్నదో ఆ దైవ సాక్ష్యముగా తెలుపుచున్నాను అతనే నన్ను పంపెను. అతడే నా పేరు "ప్రవక్త" గా సూచించెను. అతడే నన్ను వాగ్దత్త మసీహ్ గా పిలిచెను. నా సత్యమును నిరూపించుటకు 3 లక్షలకు తగ్గని విధంగా గొప్ప గొప్ప నిదర్శనములు వ్యక్తపరచెను."

(తతిమ్మ హఖీఖతుల్ వహీ పుట 68)

## విజయముపై సంపూర్ణ విశ్వాసము

అల్లాహ్ తాలా స్వయాన నిలబెట్టిన వ్యక్తి, రోజు దైవవాణి అందుకుంటున్న వ్యక్తి, దేవదూతలు వరుసగా దర్శించుచున్న వ్యక్తికి ఒక క్షణం కూడ తన అపజయ భావము కలుగదు. తన విజయము, తన కార్య సంపూర్ణతపై అపార విశ్వాసము కలుగును. ఇటువంటి భావమునే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు బహిరంగపర్చిరి.

"ప్రపంచము నన్ను గుర్తించలేదు కాని నన్ను పంపిన వాడు నన్ను గుర్తించును. నా వినాశము కోరుచున్న వారు తప్పిదమునకు గురవుతున్నారు ఇది వారి దురదృష్టము. నిజమైన యజమాని తన స్వహస్తముతో నాటబడిన వృక్షమును నేను. ఓ ప్రజలారా ! తుది ఘడియ వరకు నాకు సహకరించు హస్తము నా వెంట వున్నది. మీ పురుషులు, స్త్రీలు, యువకులు, వృద్ధులు చిన్నా, పెద్ద అందరు కలిసి నా నాశనమునకు ప్రార్థనలు చేసినను, సజ్దాహ్‌లు చేయుచు ముక్కులు అరిగిపోయినను, చేతులు చచ్చుబడిపోయినను అల్లాహ్ తాలా మీ ప్రార్థనలను స్వీకరించదు. అతని కార్యము పూర్తగునంతవరకు అతడు విశ్రాంతి తీసుకోడు. కావున మీ ప్రాణాలను హింసించకుము. అసత్యుల ముఖములలో సత్యవంతుల

ముఖములలో చాలా వ్యత్యాసముండును. అల్లాహ్ తాలా ఏ విషయమును పరిష్కరించనిదే వదలడు. గతములో సందేశహరుల అవిశ్వాసుల మధ్య తీర్మానము చేసిన విధంగానే అల్లాహ్ తాలా నేడు కూడ తీర్మానము చేయును. దైవ సందేశహరుల రాకకు ఒక కాలము మరల వారి తిరోగమనమునకు ఒక కాలముండును. నేను నిర్ణీత కాలములోనే వచ్చితిని. నియమిత కాలములోనే పోవుదును. అల్లాహ్‌తో జగడమాడకుము. నన్ను అంతము చేయట మీ వల్ల కాదు." (జమీమ తుహ్ఫ గోల్డవియ పుట 13)

"అందరు నన్ను వదిలి ఎవరి దారి వారు చూసుకున్నను, ఏ ఒక్కరు నా వెంట ఉండకపోయినను నాకెలాంటి భయము లేదు. ఎందుకనగా నా వెంట అల్లాహ్ తాలా ఉన్నాడను విషయము నాకు తెలుసు. నేను తొక్కబడి రవ్వంత చేయబడినను, ప్రతి ఒక్కరు నన్ను హింసించి, దుర్భాషలాడినను, శపించినను నేనే అంతిమ విజయము సాధించెదను. నా వెంట వున్న వారు మాత్రమే నన్ను ఎరుగును. నేను ఎట్టి పరిస్థితుల్లోను వృధా కాను. శత్రువుల ప్రయత్నాలు ఫలించవు. ఈర్ష్య పడువారి కుయుక్తులు సఫలం కావు. ఓ అవివేకులారా! అంధులారా! ఏ సత్యవంతుడు నా కంటే ముందు వృధా అయినాడని నేను వృధా అగుదును. ఏ నిజమైన విశ్వాసిని అల్లాహ్ అగౌరవముతో నాశనము చేసినాడని నన్ను చేయును ?. నిశ్చయముగా గుర్తుంచుకొనుము. జాగ్రత్తగా వినుము! అంతమయ్యే ఆత్మ కాదు నాది. నా నిఘంటువులో విఫలం అనే పదము లేదు. పర్వతముల కంటే దృఢమైన సాహసం, సత్యము నాకు లభించినవి. నేనెవరికి భయపడను. నేను ఒక్కడినే వుంటిని ఒక్కనిగా వుండుటలో అసహనం వహించను. అల్లాహ్ తాలా నన్ను వదులునా ? అస్సలు వదులడు. అల్లాహ్

తాలా నన్ను వృధా చేయునా ? అస్సలు చేయడు. శుత్రువులు విఫలమగుదురు. ఈర్ష్య పడువారు సిగ్గుతో తలవంచెదరు. అల్లాహ్ తాలా తన దాసునకు ప్రతి మైదానములో విజయమందించును. నేను అతని వెనుక అతడు నావెంట వున్నాడు. ఏ వస్తువు మా బంధమును విడదీయలేదు. అతని గౌరవము, శక్తి సాక్ష్యముగా అతని ధర్మ గొప్పతనము వెలువడుట కంటే ఎక్కువ ఏ వస్తువు ఇహపరలోకములో నాకు ప్రియమైనది కాదు. అతని నామము వికాసవంతము, అతను ఖ్యాతి గావించునుగాక! అతని దయ వలన ఎటువంటి ఒక్కటి కాదు కొన్ని కోట్ల ఆపదలతో కూడ నాకు భయము లేదు. ఆపదలు, కష్టములలోనే నాకు ధైర్యము అనుగ్రహించబడెను.

من آنستم کہ روزِ جنگ بینی پُشتِ من
آں منم کاندرمیانِ خاک وخُوں بینی سرے

నా మార్గమును అనుసరించలేని వ్యక్తి నాకు దూరముగా వుండవలెను. నేను ఎదుర్కొనవలసిన అనేక కఠినమైన అడవులు ఇంకెన్ని వున్నయో నాకు తెలియదు. బలహీనమైన పాదములు గలవారు ఎందుకు నావెంట వచ్చి కష్టముకు గురవుతారు. ఆపదల, ప్రజల విమర్శల, ప్రకృతి వైపరీత్యాల, పరీక్షల వలన నా వారు నన్ను వదిలి వెళ్ళలేరు. నా వారు కాని వ్యక్తులు అనవసరముగా మిత్రుత్వము ప్రకటించుచున్నారు. ఎందుకనగా త్వరలోనే వారు దూరమగుదురు. వారి పరిస్థితి గతము కంటే హీనముగా నుండును. మనము వరదలతో భయపడుదుమా ? మన ప్రియతమ అల్లాహ్ తాలా ద్వారా నిర్వహించబడే పరీక్ష వలన విడిపోగలమా ? అతని అనుగ్రహము, దయతో మనము విడిపోము. కావున విడిపోదలచిన వారు విడిపోవచ్చును. వారికి వీడ్కోలు అభినందనలు.” (అన్వారుల్ ఇస్లాం : 21,22)

"ఈ సంస్థ ఆకాశపు శక్తితో స్థాపించబడినది. అల్లాహ్ తో మీరు జగడమాడకుము. దీనిని మీరు అంతము చేయలేరు. ఇది సఫలమగును. మీ ఆత్మలను కష్టములో పడవేయకుము. మీ సంస్కరణ కై అల్లాహ్ తాలా ద్వారా ఆరంభమైన ఈ సంస్థను అవహేళన చేయకుము. ఈ కార్యము మానవ సృష్టి అయివుండినచో, అదృశ్య శక్తి సహకారము లేనిచో ఇది ఎన్నడో అంతమైపోయేది. ఇటువంటి అసత్యుడు ఎప్పుడో నాశనమునకు గురై అతని ఎముకల జాడ కూడ తెలియకపోవును. మీరు అవలంభించుచు ఈ వ్యతిరేక ధోరణి గూర్చి మరల ఆలోచించుము. తప్పిదము జరిగి వుండవచ్చునని గ్రహించుము. మీ ఈ యుద్ధము అల్లాహ్ తాలాతో జరుగుచుండవచ్చునని ఆలోచించుము."

(అర్బయీన్ 4 : 27)

"ఆకాశ చిహ్నములు, అనుగ్రహములు, పరమేశ్వరుని శక్తితో కూడిన కార్యములు కేవలము ఇస్లాంలోనే సంభవించును. ఇటువంటి చిహ్నములలో ఇస్లాంకు సాటిగా నిలుచు ఏ ధర్మము ప్రపంచములో లేదు. ఈ విషయములో వ్యతిరేకులందరిని విఫలము చేయుటకు, అసమాధాన పర్చుటకు నన్ను నిలిపెను. ఆకాశపు చిహ్నములు కలిగి ఒక ప్రత్యేక ఆకర్షణీయమైన కాంతితో ప్రకాశవంతమవుతున్న ధర్మమే సత్యమైన ధర్మమను విషయంలో సందేహం లేదు. అది ఇస్లాం ధర్మమని నేను ప్రకటించుచున్నాను. క్రైస్తవులలో, సిక్కులలో, హిందువులలో ఎవరైనా నాకు పోటీ రాగలరా ? నాకు పోటీగా ఎవరు నిలబడలేరను విషయమే నా సత్యానికి నిదర్శనము. పవిత్ర ఖురాన్ సూక్తి అయిన هُوَ الَّذِىٓ أَرۡسَلَ رَسُوۡلَهٗ بِالۡهُدٰى وَدِيۡنِ الۡحَـقِّ لِيُظۡهِرَهٗ عَلَى الدِّيۡنِ كُلِّهٖ وَلَوۡ كَرِهَ الۡمُشۡرِكُوۡنَ అనుసారము బరాహీనె అహ్మదియ్య లో ప్రస్తావించిన భవిష్యవాణి నా

అవతరణతో పూర్తయినది. కావున మీరు అన్ని విధాలా సంతృప్తి పడగలరు.”

(తిర్యాఖుల్ ఖులూబ్: 54)

“ఇది మానవుని విషయము కాదు అల్లాహ్ తాలా వాణి, వైభవోపేతమైన పోషకుని కార్యము. గతములో వచ్చినటువంటి కాంతి, ప్రకాశవంతమైన సమయము మరల వచ్చును. గతములో పూర్తి సంపూర్ణతతో ఉదయించిన విధముగా మరల సూర్యుడు ఉదయించును. కాని ఇప్పుడే కాదు. మనము పూర్తి కష్టము, శ్రమతో చమటోడ్చునంతవరకు, దాని ఆగమనము కొరకు మనము సర్వ సౌకర్యములు కోల్పోనంతవరకు, ఇస్లాం గౌరవము కొరకు అన్ని రకాల అవమానములు మనము భరించనంతవరకు ఆకాశము ఆ విజయమును ప్రత్యక్షము కానివ్వదు. ఇస్లాం జీవము పోసుకొనుటకు మనతో ఒక త్యాగము కోరుకుంటున్నది. అదేమనగా ఈ మార్గములోనే మనము మరణించుట, ఈ మరణముతోనే ఇస్లాం జీవము, ముస్లిముల జీవము, సజీవమైన అల్లాహ్ తాలా కాంతి ప్రత్యక్షమగుట ఆధారపడియున్నది. ఈ విషయమే పర్యాయ పదముగా ఇస్లాం అనబడును. అల్లాహ్ తాలా ఇప్పుడు ఈ ఇస్లాంనే బ్రతికించదలచెను.”

(ఫతహ్ ఇస్లాం–రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 9)

# ముఖ్యమైన ఐదు అధ్యాయములు

1- ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమన సమయము ?
2- ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమన ప్రాంతము ?
3- ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమన లక్షణములు ?
4- ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమన నిరీక్షణ !
5- ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం పలు ప్రకటనలు, ప్రవచనములు !

# మొదటి అధ్యాయము

## ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఆగమన సమయము

## హిజ్రి 13వ శతాబ్దము + హిజ్రి 14వ శతాబ్దము

పవిత్ర ఖురాన్‌ను పరిశీలనగా చూసినచో, మహా ప్రవక్త స.అ.స ప్రవచనములను చదివినచో, ఇస్లాం గొప్ప విద్యావంతుల సత్య స్వప్నములు, వ్యాఖ్యానముల ద్వారా స్పష్టమగుచున్నదేమనగా హిజ్రి 13వ శతాబ్దము అంతములో లేదా హిజ్రి 14వ శతాబ్దము ఆరంభములో హజ్రత్ ఇమామ్ మహ్దీ (వాగ్దత్త మసీహ్) అలైహిస్సలాం అవతరించవలెను.

## అ- పవిత్ర ఖురాన్ పరిశీలన ద్వారా మహ్దీ (అ) కాలపు నిర్ణయము:

”يُدَبِّرُ الْاَمْرَ مِنَ السَّمَآءِ اِلَى الْاَرْضِ ثُمَّ يَعْرُجُ اِلَيْهِ فِىْ
يَوْمٍ كَانَ مِقْدَارُهٗ اَلْفَ سَنَةٍ مِّمَّا تَعُدُّوْنَ۔“(سورة السجدة:٦)

1. అనగా అతడు ఆకాశము నుండి భూమి వైపు తీర్పును ఉపాయముతో దింపును. తరువాత అది మీ గణన ప్రకారము వెయ్యి సంవత్సరములకు సమానమగు దినములో అతని వైపున ఎక్కును.

ఇస్లాం మొదటి మూడు శతాబ్దములను ఉత్తమ కాలములుగా హజ్రత్ ముహమ్మద్ స.అ.స వర్ణించిరి. నిశ్చయముగా ఈ కాలము గడిచిన తర్వాతనే విశ్వాసము కనుమరుగయ్యే అవకాశముండెను. ఆ తర్వాత ఒక వెయ్యి సంవత్సరములు పూర్తయిన పిదప ఉపాయము మరల సంభవించుట

నిర్ణయించబడెను. జరిగిన సంఘటనలను విశ్లేషించుకొనినచో తెలియునదేమనగా 13 శతాబ్దములు గడిచిన వెంటనే ప్రపంచ ధర్మములు ఒక సంస్కర్త ఆగమనము కొరకు నిరీక్షించ సాగినవి. వాస్తవానికి ఇస్లాం విజయము, ద్వితీయ ఉద్యమానికి అనుకూలమైన సమయము ఇదే అయినందున హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరించిరి.

2. ఇస్మాయిలీ వర్గ ప్రఖ్యాత విద్యావంతులు గౌ॥ డా॥ జాహిద్ అలీ గారు హైద్రాబాద్ దక్కెన్ కాలెజ్ లో అరబ్బి ప్రొఫెసర్,వైస్ ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించినారు. 1954 క్రీ.శ (1373 హిజ్రి) లో ఒక పుస్తకము "హమారె ఇస్మాయిలీ మజ్‌హబ్ కీ హఖీఖత్ అవుర్ ఉస్‌కా నిజామ్" అను నామముతో రచించిరి. వారు అందులో అనేక విషయాలు పరిశోధనాత్మక రీతిలో వివరించి قَائِمُ الْقِيٰمَةِ (ఇమామ్ మహ్దీ) 7వ వెయ్యి కాలము ఆరంభములో అవతరించుట అనివార్యమని తెలిపిరి. ఉ॥ వారిట్లు వ్రాసిరి.

”اِنَّ الْاَدْوَارَ سِتَّةٌ اَوَّلُهَا دَوْرُ اٰدَمَ ......وَالدَّوْرُ السَّادِسُ دَوْرُ مُحَمَّدٍؐ ......وَالدَّوْرُ السَّابِعُ دَوْرُ الْقَائِمِ......سَابِعُهُمْ الْمَهْدِىُّ الَّذِىْ يَخْتِمُ الدُّنْيَا وَتَنْفَتِحُ الْاٰخِرَةُ۔“ (كتاب الادلة والشاواهد(جعفر بن حسین)بحوالہ کتاب مذکور فصل ٦)

అనగా మొత్తం ఆరు కాలములు గలవు. మొదటి కాలము హజ్రత్ ఆదమ్ (అ) కు చెందినది. ఆరవ కాలము హజ్రత్ ముహమ్మద్ స.అ.స, ఏడవ కాలము హజ్రత్ ఖాయిమ్ కు చెందినది. అనగా ఆదమ్ (అ) నుండి ఏడవ వ్యక్తి మహ్దీ. అతనితో యుగాంతము సంభవించి పరలోక కాలము ప్రారంభమగును.

ఆరు కాలముల విశ్లేషణ పవిత్ర ఖురాన్ ద్వారా వెలువడినదే.

అందుకు ఈ వాఖ్యానమును చూడగలరు.

''اصحابِ تاویل گفتہ اند کہ شش روز کہ درقرآن مے آید آسماں و زمیں را دریں مدت آفریدہ اند۔ شش دَور پیغمبر مرسل رامے خواہد۔ ہردورے روزے و ہر روزے ہزار سال۔ اِنَّ یَوْماً عِنْدَ رَبِّکَ کَاَلْفِ سَنَةٍ مِّمَّاتَعُدُّوْنَ۔''

అనగా విశ్లేషకుల వివరణ ప్రకారము భూమ్యాకాశములను ఆరు రోజులలో సృష్టింపబడెనను విషయము పవిత్ర ఖురాన్ లో ప్రస్తావించబడినది. ఈ ఆరు రోజులు అనగా సందేశహరుల, ప్రవక్తల కాలములని భావన. ప్రతి కాలము ఒక రోజు, ఒక రోజు అనగా ఒక వెయ్యి సంవత్సరములుగా ప్రస్తావించబడెను. ఎందుకనగా నిశ్చయముగా నీ ప్రభువు వద్ద మీరు గణన చేయు దినము సహస్ర సంవత్సరములకు సమానముగా నున్నది కూడ యున్నదని అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో తెలిపెను.

పవిత్ర ఖురాన్ ద్వారా విశ్లేషించబడిన ఈ వివరణ ప్రకారము ఏడవ వేల కాలపు అధినేత అల్‌ఖాయిమ్, మహ్దిగా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం అవతరించిరి.

(తుహ్ఫా గోల్డవియ:154, లెక్చర్ సియాల్కోట్)

3. اِهْدِنَاالصِّرَاطَ الْمُسْتَقِيْمَ o صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَاالضَّالِّيْنَo(الفاتحہ)

అనగా మమ్ము సత్పథమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారి, ప్రకోపమునకు గురి కాని వారి, దుర్మార్గులు కాని వారి మార్గము నందు నడిపించుము.

ఈ సూక్తి విశ్లేషిస్తూ అల్లామా ఇమాముస్సయ్యద్ మహ్మూదుల్

అలూసీ ముఫ్తీ బఘ్దాద్ ఇట్లు వివరించిరి.

”اَلْمُرادُ بِالْمَغْضُوْبِ عَلَيْهِمْ اَلْيَهُوْدَ وَالضَّالِّيْنَ النَّصٰرٰی۔“

అనగా ప్రకోపమునకు గురైనవారు అనగా యూదులు, దుర్మార్గులు అనగా క్రైస్తవులని భావించవలెను. (రూహుల్ మఆనీ, సంపుటి1, పుట 82)

ఇదే భావమును ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ), ఇబ్నె హబ్బాన్ (రహ్మ), ఇబ్నె జరీర్ (రహ్మ), ఇబ్న్ అబీ హాతిమ్  మహా ప్రవక్త స.అ.స ఉపదేశమును ప్రస్తావించిరి. ఈ భావములో విశ్లేషకులు విభేదము వ్యక్తపరచలేదని నా అభిప్రాయము. (రూహుల్ మఆనీ)

హజ్రత్ మసిహ్ ఇబ్నె మర్యమ్ రాకతోనే యూదులు, క్రైస్తవులు అను రెండు వర్గములు ఏర్పడినవను విషయంలో సందేహం లేదు. వారు హజ్రత్ మూసా (అ) తర్వాత 13వ శతాబ్దము ముగింపు సమయములో వచ్చిరి. అదేవిధంగా ముహమ్మదీయ సమాజములో అవతరించబోయే మసీహ్ కూడ తప్పక 13వ శతాబ్దము ముగింపులోనే రావలసియున్నది. యూదులు, క్రైస్తవుల మాదిరిగా నేడు ముస్లిములు తమ నడవడిని మార్చుకున్నారని మౌలానా హాలి, అబుల్ ఖైర్ నవాబ్ నూరుల్ హసన్ ఖాన్, నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్, అల్లామా ఇఖ్బాల్ లాంటి గొప్ప విద్యావంతులు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. అందుకే ప్రఖ్యాత కవి అల్లామా ఇఖ్బాల్ ఇట్లు అన్నారు.

وضع میں تم ہو نصاریٰ تو تمدن میں ہنود
یہ مسلماں ہیں جنہیں دیکھ کے شرمائیں یہود

అనగా వేషధారణలో క్రైస్తవులు, సమాజ రూపంలో యూదులు గా మారిన నేటి ముస్లిములను చూసి యూదులే లజ్జతో ముక్కున వేలేసుకుంటున్నారు.

4. إِنَّاأَرْسَلْنَا إِلَيْكُمْ رَسُولًا شَاهِدًا عَلَيْكُمْ كَمَا أَرْسَلْنَا إِلَىٰ فِرْعَوْنَ رَسُولًا

అనగా ఫిర్ఔన్ వద్దకు మేము ఒక ప్రవక్తను పంపినట్లు. నిశ్చయముగా మీ వద్దకు కూడ ఒక ప్రవక్తను పంపితిమి. అతడు మిమ్ములను కనిపెట్టుచుండును.

దీని భావమేమనగా హజ్రత్ ముహమ్మద్ స.అ.స ను మూసా (అ) తో పోల్చనైనది. కావున మూసా (అ) గారి పరంపర ప్రకారము ముహమ్మదీయ పరంపరలో కూడ ఒక వాగ్దత్త మసిహ్ (ఇమామ్ మహ్దీ) 13వ శతాబ్దము ముగింపులో అవతరించుట అనివార్యము.

5. ”وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِى الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ۔“ (سورة النور:٥٦)

అనగా మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు దృఢ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులు (ఖలీఫాలు) చేసినట్లే వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును.

نَزَلَتْ فِى الْمَهْدِيِّ ఈ సూక్తిని పఠించి హజ్రత్ అలి బిన్ హుసైన్ ఇట్లు నుడివిరి. "ఈ సూక్తి ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం గురించి అవతరించినది. అటులనే అబూఅబ్దుల్లాహ్ వ్యాఖ్యానము ప్రకారము ఈ సూక్తి మహ్దీ. అతని సంస్థను ఉద్దేశించినది.

(బహారుల్ అన్వార్ సంపుటి 13, పుట 13)

మసీహ్ మౌవూద్ కు ద్వితీయ నామము "మహ్దీ". ఈ సూక్తిలో మసీహ్ పోలికలతో మహ్దీ ప్రభవించునని అల్లాహ్ తెలిపెను. అతడు తన

కాలములో 13వ శతాబ్దపు ముగింపులో అవతరించిన విధముగనే మహ్దీ అనగా ముహమ్మదీయ పరంపర మసీహ్ కూడ 13వ శతాబ్దపు ముగింపులో అవతరించును.

6. ''وَاٰخَرِیْنَ مِنْھُمْ لَمَّا یَلْحَقُوْا بِہِمْ۔''

అనగా ఈ అనుచరులతో కలువని మరికొందరిలో కూడ హజ్రత్ ముహమ్మద్ స.అ.స అవతరించినారు. ప్రఖ్యాత బుఖారి పుస్తకము లోని కితాబుత్తఫ్సీర్ అధ్యాయములో ఇట్లు వివరణ గలదు. ఈ సూక్తి అవతరించినప్పుడు పలువురు అనుచరుల సందేహాలను నివృత్తి చేయుచు హజ్రత్ ముహమ్మద్ స.అ.స హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) గారి భుజముపై తన హస్తము వాల్చి "విశ్వాసము కనుమరుగై ఆకాశానికి చేరుకున్నను పారసీక వంశములోని ఒకరు దానిని మరల ప్రపంచములో స్థిరపర్చును." అని సమాధానమిచ్చిరి. ఈ సూక్తి "జుమల్" (అక్షర సంఖ్యా విధానము) ప్రకారము 1275 తేలును. దీనితో స్పష్టమగునదేమనగా ఆ వాగ్దత్త 13వ శతాబ్దపు ముగింపులో ప్రత్యక్షమగును.

## ఆ- మహా ప్రవక్త ప్రవచనముల ద్వారా ఇమామ్ మహ్దీ (అ) కాలపు నిర్ణయము:

1.(మిష్కాత్ ముజ్తబాయి: 271,ఇబ్నెమాజ వముస్తద్రక్ హాకిమ్ అన్అబీ ఖతాద)

''اَلْاٰیَاتُ بَعْدَ الْمِاٰتَیْنِ۔'' (مشکوٰۃ مجتبائی:۲۷۱،ابن ماجہ ومستدرک حاکم عن ابی قتادہ)

అనగా ఇమామ్ మహ్దీ కి చెందిన చిహ్నములు రెండు ప్రత్యేక శతాబ్దములు (ప్రవక్త స.అ.స వలస తర్వాత వెయ్యి సంవత్సరములు వదిలి) గడిచిన పిదప సంభవించును. చిహ్నములు సంభవించుటయే ఇమామ్ మహ్దీ

ప్రభవించుటకు సంకేతం. అనగా 13వ శతాబ్దము ముగిసిన తర్వాత.

2. (అన్నజ్ముస్సాఖిబ్ సంపుటి 2, పుట 209)

’قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ اِذَامَضَتْ اَلْفُ وَّمِأَتَانِ
وَاَرْبَعُوْنَ سَنَۃً یَبْعَثُ اللّٰہُ الْمَھْدِیَّ۔‘‘ (النجم الثاقب جلد۲:۲۰۹)

అనగా ఒక వెయ్యి రెండు వందల నలుబది సంవత్సరములు గడిచిన తర్వాత అల్లాహ్ తాలా ఇమామ్ మహ్దీని పంపును.

3. ’’اِنَّ اللّٰہَ یَبْعَثُ لِھٰذِہِ الْاُمَّۃِ عَلٰی رَأْسِ کُلِّ مِأَۃِ سَنَۃٍ مَنْ یُجَدِّدُ لَھَا دِیْنَھَا۔‘‘

అనగా హ(జత్ ముహమ్మద్ స.అ.స ఇట్లు ప్రవచించిరి. “అల్లాహ్ తాలా ఈ సమాజము కొరకు ప్రతి శతాబ్దపు ముగింపున ఒక సంస్కర్తను అవతరింపజేయును”.

కావున 13 శతాబ్దముల సంస్కర్తల నామములు అనేక సందర్భాలలో ముద్రించనైనవి. 14వ శతాబ్దపు సంస్కర్త వాగ్దత్త మసీహ్‌గా అవతరించునని ఈ హదీసానుసారము అనేక ముస్లిం విద్యావంతులు అభిప్రాయపడిరి. హుజజు ల్‌కిరామ అను పుస్తకములో 13 శతాబ్దముల సంస్కర్తల నామములు వ్రాసిన తర్వాత రచయిత ఇట్లు తన అభిప్రాయమును వెలువరించెను.

’’برسرِ مائۃ چہاردہم کہ دہ سال کامل آں راباقی است اگر ظہورِ مہدی علیہ السلام ونزولِ عیسیٰ صورت گرفت پس ایشاں مُجدّد و مجتہد باشند۔‘‘ (حجج الکرامہ:۱۳۹مطبوعہ۱۲۹۱ھ)

(హుజజుల్ కిరామ పుట 139, ముద్రణ 1291 హి(జి)

అనగా 14వ శతాబ్దము ప్రారంభమగుటకు ఇంకా 10 సంవత్సరములు గలవు. కావున ఈ కాలములో మహ్దీ, ఈసా ప్రభవించినచో వారే 14వ శతాబ్దపు సంస్కర్త, సవరణకర్తగా యుందురు.

✪ అన్జుమన్ తాయీదె ఇస్లాం 1920 ఏప్రిల్ మాస పత్రికలో ఇట్లు వ్రాసిరి. "శతాబ్దపు ముగింపులో అవతరించునని హదీసులలో మర్యమ్, ఇబ్నె మర్యమ్ గూర్చి ప్రస్తావన గలదు. కావున వారే 14వ శతాబ్దపు సంస్కర్తగా వచ్చెదరు".

4. అబూజాఫర్ బిన్ ముహమ్మద్ (స.అ.స) ఇట్లు తెలిపిరి.

''قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ كَيْفَ تَهْلِكُ اُمَّةٌ اَنَا اَوَّلُهَا وَاِثْنَاعَشَرَ مِنْ بَعْدِىْ مِنَ السُّعَدَاءِ وَاُلِى الْاَلْبَابِ وَالْمَسِيْحُ ابْنُ مَرْيَمَ اٰخِرُهَا۔'' (اکمال الدین:۱۵۷)

అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రవచించిరి "నేను ఆరంభములో నున్నను, నా తర్వాత 12 సత్పురుషులు, వివేకులు అటులనే అంతములో మసీహ్ ఇబ్నె మర్యమ్ ఉన్న సమాజము ఎట్లు నశించిపోవును". ఈ హదీసు షియా వారికి చెందిన విశ్వసనీయ ప్రచురణలో వివరించబడినది. షియా ప్రచురణలో ప్రత్యేకంగా ముహమ్మదీయ సమాజములోని ఉత్తరాధికారులను మూసా (అ) సమాజపు ఉత్తరాధికారులతో పోల్చనైనది. (నూరుల్ అన్వార్ : 56)

5. 1324 హిజ్రి లో ప్రచురితమైన "దబిస్తానె మజ్‌హబ్" రచయిత ఇస్మాయీలియ వర్గ విశ్వాసాలను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి.

''وگفته اند مہدی آخرالزماں عبارت از محمد بن عبداللہ است واز مخبر صادقؑ روایت کنند کہ فرمود عَلٰی رَأْسِ اَلْفٍ وَّثَلٰثِ مِائَةٍ تَطْلُعُ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا۔ گویند لفظِ شمس دریں حدیث کنایہ از محمد بن عبداللہ است۔'' (دبستانِ مذاہب فارسی:۳۵۵ از جناب دوست محمد خان)

అనగా అంతిమ కాలములో అవతరించు మహ్దీని ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ రూపముగా భావించనైనది. సత్యదూత స.అ.స నుండి ఇట్లు తెలిపిరి. “13వ శతాబ్దములో సూర్యుడు పడమర నుండి ఉదయించును.” ఈ హదీసులో సూర్యోదయం అనగా ఇమామ్ మహ్దీ అవతరణగా భావించవలెను.

వాస్తవముగా 3వ శతాబ్దములో ఇస్మాయిలీయులు పైన సూచించిన హదీసులోని “అల్ఫిన్” వెయ్యి అను పదమును తీసివేసినారు. ఇది వారి తొందరపాటు చర్య. అసలు విషయమేమనగా 13వ శతాబ్దములో అవతరించునను పదములు ప్రస్తావించబడినవి.

6. హదీసులలో ప్రస్తావించబడిన గుర్తుల ఆధారముగా క్రైస్తవ ధర్మము విజయబాటలో పయనించు కాలములో ఇమామ్ మహ్దీ అవతరించవలెను. ఎందుకనగా వారి కార్యము يَكْسِرُ الصَّلِيْبَ శిలువను ఓడించునని తెలుపనైనది. మనము గమనించినచో హిజ్రి 13వ శతాబ్దములో క్రైస్తవ ధర్మము ప్రగతి శిఖరాన్ని అందుకున్నదను విషయములో సందేహం లేదు. కావున ఈ హదీసుల ప్రకారము హిజ్రి 13వ శతాబ్దము ముగింపులో లేదా 14వ శతాబ్దము ఆరంభములో ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం తప్పక అవతరించవలెను.

## ఇ- ముస్లిం గొప్ప విద్యావంతుల సత్యస్వప్నములు, వ్యాఖ్యానముల ఆధారంగా ఇమామ్ మహ్దీ

## (అ) అవతరణ కాలపు నిర్ణయము:

**1.** పన్నెండవ శతాబ్ది సంస్కర్త హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ ముహద్దిస్ ఢిల్లీ గారు ఇట్లు తెలిపిరి. (త్ఫ్హీమాతె అలాహియ్యహ్ : సంపుటి 2, పుట 123)

”عَلَّمَنِىْ رَبِّىْ جَلَّ جَلَالُهٗ اَنَّ الْقِيٰمَةَ قَدِاقْتَرَبَتْ وَالْمَهْدِىَّ تَهَيَّأَ لِلْخُرُوْجِ۔“ (تفہیمات الٰهیّہ جلد۲:۱۲۳)

అనగా ప్రళయం సమీపములోనే యున్నదని, మహ్దీ అవతరించుటకు సిద్ధముగా నున్నాడని నా వైభవోపేతుడైన అల్లాహ్ తాలా నాకు తెలిపెను.

**2.** ఒక ప్రముఖ విజ్ఞులైన సత్యస్వప్నములు పొందు సత్పురుషుడు నీమతుల్లాహ్ వలియుల్లాహ్ గారు ఢిల్లీ చుట్టుప్రక్కల ప్రాంతములో నివసించేవారు. ఖ్యాతి చెందిన వారి ఫారసీ కవిత్వములో అంతిమ కాలపు సంఘటనలను వివరించినారు. వారు “ఘైన్”, “రా” అనగా హిజ్రత్ (వలస) తర్వాత 12 వందల సంవత్సరములు గడిచిన వెంటనే ప్రత్యేక సంఘటనలు వెలువడునని ఇట్లు తెలిపినారు.

مہدیٔ وقت و عیسیٰ دوراں ہر دو را شہسوار مے بینم

అనగా ఈ కాలపు మహ్దీ, ఈసా ను గుర్రంపై స్వారి చేయుచున్నట్లు చూస్తున్నాను.

(అర్బయీన్ ఫీ ఇహ్వాలిల్ అహ్మదియ్యీన్, ప్రచురణ 1268, హజ్రత్ నీమతుల్లాహ్ వలీ (రహ్మ) గారి స్వంత ఖసీదహ్ గ్రంథాలయము, పాకిస్తాన్, లాహోర్)

**3.** అహ్లెసున్నత్ ప్రఖ్యాత విద్వాంసులు ఇమామ్ హజ్రత్ ముల్లా అలి ఖారి (రహ్మ) ‘‘اَلْاٰیَاتُ بَعْدَ الْمِأَتَیْنِ۔’’ హదీసు భావమును ఇట్లు తెలిపిరి.

’’وَیَحْتَمِلُ اَنْ یَّکُوْنَ اللَّامُ فِی الْمِأَتَیْنِ بَعْدَ الْاَلْفِ وَھُوَ وَقْتُ ظُھُوْرِ الْمَھْدِیّ۔‘‘ (مرقاۃ شرح مشکوٰۃ جلد۵:۱۸۵،مشکوٰۃ مجتبائی۴۷۱)

అనగా ఈ హదీసులో “అల్ మిఅతైన్” లో నున్న అలిఫ్, లామ్ తెలుపునదేమనగా ఈ రెండు శతాబ్దములు హిజ్రత్ (వలస) తర్వాత లెక్కించబడును. ఈ విధంగా 12 వందల సంవత్సరముల తర్వాత చిహ్నములు సంభవించును. అదే మహ్దీ అవతరణ సమయము.

**4.** నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు ఇదే హదీసు వివరణలో ఇట్లు వ్రాసిరి. (హుజజుల్ కిరామహ్ : 393)

’’مراد بایں دوصد سال از الفِ ہجرت بود۔ چنانکہ بعض از اہلِ علم تاویل ظہورالآیات بعدالْمِأَتَیْن ہم چنیں کردہ اند‘‘

‘‘రెండు వందల సంవత్సరములు అనగా వలస నుండి వెయ్యి సంవత్సరముల తర్వాత లెక్కించబడును. ఎందుకనగా పలువురు విద్యావంతులు ఈ హదీసును ఇదే విధంగా విశ్లేషించిరి.”

**5.** చిట్టి షేఖాన్, జిల్లా సియాల్కోట్ వాసి హజ్రత్ హాఫిజ్ బర్ఖుర్దార్ (రహ్మ) వారి పుస్తకము “అన్వా” లో “నుజూలె ఈసా” అధ్యాయములో ఇట్లు పేర్కొనిరి.

پچھے اِک ہزار دے گزرن ترے سو سال
حضرت مہدی ظاہر ہوسی کرسی عدل کمال

అనగా 13 వందల సంవత్సరములు గడిచిన వెంటనే హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం అవతరించి గొప్ప న్యాయము అందించును.

6. ఖాజి అర్తజా అలి ఖాన్ గారు తన పత్రిక "మహ్ది నామ" పేజి 2లో ఇమామ్ మహ్ది (అ) కాలము 13 నుండి 15 హిజ్రి శతాబ్దము అని పేర్కొనిరి.

7. మహ్ది (అ) అవతరణ కాలముగా హిజ్రి 1300 సంవత్సరములని మౌల్వీ హకీమ్ సయ్యద్ ముహమ్మద్ హుసేన్ కీ॥శే॥ అమ్రూహ నాయకులు కూడ వ్రాసిరి. (కవాకిబ్ దుర్రియ్య : పుట 155)

8. జమాల్‌పూర్ నివాసి ప్రఖ్యాత సూఫీ హజ్రత్ గులాబ్ షాహ్ (రహ్మ) గారు 1278 హిజ్రి సంవత్సరములో ఇట్లు తెలిపిరి. "రాబోయె కాలములో అవతరించబోయే ఈసా (అ) జన్మించినారు" (నిషానె ఆస్మాని : పేజి 21)

9. హజ్రత్ ఖ్వాజా హసన్ నిజామి దబీర్ హల్ఖ నిజాముల్ మషాయిఖ్ ఢిల్లీ గారు "షేఖ్ సనోసి అవుర్ జహూరె మహ్ది ఆఖిరుజ్జమాన్" అను పుస్తకము ప్రచురించినారు. అరబ్ వాసులందరు నేడు ఇమామ్ మహ్ది అలైహిస్సలాం అవతరణకై నిరీక్షించుచున్నారు. 14వ శతాబ్దము ఆరంభములోనే అవతరించగలరని అందరు అభిప్రాయపడుతున్నారు. అరబ్బు దేశాలలో వారు పర్యటించిన సందర్భముగా పలు అరబ్ విద్యావంతులతో వారు భేటి అయిన వివరాలను వెల్లడిస్తూ ఇట్లు వ్రాసిరి.

"సనోసి వార్తానుసారము హిజ్రి 1320లో హజ్రత్ ఇమామ్ మహ్ది అవతరించునను విషయములో ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఒక వేళ ఆ సమయము ఇప్పుడు రానిచో హిజ్రి 40వ సంవత్సరములో ఖచ్చితముగా అవతరించెదరు. ఎందుకనగా అనేక మహా విద్వాంసుల

భవిష్యవాణీలను పరిశీలించినచో హిజ్రి 40వ సంవత్సరము ఏకగ్రీవంగా తెలియుచున్నది.

(షేఖ్ సనోసి అవుర్ జహూరె మహ్ది ఆఖిరుజ్జమాన్: అంతిమ పేజి)

10.

”گویند شاہ ولی اللہ محدث دہلویؒ تاریخ ظہورِاُو لفظ چراغ دین یافتہ وبحساب جمل عدد دِے یک ہزار دوصد شصت وہشت می شود“

అనగా ఇమామ్ మహ్ది అలైహిస్సలాం అవతరణ తేదీని హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ (రహ్మ) “చరాఘ్‌దీన్” అను పదముతో జోడించిరి. అబ్జద్ ప్రకారము ఒక వెయ్యి రెండు వందల అరవై ఎనిమిది (హిజ్రి 1268) అని స్పష్టమైనది.

(హుజజుల్ కిరామహ్ ఫీ ఆసారిల్ ఖియామహ్ : పేజి 394)

11. ఈసా, ఇమామ్ మహ్ది అలైహిస్సలాం 14వ శతాబ్దములో అవతరించెదరని మౌల్వీ అబూసయీద్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారు తన పత్రిక “ఇషాఅతుస్సున్నహ్” సంపుటి 6, నెం.3, పేజి 61లో తెలియపరుస్తూ ఈ విషయాన్ని అంగీకరించిరి.

12. అబుల్‌ఖైర్ నవాబ్ నూరుల్ హసన్ ఖాన్ గారు ఇట్లు వ్రాసిరి. “ఇమామ్ మహ్ది అలైహిస్సలాం 13వ శతాబ్దములో అవతరించ వలసియుండగా అవతరించలేదు. ఇప్పుడు 14వ శతాబ్దము ప్రారంభము కాబోవుచున్నది. .......బహుశా అల్లాహ్ తాలా తన అనుగ్రహము, న్యాయము, కారుణ్యముతో కరుణించవచ్చును. 4 లేదా 6 సంవత్సరములలో మహ్ది అవతరించును.” (ఇఖ్తిరాబుస్సాఅ : పేజి 221)

13. నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ భూపాల్ పాలకులు లోతైన పరిశోధన

తో అన్ని భవిష్యవాణీలు, లక్షణములు, చిహ్నములను సవివరంగా పరిశీలించిన తర్వాత తన పుస్తకములో ఇట్లు వ్రాసిరి.

''بعض از مشائخ واہلِ علم گفتہ اند کہ خُروجِ اُو بعد از دوازدہ صد سال از ہجرت شود ورنہ از سیزدہ صد تجاوز نہ کُند۔'' (حُجج الکرامہ ۳۹۴)

అనగా పలువురు గొప్ప విద్వాంసుల అభిప్రాయము మేరకు హిజ్రి 12 వందల సంవత్సరముల తర్వాత కాని 13 వందల సంవత్సరముల లోపే ఇమామ్ మహ్దీ (అ) ప్రభవింతురు. (హుజజుల్ కిరామహ్ : 394)

14. అల్లామా అష్షిరానీ (మ॥ హిజ్రి 976) గారు తన పుస్తకము "అల్‌యవాఖీత్ వల్‌జవాహిర్" లో ఇట్లు వ్రాసిరి.

''مَوْلِدُهٗ لَيْلَةَ النِّصْفِ مِنْ شَعْبَانَ سَنَةَ خَمْسِيْنَ وَمِئَتَيْنِ بَعْدَ الْاَلْفِ۔'' (نورالابصار فی مناقب ال بیت النبی المختار للشیخ الشبلنجی)

అనగా హిజ్రి 1250లో ఇమామ్ మహ్దీ (అ) జన్మించును.

15. హజ్రత్ షాహ్ అబ్దుల్ అజీజ్ ముహద్దిస్ ఢిల్లీ (మ॥ హిజ్రి 1239) తన పుస్తకము "తుహ్ఫా ఇస్నా అషర" లోని ఏడవ అధ్యాయము "దర్ ఇమామత్" లో ఇట్లు వ్యాఖ్యానించిరి. "మహ్దీ (అ) వెయ్యి సంవత్సరముల లోపు అవతరించుదురని అహ్లె సున్నత్ వారు ఏమాత్రం విశ్వసించరు. ఎందుకనగా ప్రళయ దినపు లక్షణములు హిజ్రి 12 వందల సంవత్సరముల తర్వాత వెలువడునని వారు నమ్ముతారు."

**16.** ఇమామ్ మహ్దీ (అ) గారి సత్య చిహ్నములలో ఒకటైన సూర్య, చంద్ర గ్రహణమును గూర్చి ముల్తాన్ జిల్లాకు చెందిన ఒక గొప్ప విద్యావంతులు హజ్రత్ షేఖ్ అబ్దుల్ అజీజ్ పహార్వీ గారు తన ప్రఖ్యాత కవిత్వములో ఇట్లు తెలిపిరి.

درسن غاشی دوقران خواہد بود　　　　ازپئے مہدی ودجّال دونشاں خواہد بود

అనగా "ఘాషి" పదములోని సంఖ్య 1311 హిజ్రి లో ఈ రెండు గ్రహణములు సంభవించును. అవి మహ్దీ అవతరణ, దజ్జాల్ ఆగమనమునకు సూచికలుగా పరిగణించబడును.

(అబ్దుల్ ఖాలిక్ ఖాక్వాని ముల్తాని గారి తనయుడు అహ్మద్ ఖాన్ ఖాక్వాని అఫ్ఘాన్ గారు ప్రమాణముతో ఇచ్చిన వాంగ్మూలము.)

(బద్ర్ 14 మార్చి 1907, హఖీఖతుల్ వహీ)

**17.** హజ్రత్ షేఖ్ ముహియుద్దీన్ ఇబ్నె అరబీ (రహ్మా) మరణం 628 హిజ్రి ఇట్లు తెలిపిరి. "وَيَكُوْنُ ظُهُوْرُهٗ بَعْدَ مَضِيِّ خ ف ج بَعْدَ الْهِجْرَةِ"۔

(ముఖద్దమ ఇబ్నె ఖిల్దూన్ 354, అనువాదం: మౌలానా సాద్ ఖాన్ యూసుఫీ గారు ఫాజిల్ ఇలాహియాత్ అసహ్హుల్ మతాబి, కరాచి)

అనగా 'వలస' తర్వాత خ ف ج గడిచిన వెంటనే ఇమామ్ మహ్దీ (అ) ప్రభవించెదరు. హిజ్రత్ అక్షరాలు (400+200+3+5)=(ت+ر+ج+ه) సంఖ్య 608 అయితే, (3+80+600)=(ج+ف+خ) సంఖ్య 683 అగును. ఇటుల మొత్తం సంఖ్య 608+683=1291 హిజ్రి సం॥ అగును.

**18.** హజ్రత్ షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మా) మరణం: 561 హిజ్రి గారి ఒక ముఖ్యమైన సత్యస్వప్నమును క్రింద తెలుపుచున్నాము.

"ఈ అనంత సృష్టికి మూలమైన అల్లాహ్ తాలా ధ్యానములో ఒక రోజు అరణ్యంలో హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మా) కూర్చొనివుండగా అకస్మాత్తుగా ఆకాశమున ఒక కాంతి ప్రత్యక్షమై విశ్వం మొత్తం వికసించెను. ఈ కాంతి ఘడియ ఘడియకు మరింత ప్రకాశవంతమవుతూనే వుండెను. ఆరంభ, అంతిమ కాలమునకు చెందిన

ఈ సమాజపు సత్యవంతులు దాని నుండి కాంతి పొందిరి. ఈ స్వప్నములో ఒక గొప్ప వ్యక్తి గూర్చి సూచన గలదని హజ్రత్ భావించారు. ఈ కాంతి పొందు వ్యక్తి ఆరంభ, అంతిమ కాలపు వ్యక్తులలో ఉత్తముడని అల్లాహ్ తాలా తెలిపెను. అతడు 500 సం॥ల తర్వాత అవతరించి మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ స.అ.స ధర్మమును పునరుద్ధరించును. అతని అనుచరులు అదృష్టవంతులు. అతని కుమారుడు, ఉత్తరాధికారి, ఏకైక అల్లాహ్ ఆస్థానములోని నాయకులలో ఒకడగును."

(హదీఖ మహ్మూదియ, అనువాదం రోజయె ఖయ్యూమియ: 32)

ఈ స్వప్నము హజ్రత్ ముజద్దిద్ అల్ఫె సానీ రహ్మహుల్లాహు తాలా గారిని ఉద్దేశించినదని హదీఖయె మహ్మూదియాలో వ్రాసినారు. 500 సం॥ల తర్వాత అవతరించబోయే ధర్మ సంస్కర్తను ఆరంభ, అంతిమ వ్యక్తులలో ఉత్తముడని ఈ స్వప్నములో తెలుపబడెను. ఈ ఉన్నత స్థానము ముజద్దిద్ అల్ఫె సానీ (రహ్మ) గురించి కాదు. అది అత్యుత్తమ ఖలీఫా హజ్రత్ ఇమామ్ మహ్దీ కే తగినదని మా భావము.

**19.** హుజజుల్ కిరామ రచయిత అన్ని రకాలుగా పరిశీలించిన తర్వాత ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం 14వ శతాబ్దపు ఆరంభములో తప్పక అవతరించునని తెలిపినారు. "بر ہر تقدیر ظہورِ مہدیؑ بر سرِ صدِ آئندہ احتمال قوی وارد"۔

(హుజజుల్ కిరామ : 52)

**20.** హజ్రత్ బాబా గురునానక్ (రహ్మ) ఇట్లు ఉపదేశించారు.

"آون اٹھتہر ے جان ستانویں ہور بھی اُٹھ سی مرد کا چیلا"

(గ్రంథ్ సాహబ్ తంగ్ ముహల్లహ్ : 137)

అనగా సంపూర్ణ పురుషుడు ('తాహా' బిరుదు పొందిన హజ్రత్

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఒక సమర్థుడైన శిష్యుడు 1878 నుండి 1897 అనగా క్రీ.శ. ప్రకారము 1821 నుండి 1840 మధ్య కాలములో అవతరించును.

21. ఇస్నా అషరియ వర్గమునకు చెందిన పలువురు వ్యక్తులు తమ అభిప్రాయమును ఇట్లు తెలిపిరి.

"19వ లేదా 20వ శతాబ్దము ఆరంభములోనే ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరించును. 1912 క్రీ.శ. కాలములో యుద్ధ నియమాలు జారీ చేసే యోచనలో అల్లాహ్ తాలా ఉన్నట్లు స్పష్టమగుచున్నది. అప్పుడు యంత్రాల బలమును ఎదురించగల శక్తి అవసరమగును. ఇహలోక ప్రేమను అంతమొందించును. భౌతిక బంధము నుండి మానవునికి విముక్తి కలిగించి ఆధ్యాత్మిక మైదానములో ముందడుగు వేసేటట్లు చేయును. ఈ శక్తినే ఇస్లాం ధర్మములో పర్యాయపదంగా ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అంటారు.'' (రిసాలా బుర్‌హాన్ నవంబర్ 1912.పేజి 47,52, సంపాదకులు, మౌల్వి సయ్యద్ ముహమ్మద్ సబ్‌తైన్ గారు సర్సవీ మౌల్వి ఫాజిల్, మున్షీ ఫాజిల్)

**22.** షాహ్ అబ్దుల్ అజీజ్ (రహ్మ) తుహ్ఫా ఇస్నా అషరియలో ఇట్లు వ్రాసిరి. "హిజ్రి 12 వందల సం॥ల తర్వాత హజ్రత్ మహ్దీ అవతరణకు నిరీక్షించవలెను. శతాబ్దపు ఆరంభములో వారు జన్మించెదరు". (అర్బయీన్ ఫీ అహ్వాలిల్ మహ్దియ్యీన్, ప్రచురణ మిస్రీ గంజ్, కోల్కత్తా 1268 హిజ్రి, రచన హజ్రత్ సయ్యద్ ఇస్మాయీల్ షహీద్ (రహ్మ) అంతిమ భాగము)

**23.** గొప్ప గొప్ప బిరుదులు పొందిన అనేక పుస్తకముల రచయిత అష్షేఖ్ అలి అస్ఘరుల్ బరూజర్వీ తన పుస్తకము "నూరుల్ అన్వార్" (పేజి

215) లో “కైఫియాతె మహ్దీ అలైహిస్సలాం” అను శీర్షికతో ఇట్లు వ్రాసినారు.

اندرصرغی اگر بمانی زنده    ملک وملّت ودیں برگردد

అనగా నీవు బ్రతికి వున్నచో దేశము, చక్రవర్తిత్వము, ధర్మము, సమాజములో గొప్ప విప్లవము సర్ఘీ సం॥లో చూడగలవు. సర్ఘీ అబ్జద్ సంఖ్యల ప్రకారము 1290 హి్జ్రి సం॥ అగును.

(ఇమామ్ మహ్దీ కా జహూర్ : 417)

**24.** ఖ్వాజా హసన్ నిజామీ గారు ఇట్లు ఉపదేశించారు.

“హిజ్రి 1335 సం॥లో మహ్దీ అవతరించునని హజ్రత్ ఇమామ్ ఇబ్నె అరబీ (రహ్మ) తెలిపినారు”. (మహ్దీ కె అన్సార్ అవుర్ వున్కే ఫరాయిజ్:39)

**25.** సవాత్ నివాసులు ముల్లా మౌల్వీ హమీదుల్లాహ్ గారు ఇట్లు ప్రస్తావించారు.

“పవిత్ర ఖురాన్ సూక్తి ”وَلَا تَكْتُمُوا الشَّهَادَةَ وَمَنْ يَّكْتُمْهَا فَاِنَّهٗ اٰثِمٌ قَلْبُهٗ۔“ ఆదేశానుసారము నేను అల్లాహ్ తాలా ప్రమాణముగా వ్రాయునదేమనగా హజ్రత్ గారు ఒక రోజు తమ మరణమునకు 2 సం॥ల క్రితం అనగా 1292 హిజ్రి లేదా 1293 హిజ్రిలో తమ గృహములో ముఖ్యులతో సమావేశమైనప్పుడు ఆధ్యాత్మిక రహస్యాల గురించి చర్చ ప్రారంభమైనది. అనుకోకుండా వాగ్దత్త మహ్దీ ప్రస్తావన కూడ వచ్చెను. మహ్దీ జన్మించినారు కాని ఇంకా అవతరించలేదు అనగా ప్రకటించలేదని వారు ఉపదేశించారు. అల్లాహ్ సాక్ష్యముగా వారి పదములు ఇటులనే ఉండెను. నా వ్యక్తిగత స్వార్థంతో కాకుండా సత్య ప్రకటన కొరకు మాత్రమే నేను ఈ విషయము తెలిపితిని. వారు ఈ అక్షరములు అఫ్ఘానీ భాషలో పలికినారు. ”چه مهدی پیدا شوے دے۔ وقت ظهور ندے۔“ అనగా మహ్దీ జన్మించినారు కాని

ఇంకా అవతరించలేదు.” (తుహ్ఫా గోల్డవియా : 37)

**26.** గౌ॥ సయ్యద్ మీర్ అబ్దుల్ హై గారు “హదీసుల్ ఘాషియహ్” లో ఇట్లు ఉపదేశించారు. “ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం 14వ శతాబ్దములోని 7వ సం॥లో అవతరించెదరు అనగా హిజ్రి 1307వ సం॥, 1889 క్రీ.శ. సం॥లో”

**27.** ఖ్వాజా హసన్ నిజామీ గారు 1912 లో ఇట్లు వ్యాఖ్యానించారు.

“మహ్దీ అను సూర్యుడు త్వరలోనే ఉదయించుటకు సిద్ధముగా నున్నందున సూర్య కిరణాలు కనిపించుచున్నవి”.

(మహ్దీ కె అన్సార్ అవుర్ వున్కే ఫరాయిజ్:20)

**28.** నూరుల్ అన్వార్ రచయిత ఇట్లు వ్రాసినారు.

“ప్రస్తుతం హిజ్రి 1274 వ సం॥ నడుస్తున్నది. అందుకే ఈ లక్షణములన్ని సంపూర్ణంగా, అధిక రెట్లలో పూర్తయినవి”. (పుట: 139) అనగా మహ్దీ అవతరణకు సూచించబడిన లక్షణములన్నియు పూర్తయినవి. 13వ శతాబ్దపు ముగింపుకు సూచిక హిజ్రి 1274 సం॥ కావున మహ్దీ అవతరణకు ఇది నిదర్శనం.

**29.** “అన్జుమన్ తాయీదె ఇస్లాం” అను పత్రికలో ఒక వ్యాసము ఇట్లు గలదు. “మర్యమ్, ఇబ్నె మర్యమ్ శతాబ్దపు చివరలో అవతరించునని అతడే 14వ శతాబ్దమునకు సంస్కర్తగా వ్యవహరించునని కూడ హదీసులలో ప్రస్తావన గలదు”.(అన్జుమన్ తాయీదె ఇస్లాం:ఏప్రిల్ 1920 క్రీ.శ. పుట:12)

**30.** హజ్రత్ అల్లామా జలాలుద్దీన్ సుయూతి (రహ్మ) గారి ప్రఖ్యాత స్తోత్రపాఠము “తుహ్ఫాతుల్ ముహ్తదీన్ ఫీ బయాని అస్మాయిల్ ముజద్దిదీన్” కు వివరణ వ్రాయుచు షేఖ్ ముహమ్మద్ బిన్ అల్‌జర్జావీ అల్‌మాల్కి

గారు ఒక అరబీ స్తోత్రపాఠము వ్రాసినారు. ఈ ప్రాచీన అరబి స్తోత్రపాఠము గల పుస్తకము ప్రచురించబడలేదు. కాని ఈజిప్టు ప్రభుత్వ గ్రంథాలయము "దారుల్ కుతుబ్ అల్‌మిస్రియ్యతుల్ ఖాహిరహ్" లో సురక్షితంగా వున్నది. ఇందులో 13 సంస్కర్తల ప్రస్తావన తర్వాత 14వ శతాబ్దము గూర్చి ఒక విచిత్రమైన కాని వివేకముతో కూడిన పద్యము షేఖ్ అల్‌జార్వి గారు వ్రాసిరి.

وَاٰخِرُ الْمِئَتَيْنِ فِيْهَا يَأْتِىْ عِيْسٰى رَسُوْلُ اللّٰهِ ذُوالْاٰيَاتِ
يُجَدِّدُ الدِّيْنَ لِهٰذِهِ الْاُمَّةِ وَفِى الصَّلٰوةِ بَعْضُنَا قَدَامَةِ

అనగా అల్లాహ్ ప్రవక్త ఈసా (అ) అద్భుతాలు అంతిమ (హిజ్రి 14వ) శతాబ్దములో ఈ సమాజమును పునరుద్దరించును. ప్రార్థనలో మనలోని ఒకరు అతని ముందు నిలుచును.

(ఇమామ్ మహ్ది కా జహూర్: 220)

**31.** నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు తన పుస్తకము హుజజుల్ కిరామహ్ పేజి 138లో పైన ప్రస్తావించబడిన పద్యములోని ఈ క్రింది పద్యమును వ్రాశారు.

عِيْسٰى رَسُوْلُ اللّٰهِ ذُوالْاٰيَاتِ يُجَدِّدُ الدِّيْنَ لِهٰذِهِ الْاُمَّةِ

అనగా అల్లాహ్ ప్రవక్త ఈసా (అ) అద్భుతాలు అంతిమ (హిజ్రి 14వ) శతాబ్దములో ఈ సమాజమును పునరుద్దరించును.

**32.** హుజజుల్ కిరామహ్ పేజి 394 లో ఇట్లు తెలుపనైనది.

قاضی ثناء اللہ پانی پتی درسیفِ مسلول گفتہ۔ظہور اُو بطن و
تخمین علماء ظاہر و باطن دراوائلِ سیزدہم ازہجرت گفتہ اند"

అనగా "ఖాజీ సనావుల్లాహ్ గారు తన పుస్తకము 'సైఫె మస్లూల్'లో ఇట్లు వ్యాఖ్యానించారు. చిన్నా, పెద్దా విద్వాంసుల అభిప్రాయము ప్రకారము

ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం 13వ శతాబ్దపు ప్రారంభములో అవతరించెదరు".

33. అస్సఫ్ అధ్యాయములోని సూక్తి (9) يُرِيْدُوْنَ لِيُطْفِئُوْا نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ وَاللّٰهُ مُتِمُّ نُوْرِهٖ. అనగా "వారు తమ నోటితో ఊది అల్లాహ్ జ్యోతిని ఆర్పవలెనని దలతురు. కాని అల్లాహ్ తన జ్యోతిని పూర్తి చేసి తీరును". ఈ సూక్తి ఉల్లేఖించిన తర్వాత అనుచరుడు ఇట్లు తెలిపెను. بِالْقَائِمِ مِنْ اٰلِ مُحَمَّدٍ صَلَوٰتُ اللّٰهِ عَلَيْهِمْ اِذَا خَرَجَ. అనగా ఇమామ్ మహ్దీ ఖాయిమ్ ఆలె ముహమ్మద్ (స) ద్వారా అల్లాహ్ తాలా తన జ్యోతిని పూర్తి చేసి తీరును.

(అన్నుజ్మస్సాఖిబ్ 1/24, బహారుల్ అన్వార్ 13/13)

☼ ఈ సూక్తిలో ఇమామ్ మహ్దీ ఖాయిమ్ ఆలె ముహమ్మద్ (స) ద్వారా అల్లాహ్ తాలా తన జ్యోతిని పూర్తి చేసి తీరునను విషయము తెలుపనైనది. ఇందుకు నిదర్శనమేమనగా 14వ రాత్రే చంద్రుడు పూర్తి జ్యోతిని ప్రదర్శించును. ఈ విధంగా ఇమామ్ మహ్దీ (అ) హిజ్రి 14వ శతాబ్దములో అవతరించునని స్పష్టమగుచున్నది. ఎందుకనగా ఒక దినమును ఒక శతాబ్దముతో పోల్చనైనది.

**34.** పవిత్ర ఖురాన్ సూక్తి وَاِنَّ يَوْمًا عِنْدَ رَبِّكَ كَاَلْفِ سَنَةٍ مِّمَّا تَعُدُّوْنَ. విశ్లేషణలో పలు సత్యవంతుల క్రింది వాఖ్యము షియా వారి విశ్వసనీయ పుస్తకము 'ఘాయతుల్ మఖ్సూద్'లో సంపుటి 2, పుట 81 వ్రాసియున్నది.

مراد از ہزار سال انشاء اللہ تعالیٰ قوّت سلطان شریعت است۔
تا تمام شُدن ہزار آنگاہ شروع می کُند در اضمحلال تا آنکہ میگردد دین
غریب۔ چنانچہ در ابتداء بود وے باشد۔ اوّل ایں اضمحلال از
گذشتن سی سال از قرنِ یاز دہم ودراں وقت مترتب است
خروج مہدی علیہ السلام

అనువాదం: ఒక వెయ్యి అనగా శాసనపు విజయ శక్తి. ఒక వెయ్యి సంవత్సరములు గడిచిన తర్వాత ఇస్లాం క్షీణించును. తుదకు చాలా శక్తిహీనమై అంతమగుటకు చేరువగును. ఈ క్షీణత 11వ శతాబ్దములోని 30 సం॥లు గడిచిన తర్వాత మొదలగును. ఆ సమయము నుండి మహ్దీ అవతరణకు నిరీక్షణ ప్రారంభమగును.

## ఈ- పలు ముస్లిమేతర ప్రముఖుల అంచనాలు, విశ్వాసములు, వ్యాఖ్యానములు

అంతిమ కాలములో ఒక వాగ్దత్త అవతరణ గురించి ప్రపంచములోని సర్వమతాలలో భవిష్యవాణి గలదు. తమ తమ ఆచరణీయ ప్రవక్త, మార్గదర్శి 'ద్వితీయ అవతరణ' రూపంలో అతడు ప్రభవించునని చాలా మతస్థుల విశ్వాసము. ఆ వాగ్దత్త (ఛాయ రూపంలో మసీహ్, క్రిష్ణ మొ॥) హిజ్రి 14వ శతాబ్దములో ప్రకటితమగునని ఆయా మతస్తులు అభిప్రాయపడుతున్నారు.

**1.** అంతిమ కాలము గురించి **దానియేల్ ప్రవక్త** తెలిపిన ఒక సత్య స్వప్నము పాత నిబంధనలోని దానియేల్ అను పుస్తకములో ప్రస్తావించబడినది. అల్లాహ్ తాలా అందులో అనేక విషయాలు తెలిపినాడు. అందులో ఇట్లు వ్రాయనైనది. "ఒక వెయ్యి రెండు వందల తొంబై (1290) రోజులగును. నిరీక్షించు వ్యక్తి కి అభినందనలు. ఒక వెయ్యి మూడు వందల ముప్పై రోజుల వరకు (1335) అతడు వచ్చును". (దానియేల్ 12/9–12)

**2.** **ప్రఖ్యాత క్రైస్తవ విద్యావేత్త జె.బి. డంబెల్** తన పుస్తకము THE APPOINTED TIME ప్రచురణ లండన్ 1896 పుట 16లో ఇట్లు

వ్యాఖ్యానించారు.

"THE NEW ERA ALL THE NINE METHODS IN BOTH DIAGRAMS IS 5896 1/2 OUR 1898 1/4."

అనగా సర్వ గ్రంథములు, సిద్ధాంతముల ప్రకారము నూతన కాలము (మసీహ్ అవతరణ) ఆదమ్ తర్వాత 5896 1/2 సం॥లకు వచ్చును. అనగా మన క్యాలండర్ క్రీ.శ. 1898 1/2 అగును.

**3.** క్రైస్తవుల పరిశోధకుల ఒక బోర్డు అనేక గ్రంథములు, భవిష్యవాణీల గూర్చి పరిశీలన చేసిన తర్వాత 1884 లో 'మిల్లేనల్ దాన్' అను ఒక పుస్తకము ప్రచురించెను. అందులో దీర్ఘ పరిశీలన తర్వాత వాగ్దత్త మసీహ్ 1873 లో ప్రకటితమగునని నిర్ణయించబడెను. అతడు 1914 వరకు తన అనుచరులను సమావేశపర్చును.

**4.** మరో క్రైస్తవ విద్యావేత్త ఇట్లు వ్యాఖ్యానించారు. "సమాజము సంపూర్ణ మానవుల ద్వారానే ప్రగతి శిఖరముకు చేరును........ మనకు ఉపాధ్యాయుడు, ప్రవక్త కూడ కావలెను.....అంతే కాదు మన అవసరమును ఒక మసీహ్ మాత్రమే తీర్చగలడు". (ఇక్బాల్ నామ, రచన షేఖ్ అతావుల్లాహ్ ఎం.ఏ, ఆర్థిక శాస్త్ర శాఖ, అలీగఢ్, పేజి 462,463)

**5.** సిక్కుల సోదరులు తమ మత స్థాపకులుగా భావించుచున్న బాబా గురు నానక్ (రహ్మ) గారి ఉపదేశము మరల ఇచట ప్రస్తావించుచున్నాము.

''آون اُٹھتر ے جان ستانویں ہور بھی اُٹھسی مرد کا چیلا''

(గ్రంథ్ సాహబ్, తంగ్ ముహల్లహ్:137)

అనగా సంపూర్ణ పురుషుడు ('తాహా' బిరుదు పొందిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఒక సమర్థుడైన శిష్యుడు కీ.శ. 1878

నుండి 1897 లేదా 1821 నుండి 1840 మధ్య కాలములో అవతరించును.

**6.** ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం హిజ్రి 14వ శతాబ్దపు ఆరంభములో అవతరించెదరని ముస్లిముల నమ్మకము. ఇదే విషయాన్ని స్వామి భోలానాథ్ గారు తమ వాగ్దత్త మహ్దీ రూపంలోనే అవతరించెదరని అంగీకరించుతూ ఇట్లు వ్యాఖ్యానించారు.

"పూర్వ బ్రహ్మ కల్కి అవతారుడు మరల అవతరించునని హిందువుల అభిప్రాయము. ఇమామ్ మహ్దీ ప్రభవించెదరని ముస్లిములు విశ్వసించుచున్నారు. కల్కి అవతారుడు వచ్చునని సిక్కుల నమ్మకం కూడ. హజ్రత్ ఈసా ఈశ్వరుని రూపంలో వచ్చెదరని క్రైస్తవులు భావిస్తున్నారు. వీరందరు విడి విడిగా ప్రత్యక్ష్యమగుదురా ? లేక ఒక్కరి రూపంలో అందరు వచ్చెదరా ? అను విషయము తెలుసుకొనుట ఇప్పుడు ఆవశ్యమైనది. దీనికి సమాధానమేమనగా వారందరు ఒక్కని రూపంలో ప్రకటితమగుదురు. హిందువులు, ముస్లిములు, సిక్కులు, క్రైస్తవులు తమ తమ దృష్టితో వారిని స్వీకరించెదరు. (రిసాల సత్ యుగ్ సెప్టెంబర్ 1941, పేజి 13)

**7.** జనమ్ సాఖీ లో ఇట్లు భవిష్యవాణి గలదు.

*تاں مرداں نے پُچھیا گُوروجی ! بھگت کبیر جیہا کوئی ہور بھی ہوئیا اے؟ سری گُورونانک جی آکھیا، مردانایاں! ''اِک جٹیٹا ہوسی۔ پر اَساں توں پِچھّے سو برس توں بعد ہوسی۔''*

అనువాదం:ఇందులో ఉపయోగించిన బహువచనం సూచించునదేమనగా గురువులందరి వంద సంవత్సరముల తరువాత ఆ వాగ్దత్త అవతరించును. అంతిమ గురువు గురు గోబింద్ సింగ్ గారు ఔరంగజేబు కాలములో వచ్చిరి. ఆ పై సరిగ్గా 100 సం॥ల తర్వాత

అనగా హిజ్రి 14వ శతాబ్దములో ఇమామ్ మహ్దీ అవతరించుట నిర్ణయించబడెను. (జనం సాఖీ భాయి బాలా వాలి వడి సాఖీ, పుట: 251, ప్రచురణ: ముఫీద్ ఆమ్ ప్రెస్, మున్షీ గులాబ్ సింగ్ అయిన్డ్ సన్స్)

**8.** మసీహ్ అవతరణ సమయము 19వ శతాబ్దము చివరలో లేదా 20వ శతాబ్దము ఆరంభములో సంభవించునను విషయమును తెలుపుచూ క్రైస్తవులలో అనేక పుస్తకములు ముద్రించబడినవి. అనగా హిజ్రి 13వ శతాబ్దము చివరలో లేదా 14వ శతాబ్దము ఆరంభములో. ఇదే శీర్షికతో పుస్తకమంతా ప్రచురితమైన పలు పేరుగాంచిన పుస్తకములు, వార్తా పత్రికలు ఇట్లు గలవు.

1. హిజ్ గ్లోరియస్ అపియరింగ్, ప్రచురణ లండన్
2. క్రైస్ట్స్ సెకండ్ కమింగ్, ప్రచురణ లండన్ పేజి 15
3. ది కమింగ్ ఆఫ్ ది లార్డ్, ప్రచురణ లండన్ పేజి 1
4. వార్తా పత్రిక “ఫ్రీ థింకర్” ప్రచురణ లండన్, దివి: 7 అక్టోబర్ 1900.

# రెండవ అధ్యాయము

# ఇమామ్ మహ్ది అలైహిస్సలాం ఆగమన ప్రాంతము

## ఆసియా (తూర్పు) ✪ భారత దేశము

హిజ్రి పదమూడవ శతాబ్దములో ప్రపంచ మతాల ఉపద్రవము భారత దేశములో తారాస్థాయికి చేరుకొనెను. అందుకే మహ్ది అవతరణకు ఈ ప్రాంతమే ఉత్తమమైయుండెను. ఇక్కడ ఇతర మతాలతో పాటు ముస్లిముల వర్గములన్ని యుండెను. భూ, జల భాగములలో నేరములు, కలహాల అలలు ఎగిసిపడుతుండెను. వాటిని అంతమొందించుట మహ్ది కర్తవ్యములలో ఒకటి. అందుకే వ్యాధి సోకిన ప్రాంతములోనే వైద్యుడు అవసరమని అంటారు. అనేక హదీసులు, భవిష్యవాణీలు, శుభవార్తల ప్రకారము ఆసియా లేదా భారత దేశములో మహ్ది అవతరించునని తెలుపనైనది.

**1.** (ముస్లిం సంపుటి 2 కితాబుల్ ఫితన్ బాబ్ జిక్రుద్దజ్జాల్)

قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَبَيْنَمَا كَذٰلِكَ اِذْ بَعَثَ اللّٰهُ الْمَسِيْحَ ابْنَ مَرْيَمَ فَيَنْزِلُ عِنْدَ الْمَنَارَةِ الْبَيْضَآءِ شَرْقِيَّ دَمِشْقَ۔ (مسلم جلد۲ کتاب الفتن باب ذکر الدجال)

అనగా దజ్జాల్ రాక గురించి వివరించుచు మహా ప్రవక్త (స) ఇట్లు ప్రవచించారు. ఇదే క్రమంలో అల్లాహ్ తాలా మసీహ్ ఇబ్నె మర్యమ్‌ను పంపును. దమిష్క్ (నగరము) కు తూర్పున తెల్ల మినార్ వద్ద వారు అవతరించెదరు.

దమిష్క్ నగర కేంద్రములో కాదు దమిష్క్ కు తూర్పున మసీహ్ అవతరించెదరని ఈ హదీసులో సూచించనైనది. అందుకే అవతరణ ప్రాంత విషయంలో భిన్నాభిప్రాయములు గలవు. హదీసులలో మసీహ్ అవతరణ గూర్చి అనేక ప్రాంతాలు ప్రస్తావించబడినట్లు హాఫిజ్ ఇబ్నె కసీర్ వ్యాఖ్యానించారు. *(హాషియా ఇబ్నె మాజ సంపుటి 2 ఫిత్నద్దజ్జాల్ వ ఖురూజె ఈసా అలైహిస్సలాం)*

**2.** (రవాహుల్ బుఖారి ఫీ తారీఖిహి)

عَنْ اَنَسٍ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیْهِ وَسَلَّمَ عَصَابَةٌ تَغْزُوا الْهِنْدَ وَهِیَ تَکُوْنُ مَعَ الْهِنْدِ اِسْمُهٗ اَحْمَدُ۔(رواہ البخاری فی تاریخہٖ)

అనగా హజ్రత్ అనస్ (రజి) ఉల్లేఖనము ప్రకారము భారత దేశములో ఇస్లాం వ్యతిరేకులతో ఒక సమూహము పోటీపడును. ఆ సమూహము అహ్మద్ నామము గల సంస్కర్తతో కలిసి పోరాడునని ప్రవక్త (స) ప్రవచించారు.

**3.** (బహారుల్ అన్వార్ 13/21, అబూ దావూద్ సంపుటి 2 బాబ్ ఖురూజుల్ మహ్దియ్యి, ఇబ్నెమాజ మిస్రి పేజి 519)

قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیْهِ وَسَلَّمَ یَخْرُجُ نَاسٌ مِنَ الْمَشْرِقِ فَیُوْطِنُوْنَ الْمَهْدِیَّ یَعْنِیْ سُلْطَانَهٗ۔(بحارالانوار جلد۱۳ صفحہ۲۱)

అనగా తూర్పు ప్రాంతము నుండి పలువురు వ్యక్తులు తమ చక్రవర్తి అయిన మహ్దీకి దారి చూపుదురు. అనగా అతనిని సమర్థించి, అతనికి సహాయ సహాకారాలు అందింతురు.

**4.** (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ 5/78, నిసాయి 2/52 బాబ్ ఘజ్వతుల్ హింద్)

قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّم عِصَابَتَانِ مِنْ اُمَّتِىْ اَحْرَزَهُمَااللّٰهُ مِنَ النَّارِ عِصَابَةٌ تَغْزُو الْهِنْدَ وَعِصَابَةٌ تَكُوْنُ مَعَ عِيْسَى ابْنِ مَرْيَمَ عَلَيْهِ السَّلَامُ۔(مسنداحمد بن حنبل جلد۵ صفحہ۷۸،نسائی جلد۲ صفحہ۵۲)

అనగా నా సమాజములో రెండు సమూహములు గలవు. అల్లాహ్ తాలా వాటికి అగ్ని నుండి విముక్తి కల్పించెను. వాటిలో ఒకటి భారత దేశములో యుద్ధము చేయును. మరొకటి ఈసా అలైహిస్సలాంకు సహాయము చేయునని ప్రవక్త (స) ఉపదేశించారు.

భారత దేశములోని రెండు సమూహముల ప్రస్తావన ఈ హదీసులో గలదు. భారత దేశములో ప్రప్రథమంగా ప్రవేశించి విజయం సాధించిన ముస్లిముల మొదటి సమూహము ఒకటి కాగా యుద్ధములో పాల్గొనని రెండవ సమూహము మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్ది అలైహిస్సలాం వెంట నుండునని తెలుపనైనది.

**5.** (తఫ్సీర్ సాఫి జేరె ఆయత్ మజ్కూర సూరతుల్ జుమా, తఫ్సీర్ మజ్మవుల్ బయాన్, 3/425, తఫ్సీర్ ఉమ్దతుల్ బయాన్ 2/565)

وَاٰخَرِيْنَ مِنْهُمْ وَفِى الْمَجْمَعِ عَنِ الْبَاقِرِ هُمُ الْاَعَاجِمُ وَمَنْ لَّا يَتَكَلَّمُ بِلُغَةِ الْعَرَبِ۔ قَالَ وَرُوِىَ عَنِى النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّم قَرَأَ هٰذِهِ الْاٰيَاتِ فَقِيْلَ لَهٗ مَنْ هٰؤُلَآءِ فَوَضَعَ يَدَهٗ عَلٰى كَتْفِ سَلْمَانَ وَقَالَ وَكَانَ الْاِيْمَانُ فِى الثُّرَيَّا لَنَا لَهٗ رِجَالٌ مِنْ هٰؤُلَآءِ۔ (تفسیر صافی)

అనగా వఆఖరీన మిన్హుమ్ అను సూక్తి వివరణలో ఇమామ్ బాఖిర్ (రహ్మ) ఇట్లు వ్యాఖ్యానించారు. వారు (తర్వాత వచ్చువారు) అరబ్బులు

కాదు. వారి మాతృభాష అరబి కాదు. ఒక హదీసానుసారము ప్రవక్త (స) ఈ సూక్తి పఠించినప్పుడు వారు ఎవరని అడగగా తమరు (స) సల్మాన్ (ఫార్సి) (రజి) భుజముపై తన హస్తము వాల్చి విశ్వాసము కనుమరుగై ఆకాశానికి చేరినను దానిని ఇతని వంశములోని కొందరు తిరిగి స్థాపించెదరని ప్రవచించారు. ఫారస్ ప్రాంతము తూర్పులోనే వున్నదని గమనించగలరు.

**6.** ఆజాద్ బల్‌గ్రామి రచన "సబ్‌హతుల్ మర్జాన్" లో ఇట్లు వ్యాఖ్యానము గలదు. అల్లామా సుయూతి, ఇబ్నె జరీర్, హాకిమ్, బేఖహీ, ఇబ్నె అసాకిర్ గార్ల సూచన ప్రకారం హజ్రత్ అలి రజియల్లాహు అన్‌హు ఇట్లు ఉపదేశించారు.

"భారత దేశము అన్నిటికంటే పవిత్రమైన, సుగంధం గలది. ఆదమ్ ఇక్కడే కాలుమోపినారు, ఇక్కడి వృక్షములలో స్వర్గ సువాసన ప్రభావము గలదు. భారత దేశము నుండి నాకు దైవ సువాసన వచ్చుచున్నదని హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ప్రవచించారని కూడ వ్రాయనైనది."

(హిందుస్తాన్ కే అహ్ది వుస్తా కి ఏక్ ఝలక్ అజ్ సయ్యద్ సబాహుద్దీన్ అబ్దుర్రహ్మాన్ ఎం.ఏ. మత్బాఅ నద్వతుల్ ముసన్నిఫీన్ ఢిల్లీ 1958)

**7.** ఇమామ్ మహ్ది (అ) దర్శనం, కలయిక పొందినట్లు షియా రచనలలో ప్రకటించుకున్న వారిలో అబూసయీద్ ఖానమ్ హింది గారు ఒక ప్రఖ్యాత వ్యక్తి. వారు దైవస్వప్నములో ఇమామ్ మహ్దిని కలిసిరని. భారత దేశ భాషలో వారు మాట్లాడిరని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని. పూర్తి స్వప్నము ప్రస్తావించిన తర్వాత ఇట్లు వ్రాసినారు.

“كُلُّ ذٰلِکَ بِکَلَامِ الْهِنْدِ” అనగా ఈ సంభాషణ మొత్తం భారతీయ భాషలో జరిగెను.

(సాఫి షరహ్ వుసూలె కాఫి కితాబుల్ హుజ్జహ్,బాబ్ మౌలద్ సాహిబుజ్జమాన్–జుజ్ సువ్వమ్ హిస్స దువ్వమ్ 304)

మహ్ది భారత దేశములో అవతరించునని ఈ దైవ స్వప్నము ద్వారా ఎలాంటి విశ్లేషణ చేయకుండానే స్పష్టమగుచున్నది.

*(ఇమామ్ మహ్ది కా జహూర్ : 363)*

**8.** మహ్ది ‘కాదిఅ’ నగరములో ప్రత్యక్ష్యమగుదురని ఒక హదీసులో గలదు. ”يَخْرُجُ الْمَهْدِىُّ مِنَ الْقَرْيَةِ يُقَالُ لَهَا كَدْعَةٌ“ (جواہرالاسرار:۵۶)

(జవాహిరుల్ అస్రార్)

9. మహ్ది ఖరాసాన్ నుండి అవతరించెదరని ఒక హదీసులో గలదు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, కన్జుల్ అమ్మాల్ సంపుటి 7 పుట 186, హుజజుల్ కిరామహ్:358)

**10.** మహ్ది ఖత్తేన్ నుండి ప్రత్యక్ష్యమగుదురని ఒక హదీసులో గలదు. (కన్జుల్ అమ్మాల్ సంపుటి 7 పుట188) ఖురైషి ముహమ్మద్ అసదుల్లాహ్ కాశ్మీరి గారి పుస్తకము “ఇమామ్ మహ్ది కా జహూర్” లో పైన వ్రాయబడిన మూడు హదీసులు పూర్తి సూచనలతో ప్రస్తావించబడినవి. ఈ మూడింటితో స్పష్టమైన ఒక విషయమేమనగా మహ్ది తూర్పు నుండి ప్రత్యక్ష్యమగుదురు.

**11.** (భుఖారి కితాబుత్తఫ్సిర్ – సూరతుల్ జుమా)

”لَوْكَانَ الْاِيْمَانُ مُعَلَّقًا بِالثُّرَيَّا لَنَا لَهٗ رَجُلٌ اَوْرِجَالٌ مِنْ هٰؤُلَآءِ“ (بخاری کتاب التفسیر۔سورۃ الجمعہ)

అనగా విశ్వాసము కనుమరుగైనప్పుడు దానిని మరల స్థిరపరచు సంస్కర్త

ఫారిస్ వంశములో అవతరించును. ఇందులో కూడ ఫారిస్ ప్రాంతము అనగా తూర్పునే సూచించనైనది.

**12.** (బహారుల్ అన్వార్ 13/23)

عَنْ عَبْدِ اللّٰهِ بْنِ عُمَرَقَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ
يَخْرُجُ الْمَهْدِيُّ مِنْ قَرْيَةٍ يُقَالُ لَهَا كَرْعَةَ (بحارالانوار جلد۱۳صفحہ۲۳)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఉల్లేఖనము ప్రకారము మహ్దీ 'కర్అ' నామము గల నగరములో ప్రకటితమగుదురని హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ప్రవచించారు. ఇందులో ప్రస్తావించిన విధంగా 'కర్అ' కాదు 'కద్అ' కావచ్చును. కద్అ అనగా తూర్పు పంజాబ్‌లో గల ఖాదియాన్ అని స్పష్టమగుచున్నది. దీనిని గతములో "ఇస్లాం పూర్ ఖాజి" అని పిలిచేవారు. ఆ తర్వాత 'కాది' లేదా 'కాదీన్' అను నామముతో ప్రఖ్యాతి గాంచెను. ఈ విధంగా 'కద్అ' అనునది ఖాదియాన్ ను సూచించుచున్నది.

**13.** (తఫ్సీర్ దుర్రె మన్సూర్ 21/242)

ثُمَّ يَجِيْئُى عِيْسَى ابْنُ مَرْيَمَ مِنَ الْمَغْرِبِ وَلَفْظُ الطِّبْرَانِى
مِنَ الْمَشْرِقِ۔ (تفسیر درّ منثور جلد۲۱صفحہ۲۴۲)

ఆ తర్వాత ఈసా ఇబ్నె మర్యమ్ పశ్చిమము నుండి అవతరించెదరు. కాని తిబ్రాని లో "తూర్పు" అను అక్షరములు ప్రస్తావించబడినవి.

**14.** "అవతరించబోవు ఈసా జన్మించారు. వారు ఖాదియాన్‌లో వున్నారు" అని జమాల్‌పూర్‌కు చెందిన ప్రఖ్యాత సూఫి, నిమగ్నులు, దైవభీతిగల హజ్రత్ గులాబ్ షాహ్ గారు 1278 హిజ్రిలో వ్యాఖ్యానించారు. (నిషానె ఆస్మాని: పేజి 21)

**15.** "ఆకాశము నుండి ఖాదియాన్‌లో ఒక కాంతి ప్రత్యక్ష్యమైనది. కాని నా సంతానము దానిని పొందుటలో విఫలమైనది" అని హాఫిజ్ ముహమ్మద్ యూసుఫ్ జిలాదార్ నహెర్ అనేక సార్లు పెద్ద పెద్ద సమావేశములలో ప్రస్తావించారు. (తుహ్ఫా గోల్డవియా : 13)

**16.** హజ్రత్ మౌలానా రూమి రహ్మతుల్లాహ్ అలైహి తన ఒక పద్యములో ఇట్లు వ్యాఖ్యానించారు.

گُفت دانائے برائے داستاں　　　که درختے ہست در ہندوستاں

భారత దేశములో ఒక వృక్షము గలదు. దానిని రుచి చూసిన వ్యక్తి వృద్ధాప్యము దరిచేరదు, మరణం పొందదని ఒక వివేకవంతుడు సామెతగా రాజా గారికి చెప్పెను. ఈ విషయము వినిన రాజాగారు ఆ వృక్షమును పొందుటకు ఉత్సాహపడెను. రాజాగారికి ఒక ఋషి కలిసెను. వృక్షమనగా జీవితమును సఫలం చేయు ఒక గొప్ప, విశాల జలము లాంటి విద్య అని వివరించెను. నీవు దాని భావమును గాక వస్తువును కోరుకుంటున్నావని హితబోధ చేసెను. అది ఒక సందర్భమున వృక్షమనబడును, మరోసారి సూర్యుడు, సముద్రం, మేఘం అని కూడ సంబోధించబడును.

صد ہزاراں نام وآں یک آدمی　　　صاحبِ ہر وصفش از وصفے عمی

అనగా అతడు ఒక్కడే కాని బాధ్యతలను బట్టి అతనికి లక్షల పేర్లు గలవు. అతని ఇతర లక్షణములను వివరించి ముగింపులో ఇట్లు తెలిపెను.

گُفت خُود خالی نبود است اُمّتے　　　از خلیفۂ حق وصاحبِ ہمّتے

అల్లాహ్ తాలా ఉత్తరాధికారి, సంకల్పము గల దైవ పురుషునితో లబ్ధి పొందని జాతి ఏ ఒక్కటి లేదు.

(మస్నవి మౌలానా రూమ్ రహ్మ, దఫ్తర్ దువ్వమ్ పేజి 181,182)

వాస్తవమేమనగా ఇమామ్ మహ్ది గారినుద్దేశించే ఈ వృక్ష ప్రస్తావన సాగెను. దావూద్ లక్షణములతో నిండిన ఫలములు గల వృక్షమునని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటించిరి.

ایک شجر ہوں جس کو داؤدی صفت کے پھل لگے

విధులు, బాధ్యతల పరంగా తనకు లభించిన అనేక నామములను సూచిస్తూ వారిట్లు ఉపదేశించారు.

میں کبھی آدم کبھی موسیٰ کبھی یعقوب ہوں    نیز ابراہیم ہوں نسلیں ہیں میری بے شُمار

**17.** పేరుగాంచిన సత్పురుషులు హజ్రత్ సాహెబ్ కోర్‌వాలె హిజ్రి సం॥ 294లో పరమపదించారు. వారు ఒక రోజు ఇట్లు ఉపదేశించారు. "అంతిమ కాలములో అవతరించబోవు మహ్ది జన్మించారు. కాని ఇంకా ప్రత్యక్ష్యము కాలేదు. వారి నామమేమి అని అనుచరులు ప్రశ్నించగా నేను పేరు చెప్పను కాని అతని మాతృ భాష పంజాబి అని మాత్రం చెప్పగలనని అన్నారు." హజ్రత్ సాహెబ్ కోర్‌వాలె గారి స్వచ్ఛమైన, విశ్వసనీయ అనుచరులు ఈ విషయాన్ని తెలిపినారు.

*(వివరాలకు తుహ్ఫా గోల్డవియా పేజి 34-38 సందర్శించగలరు)*

**18.** హజ్రత్ అలి రజియల్లాహు అన్హు ఉల్లేఖనము. వారిట్లు ఉపదేశించారు.

رَجُلٌ مِنْ اٰلِ مُحَمَّدٍ ؐ يَظْهَرُ بِالْمَشْرِقِ وَتُوْجَدُ رِيْحُهَا بِالْمَغْرِبِ
كَالْمِسْكِ يَسِيْرُ الرُّعْبُ اَمَا مَهَا بِشَهْرٍ۔ (بحارالانوار جلد ۱۳ صفحہ ۱۷۳)

"ముహమ్మద్ (స) వంశములో ఒక సత్పురుషుడు తూర్పు నుండి ప్రత్యక్ష్యమగును. అతని సువాసన కస్తూరి వలె పశ్చిమమును ఆవహించును.

అతని గౌరవము ఒక నెల ప్రయాణ దూరము వరకు ప్రభావితమగును".
(బహారుల్ అన్వార్ 13/173)

## పలువురు ముస్లిమేతరుల అభిప్రాయములు

**1.** ప్రాచీన కాలము నుండి పాత నిబంధనలో వాగ్దత్త తూర్పు నుండి ప్రత్యక్షమగునని ఒక భవిష్యవాణి గలదు.

اُنْصُتِیْ اِلَیَّ اَیَّتُهَا الْجَزَائِرُ وَلْتُجَدِّدِ الْقَبَائِلُ قُوَّةً لِیَقْتَرِبُوْا ثُمَّ یَتَکَلَّمُوْالِنَتَقَدَّمَ مَعًا اِلَی الْمُحَاکَمَةِ مَنْ اَنَضَّ مِنَ الْمَشْرِقِ الَّذِیْ یُلَاقِیْهِ النَّصْرُ عِنْدَ رِجْلَیْهِ ۔(عربی بائیبل یسعیاہ نبی کی کتاب ۱۔۴۱/۲ مطبوعہ ۱۸۷۱ء آکسفورڈ)

అనగా "ఓ ద్వీపపు వాసులారా ! నిశ్శబ్దం పాటించుము ! సమాజములు నూతనోత్తేజం పొందవలయును. సమీపమునకు విచ్చేసి విన్నవించుకొనవలెను. రండి ! మనము కలిసి, మెలిసి న్యాయ స్థానము దరి చేరుదాం. అతనిని తూర్పు నుండి ఎవరు పంపినారు. సహాయము ఎల్లప్పుడు అతనికి పాదాభివందనం చేయును." (అరబి బైబిల్ యసాయా నబి కి కితాబ్ 41/1,2, ప్రచురణ 1871, ఆక్స్‌ఫర్డ్)

**2.** ఇంజీల్ లో భవిష్యవాణి ఇట్లు గలదు.

"మెరుపు తూర్పున పుట్టి పడమటి వరకు కనిపించునట్లు ఇబ్నె ఆదమ్ ఆగమనము కూడ జరుగును".

(మత్తయి అధ్యాయము 24, సూక్తి 27)

ఇమామ్ మహ్దీ రూపంలో అవతరించబోవు మసీహ్ ద్వితీయ ఆగమనమును గూర్చి ఇందులో ప్రస్తావన గలదు. ఇందులో తూర్పు నుండి వారు ప్రత్యక్షమగుదురని స్పష్టంగా వివరించనైనది.

**3.** సిక్కు ధర్మము స్థాపకులు హజ్రత్ బాబా గురు నానక్ రహ్మతుల్లాహి అలైహి ఇట్లు ఉపదేశించారు.

*''تاں مرداں نے پُچھیا گُوروجی ! بھگت کبیر جیہا کوئی ہور بھی ہوئیا اے ؟ سری گُورونانک جی آکھیا مردانایاں ! اِک جٹیٹا ہوسی۔ پر اَساں توں پچھے سو برس توں بعد ہوسی۔ پھر مردانے پُچّھیا، جی! کیہڑی تھائیں اَتے مُلک وِچ ہوسی ؟ تاں گُوروجی نے کہیا، مردانایاں! وٹالے دے پرگنے وِچ ہوسی۔''*

“గురువు గారు ! జగత్ గురువు ఇంకెవరైనా అవతరించుదురా ? అని ఒక అనుచరుడు సందేహము కోరగా, ఓ పురుషుడా ! ఒక మహాత్ముడు అవతరించును. కాని మన తర్వాత 100 సం॥లు గడిచినప్పుడు ప్రభవించును. అతడు మన దేశములోనేనా ? లేక ఇతర వేరే ప్రాంతంలో ప్రభవించునా అని ఆ అనుచరుడు మరల సందేహం అడిగెను. వటాలె పర్గనే సమీపమున అవతరించునని గురువు గారు తెలిపినారు”.
*(జనమ్ సాఖి భాయిబాలా వాలి వడీ సాఖి : 251, ముద్రణాలయం: ముఫీద్ ఆమ్ ప్రెస్ మున్షి గులాబ్ సింగ్ & సన్స్)*

తహశీలు బటాలా, జిల్లా గుర్దాస్‌పూర్ అనగా తూర్పు పంజాబ్‌లో వాగ్దత్త అవతరించునట్లు వివరించనైనది.

# మూడవ అధ్యాయము

# ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ చిహ్నములు

హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా, అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప కరుణతో వివిధ లక్షణములు, సంకేతములు అవతరించబోవు తన మహ్దీ గూర్చి తెలిపారు. ఒక నిజమైన సత్యాన్వేషకుడు వీటిని పరిశీలించినచో సులభంగా యదార్థమును తెలుసుకొనవచ్చును. మెరుపు వలె ప్రకాశిస్తున్న ఒక స్పష్టమైన, ప్రముఖ సంకేతము సూర్య, చంద్ర గ్రహణములు నిర్ణీత సమయములో సంభవించుట.

## సూర్య, చంద్ర గ్రహణముల ప్రస్తావన

మహా ప్రవక్త (స) ఇట్లు ప్రవచించారు.

”اِنّ لِمَهْدِيْنَا اٰيَتَيْنِ لَمْ تَكُوْنَا مُنْذُ خَلْقِ السّمٰوٰتِ وَالْاَرْضِ يَنْكَسِفُ الْقَمَرُ لِاَوّلِ لَيْلَةٍ مِّنْ رّمَضَانَ وَتَنْكَسِفُ الشّمْسُ فِى النِّصْفِ مِنْهُ۔“

అనగా భూమ్యాకాశములు సృష్టించినప్పటి నుండి ఎవరి కొరకు ప్రత్యక్షము కాని రెండు చిహ్నములు మా మహ్దీకి సత్య నిదర్శనముగా నిలుచును. అనగా రమజాన్ మాసములో చంద్రునికి (చంద్ర గ్రహణ రాత్రులలోని) మొదటి రాత్రి, సూర్యుని (సూర్య గ్రహణ తేదీలలోని) మధ్య తేదీన గ్రహణము సంభవించును.

ఈ చిహ్నము ప్రకారము చంద్రునికి మొదటి రాత్రి, సూర్యునికి

మధ్య తేదీన గ్రహణము ఏర్పడునను పలువురి వాదన వాస్తవరహితం. ఎందుకనగా హదీసులలో 'ఖమర్' కు చంద్ర గ్రహణము ఏర్పడునని ప్రస్తావన గలదు. మొదటి రాత్రి చంద్రున్ని నిఘంటువు ఆధారంగా 'ఖమర్' కాదు 'హిలాల్' అందురు. అసలు విషయమేమనగా దైవ సిద్ధాంతంలో చంద్రునికి, సూర్యునికి వేరు వేరు రాత్రులు, దినములు విధింపబడినవి. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ నవాబ్ సిద్ధీఖ్ హసన్ గారు ఇట్లు వ్యాఖ్యానించారు.

"నక్షత్ర శాస్త్రజ్ఞుల పరిశోధన ప్రకారము భూమి సూర్యుని ముందు వచ్చిన 13,14,15 రాత్రులలో మాత్రమే చంద్ర గ్రహణము సంభవించును. అటులనే నిర్ణీత తేదీలు 27,28,29 తేదీలలో మాత్రమే సూర్య గ్రహణము సంభవించును". (హుజజుల్ కిరామహ్:344)

**పూర్తయిన సంకేతము**

"ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం సత్యమునకు సాక్ష్యమైన ఈ అఖండ చిహ్నము 1894 లో అనగా హిజ్రి 1311 లో పవిత్ర రమజాన్ మాసములో నిర్ణీత తేదీలలో అనగా 13వ తేదీన (చంద్ర గ్రహణం), 28వ తేదీన (సూర్య గ్రహణం) సంభవించెను". (పత్రిక ఆజాద్: 4.మే.1894), (సివిల్ ఏండ్ మిల్‌గ్రీ గజెట్ 6 ఏప్రిల్ 1894)

ఈ అద్భుత సంకేతము ప్రత్యక్షమైన సమయమున మసీహ్, మహ్దీగా ప్రకటించిన వ్యక్తి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం మాత్రమే యుండిరి. వాది లేనిదే సాక్ష్యములు ప్రత్యక్షమగుట మహా ప్రవక్త (స) భవిష్యానుసారము అసంభవం. ఈ సంకేతము వెలువడిన సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు వ్యాఖ్యానించారు.

"అల్లాహ్ తాలా వాగ్దత్త మహ్ది కొరకు అతని కాలములో నిర్ణీత రాత్రులలోని మొదటి రాత్రి చంద్ర గ్రహణం ఏర్పడుట, నిర్ణీత తేదీలలో మధ్య తేదీన సూర్య గ్రహణం సంభవించుట ఒక సంకేతముగా విధించెను. ఈ చంద్ర, సూర్య గ్రహణములు రెండును రమజాన్ మాసములోనే జరుగును. ..... ఒక సంకేతముగా నా కాలములో, నా కొరకు మాత్రమే సంభవించినవి. ఒక వ్యక్తి తాను మసీహ్, మహ్దిగా ప్రకటన చేసిన తర్వాత అతని కాలములో రమజాన్ మాసములో నిర్ణీత తేదీలలో చంద్ర, సూర్య గ్రహణం సంభవించగా ఈ చంద్ర, సూర్య గ్రహణములను తన సత్యమునకు సంకేతముగా నేను తప్ప ఏ ఒక్కరు ప్రకటించుకొనలేదు".

(చశ్మ మారిఫత్ : 314, సూచన)

తమరు తమ పద్య భాగములో ఇట్లు ప్రకటించుకొనిరి.

آسماں میرے لئے تُونے بنایااِک گواہ　　چاند اور سورج ہوئے میرے لئے تاریک وتار
یاروجومرد آنے کو تھا وہ تو آچکا　　یہ راز تُم کو شمس و قمر بھی بتا چُکا

హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం సత్యమునకు ఈ సంకేతము, లక్షణము ఒక అద్భుత ఆకాశ నిదర్శనముగా నిలిచెను. 12, 13 శతాబ్దములలో ఈ సమాజపు విద్యావంతులు ఈ సంకేతమును ప్రస్తావించుతూ వచ్చినారు. అంతిమంగా అల్లాహ్ తాలా అభీష్టం మేరకు హజ్రత్ మహ్ది అలైహిస్సలాం ముందస్తుగా ప్రకటించారు. మానవ శక్తికందని ఈ స్పష్టమైన సంకేతము దైవ నిర్ణయం తో 1311 హిజ్రి అనగా 1894లో సంభవించెను. ఈ చిహ్నము ప్రాధాన్యత దృష్ట్యా మరికొన్ని పుస్తకముల సూచనలను క్రింద పొందుపర్చుచున్నాము. వీటిలో ఈ సంకేతము వైభవాన్ని విస్తృతంగా ప్రస్తావించారు.

1. అల్‌ఫతావల్‌హదీసియ్యహ్ : రచన అల్లామా షేఖ్ అహ్మద్ షహాబుద్దీన్ అహ్మద్ హిజ్రుల్ హైసమీ, ముద్రణ ఈజిప్ట్ పేజి 21.

2. హుజజుల్‌కిరామహ్ ఫీ ఆసారిల్‌ఖియామహ్ : రచన నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ సాహిబ్, భూపాల్ పాలకులు, ముద్రణ 1291 హిజ్రి పేజి 344.

3. అఖాయిదె ఇస్లాం : రచన మౌలానా అబ్దుల్ హఖ్ సాహిబ్ ముహద్దిస్ ఢిల్లీ (రహ్మ), ముద్రణ1292 హిజ్రి, పేజి 182,183.

4. ఆఖ్రి గత్ : రచన మౌల్వీ ముహమ్మద్ రమజాన్ సాహెబ్ హన్ఫి, ముద్రణ ముజ్తబాయి 1278 హిజ్రి.

5. ఇహ్వాలుల్ ఆఖిరహ్ : రచన హాఫిజ్ ముహమ్మద్ సాహెబ్ లఖూఖె, ముద్రణ 1205 హిజ్రి పేజి 32.

6. ఇఖ్తిరాబుస్సాఅహ్ : రచన అబుల్ ఖైర్ నవాబ్ నూరుల్ హసన్ ఖాన్ సాహెబ్, ముద్రణ 1301 హిజ్రి పేజి 106, 107

7. ఖియామత్ నామా ఫార్సి : (అలామాతె ఖియామతె ఉర్దు) రచన షాహ్ రఫీవుద్దీన్‌సాహెబ్ ఢిల్లీ

8. ఇక్మాలుద్దీన్ : పేజి 368

9. మక్తూబాత్ ఇమామ్ రబ్బాని ముజద్దిద్ అల్ఫె సానీ (రహ్మ) : సంపుటి 2 పుట 132

10. బహారుల్ అన్వార్ : సంపుటి 13 పుట 58

11. ఖసీదహ్ జహూరె మహ్దీ : రచన మౌల్వి ఫిరోజుద్దీన్ సాహెబ్ లాహోరి పేజి 41

12. హిక్మతె బాలిఘహ్ : రచన మౌల్వి అబుల్ జమాల్ అహ్మద్

ముకర్రమ్ సాహెబ్

అబ్బాసీ రుకున్ మజ్లిస్ ఇషాఅతుల్ ఉలూమ్ హైద్రాబాద్ దక్కన్, ముద్రణ దారుల్ మఆరిఫ్ పేజి 409

❖ ❖ ❖ ❖ ❖

ఇమామ్ మహ్దీ సత్యమునకు మానవ శక్తికతీతమైన సూర్య, చంద్ర గ్రహణం ఒక స్పష్టమైన సంకేతము. అల్లాహ్ తాలా నిర్ణయము, వివేకముతో మాత్రమే అది ప్రత్యక్షమయ్యేను. దైవభీతి గల విద్యావంతులు, హదీస్ విశ్లేషకులు దీనిని ప్రస్తావించుతూ వచ్చారు. తుదకు హజ్రత్ మసీహ్ మౌవూద్, ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం సత్యమునకు సాక్ష్యముగా అల్లాహ్ తాలా పూర్తి చేసి చూపెను. హుజూర్ ఇట్లు పిలుపునిచ్చారు.

اِسْمَعُوْا صَوْتَ السَّمآءِ جَآءَ الْمَسِیْح جَآءَ الْمَسِیْح

نیز بشنو از زمیں آمد امامِ کامگار

అనగా మసీహ్, ఇమామ్ అవతరించెనను భూమ్యాకాశపు పిలుపును వినుము.

**ముజద్దిదీన్ (సంస్కర్తల) అవతరణ గూర్చి హదీస్**

సూర్య, చంద్ర గ్రహణం మాదిరిగా ప్రవక్త (స) మరొక విషయము తెలిపినదేమనగా ప్రతి శతాబ్దములో ఒక సంస్కర్త వచ్చును. పదమూడు శతాబ్దాల పాటు (ముజద్దిదీన్) సంస్కర్తలు వచ్చినారు. పదునాల్గవ శతాబ్దములో వచ్చే సంస్కర్తయే ఇమామ్ మహ్దీ అలైహిస్సలాంగా అవతరించెదరని ఇస్లాం సమాజ విద్యావంతులు నమ్మకముతో ప్రకటించినారు. హదీస్ ఇట్లు గలదు.

عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ، قَالَ رَسُوْلُ اللّٰهِ صَلّٰی اللّٰهُ عَلَیْهِ وَسَلَّمَ
اِنَّ اللّٰهَ یَبْعَثُ لِهٰذِهِ الْاُمَّةِ عَلٰی رَأْسِ کُلِّ مِأَةِ سَنَةٍ مَنْ یُّجَدِّدُ لَهَا دِیْنَهَا۔

అనగా హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కథనం మేరకు హజ్రత్ ముహమ్మద్ (స) ఇట్లు ప్రవచించారు. "అల్లాహ్ తాలా ప్రతి శతాబ్దము ఆరంభములో ఈ సమాజ (అభ్యున్నతికై) సంస్కర్తలను పంపును".(అబూదావూద్ 2/212 కితాబుల్ మలాహిమ్ బాబ్ మా యజ్కురు ఫీ ఖర్ని మిఅత్, ముద్రణ నవల్ కిశోర్, మిష్కాత్ పేజి 14)

ఈ హదీస్‌ను విద్యావంతులందరు ఏకగ్రీవంగా ఒప్పుకున్నారు. జరిగిన సంఘటనలు దీనిని ధృవీకరించాయి. ఎందుకనగా ప్రతి శతాబ్దము ఆరంభములో ఒక సంస్కర్త విధిగా అవతరించెను. ప్రఖ్యాత పుస్తకము హుజజుల్ కిరామహ్ పేజి 135 నుండి 139 లో పదమూడు శతాబ్దముల సంస్కర్తల పట్టిక ప్రచురించబడినది. ఆ పట్టిక ఇట్లు గలదు.

1. హిజ్రి ప్రథమ శతాబ్దపు సంస్కర్త
   హజ్రత్ ఉమర్ బిన్ అబూ అబ్దుల్ అజీజ్ (రహ్మ)
2. హిజ్రి ద్వితీయ శతాబ్దపు సంస్కర్త
   హజ్రత్ ఇమామ్ శాఫయి (రహ్మ),
   హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ)
3. హిజ్రి తృతీయ శతాబ్దపు సంస్కర్త
   హజ్రత్ అబూషరహ్ (రహ్మ),
   హజ్రత్ అబుల్ హసన్ అష్అరి (రహ్మ)
4. హిజ్రి చతుర్థ శతాబ్దపు సంస్కర్త
   హజ్రత్ అబూ ఉబైదుల్లాహ్ నేశాపూరి (రహ్మ),

హజ్రత్ ఖాజీ అబూబకర్ బాఖల్లని (రహ్మా)

5. హిజ్రి పంచ శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ ఇమామ్ ఘజాలీ (రహ్మా)

6. హిజ్రి శషమి శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలాని (రహ్మా)

7. హిజ్రి సప్త శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ ఇమామ్ ఇబ్నె తైమహ్ (రహ్మా),

హజ్రత్ ఖ్వాజా ముయీనుద్దీన్ చిష్తి అజ్మీరి (రహ్మా)

8. హిజ్రి అష్ట శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ హాఫిజ్ ఇబ్నె హజర్ అస్ఖలానీ (రహ్మా),

హజ్రత్ సాలిహ్ బిన్ ఉమర్ (రహ్మా)

9. హిజ్రి నవమి శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ అల్లామా జలాలుద్దీన్ సుయూతీ (రహ్మా)

10. హిజ్రి దశమి శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ ఇమామ్ ముహమ్మద్ తాహిర్ గుజ్రాతి (రహ్మా)

11. హిజ్రి ఏకాదశ శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ ఇమామ్ రబ్బాని ముజద్దిద్ అల్ఫెసాని (రహ్మా)

12. హిజ్రి ద్వాదశ శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ ముహద్దిస్ ఢిల్లీ (రహ్మా)

13. హిజ్రి త్రాదశ శతాబ్దపు సంస్కర్త

హజ్రత్ సయ్యద్ అహ్మద్ బరేల్వీ (రహ్మా)

❖ ❖ ❖ ❖ ❖

పదమూడు శతాబ్దముల సంస్కర్తల నామములు ప్రస్తావించిన తర్వాత వారిట్లు వ్రాసినారు.

”برسرِ مائتہ چہار دہم کہ دہ سال آنرا باقی است۔ اگر ظہورِ مہدی علیہ السلام ونزولِ عیسیٰؑ صورت گرفت پس ایشاں مُجدّد ومجتہد باشند۔“ (تصنفیف حُجج الکرامہ ۱۲۹۱ھ ہجری)

(హుజజుల్ కిరామ ముద్రణ 1291 హిజ్రి)

అనగా 14వ శతాబ్దము ప్రారంభమగుటకు ఇంకా 10 సంవత్సరములు గలవు. కావున ఈ కాలములో మహ్దీ, ఈసా ప్రభవించినచో వారే 14వ శతాబ్దముకు సంస్కర్త, సవరణకర్తగా అవతరింతురు.

అటులనే “అన్జుమన్ తాయీదె ఇస్లాం” పత్రిక ఏప్రిల్ 1920వ సంచికలో ఇట్లు వ్రాసిరి.

“మర్యమ్, మరియమ్మ తనయుడు ఒక శతాబ్దము ఆరంభములో అవతరించెదరు, వారే 14వ శతాబ్దముకు సంస్కర్తగా వ్యవహరించెదరని హదీసులలో ప్రస్తావించబడినది”.

❖ ఫిరంగి వీధి నివాసులైన కీర్తి శేషులు అల్లామా అబ్దుల్ హై గారు తన పుస్తకము “మజ్మూఅతుల్ ఫతావా సంపుటి 4 పేజి 67 లో 13 శతాబ్దముల సంస్కర్తల పేర్లు ప్రస్తావించారు. (నూరుల్ అయినైన్ అలా తఫ్సీరిల్ జలాలీన్. రచన ఖాజి ముజీబుర్రహ్మాన్ అల్అజ్హరి)

## 14వ శతాబ్దపు ముగింపు ఈ కాలపు సంస్కర్త ప్రకటన

హిజ్రి పదునాల్గవ శతాబ్దము ముగిసెను. ఈ శతాబ్దపు సంస్కర్త (ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం) శతాబ్దపు ఆరంభములో అవతరించవలసియుండెను. మహా ప్రవక్త (స) భవిష్యవాణి పూర్తి కాకపోవడం అసంభవం. కావున ఈ కాలపు సంస్కర్త హజ్రత్ ఇమామ్

మహ్దీ అలైహిస్సలాం తప్పక అవతరించియుంటారు. కాని పలువురు గుర్తించ లేక, తెలియనందున, అన్వేషించక, ఆలోచించక లేదా ప్రార్థనలు చేయనందున వారిని విశ్వసించి, వారికి ప్రవక్త (స) సలాం అందించుటలో విఫలమైయుంటారు.

ఈ కాలపు సంస్కర్త అయిన ఆ వాగ్దత్త ఇమామ్ మహ్దీ (అ) నిర్ణీత సమయమున ప్రభవించారని మేము హృదయపూర్వకంగా సంపూర్ణ విశ్వాసముతో తెలుపుచున్నాము. వారు పదే పదే ఇట్లు ప్రకటించారు.

1. "పదమూడవ శతాబ్దము ముగిసి పదునాల్గవ శతాబ్దము ప్రారంభమైన వెంటనే నీవు ఈ శతాబ్దమునకు సంస్కర్తవని అల్లాహ్ తాలా సువార్తవాణి ద్వారా నాకు తెలిపెను". (కితాబుల్ బరియ్యహ్: 168, సూచన).

(ఆ) "ఈ సంస్థ దైవాదేశానుసారము కానిచో శతాబ్దపు ఆరంభములో ఎందుకు దీనికి శంకుస్థాపన జరిగెను. మరో విషయమేమనగా ఫలానా వ్యక్తి సత్యవంతుడు నీవు అసత్యుడవని ఎవరు నిరూపించలేక పోయిరి".

(జమీమ అర్బయీన్ : 3,4 పుట: 2)

(ఇ) "వీరు అల్లాహ్, అతని ప్రవక్త (స) ఉపదేశములను ఏ మాత్రం గౌరవించనందున వీరి పట్ల నేను విచారము వ్యక్తము చేయుచున్నాను. ఈ శతాబ్దములోని 17 సం॥లు కూడ గడిచినవి కాని వారి సంస్కర్త ఎక్కడో ఒక గుహలో తలదాచుకున్నాడు".(అర్బయీన్:3పుట: 13)

❖ 14వ శతాబ్దములోని 17 సంవత్సరములు గడిచిన తర్వాత హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం ఈ ప్రకటన చేశారు. కాని ఇప్పుడు 14వ శతాబ్దము ముగిసి 15వ శతాబ్దములోని 37 సం॥లు కూడ ముగిసిపోయినవి. !!!

# ఇమామ్ మహ్ది (అ) అవతరణ కాలమునకు ఇతర సంకేతములు

అంతిమ కాలము, ఇమామ్ మహ్ది అలైహిస్సలాం గూర్చి పవిత్ర ఖురాన్, హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించిన సంకేతములన్నియు కార్యరూపం దాల్చినవి. వాటి ప్రస్తావన ఇచట తప్పక లాభదాయకమగును. ఎందుకనగా అందులోని ఒక్కొక్క విషయము ఒక గొప్ప సాక్ష్యముగా స్థానం పొందెను.

1. ఒంటెలు నిరుపయోగమైనవి.
2. నదులు త్రవ్వబడినవి.
3. పర్వతములు ముక్కలు ముక్కలు చేయబడినవి.
4. విమానము, రైలు, వాహనములు మొ॥ ఇతర నూతన ప్రయాణ సాధనాలు వచ్చినవి.
5. ప్లేగు మహమ్మారి వ్యాధి వ్యాపించెను.
6. భూకంపములు సంభవించినవి.
7. కరువులు భీభత్సం సృష్టించెను.
8. యుద్ధములు జరిగినవి.
9. అసత్యము సర్వసాధారణమయ్యెను.
10. తోక చుక్కను ప్రజలు దర్శించిరి.
11. దుష్ప్రవర్తనలు తారాస్థాయికి చేరెను.
12. ఖనిజముతో నడిచే ఓడలు వచ్చెను.
13. ముద్రణాలయములు అధికమైనవి.

14. మిడతలు సంక్షోభం సృష్టించెను.
15. ఆకస్మిక మరణములు అధికమైనవి.
16. తల్లిదండ్రులతో అమర్యాదగా ప్రవర్తించుట సాధారణమైనది.
17. ప్రవర్తన, నాగరికత దిగజారిపోయెను.
18. తూర్పు, పడమర మధ్య సంబంధాలు ఏర్పడినవి.
19. అరబ్బులు కఠిన స్థితులను ఎదుర్కొనిరి.
20. దజ్జాల్ పూర్తి శక్తితో ప్రత్యక్షమయ్యెను.
21. రష్యా, అమెరికా రూపంలో యాజూజ్, మాజూజ్ బహిర్గతమైనవి.
22. పశ్చిమ జాతులు ఆధ్యాత్మికతను కోల్పోయినవి.
23. భూమి తన సంపదను బయటపడవేసెను.
24. ఆకాశము తన తెరను కోల్పోయెను.
25. ముస్లిములు 72 తెగలలో చీలిపోయినారు.
26. రహస్య విద్యలు నేర్చుకొనే పద్ధతులు వచ్చినవి.
27. దైవగృహము (కాబా యాత్ర) నుండి అడ్డుకోవడం జరిగింది.
28. విద్యావంతుల పరిస్థితి శోచనీయమయ్యెను.
29. అద్భుత రీతిలో మస్జిదులు నిర్మాణమైనవి.
30. ఇస్లాం నామమాత్రముగానే మిగిలిపోయెను.
31. పవిత్ర ఖురాన్ అక్షర రూపంలో దర్శనార్థమయ్యెను.
32. పవిత్ర ఖురాన్ వాణిజ్యమునకు సాధనమయ్యెను.
33. నీరు లాగా మద్యం ప్రవహించసాగెను.
34. పురుషులు తమ ఆకారమును స్త్రీల రూపంలో మార్చుకొనిరి.
35. స్త్రీలు తమ ఆకారమును పురుషుల రూపంలో మార్చుకొనిరి.

36. శిలువ విజయ ఢంకా మోగించుచు తుదకు ఖానాకాబాకు శిలువ వేలాడదీయు స్వప్నములు చూడసాగిరి

హదీసులలో ఈ చిహ్నములన్నియు చాలా విపులంగా వివరించబడినవి. ఇవి మన కల్లెదుటే పూర్తయినవి లేదా పూర్తగుచున్నవి. అందుకే సాక్ష్యముగా పుస్తకముల సూచనలను ఇచట ప్రస్తావించుట అనవసరం. ఈ భవిష్యవాణిలన్నియు బహారుల్ అన్వార్ సంపుటి 13 పేజి 152, ఇఖ్తిరాబుస్సాఅ పేజి 38 నుండి 54 వరకు విస్తారంగా ప్రస్తావించబడినవి. ఇతర సూచనలు ఈ క్రింది పుస్తకముల నుండి మేము వ్రాసినాము. అబూనయీమ్, తిర్మిజి, తిబ్రానీ, అహ్మద్, ఇబ్న్ అబిద్దున్యా, ఇబ్నె అసాకిర్, అద్దైల్మీ, అల్‌బేఖహీ, అస్సల్మా, ఇబ్నె అబీ హాతిమ్, హదీసు పుస్తకములు. ఇమామ్ మహ్దీ నామము, జాతి, ఇతర వ్యక్తిగత వివరములు అనేక విధాలుగా ప్రస్తావించబడినందున విభేదాలు గలవు. అతి కొద్ది విషయములు తప్ప మిగతా విషయములన్ని విమర్శకతీతం కావని అల్లామా ఇబ్నె ఖిల్దూన్ వ్యాఖ్యానించారు.

(ముఖద్దమ ఇబ్నె ఖిల్దూన్, ముద్రణ ఈజిప్ట్ పుట 191)

అయినను హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం వ్యక్తిత్వంలో ఈ విషయములన్నియు దైవ వివేకముతో నిరూపితమైనవి. కావున నిస్సందేహంగా 14వ శతాబ్దములో అవతరించబోవు సంస్కర్త, ఇమామ్ మహ్దీ తమరే. అందుకే వారిట్లు ప్రవచించిరి.

"నేనే అవతరించబోవు మసీహ్‌ని కావున విశ్వసించదలచిన వారు విశ్వసించవలెను. చెవులున్న వారు వినుము. ప్రజల దృష్టిలో ఆశ్చర్యకరమైనది ఈ దైవ కార్యము".

(తుహ్ఫా గోల్డవియ)

## మసీహ్ (అ) అవతరణ సమయమిది

ఈ కాలపు సంస్కర్త, ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం త్వరలో ప్రభవించినచో మహా ప్రవక్త (స) సలాం తెలిపి వారికి తమ వంతు సహాయ, సహకారములు అందించవలెనని నిత్యం నిరీక్షణలో వున్న ప్రజలు హృదయపూర్వకంగా కోరుచుండిరి. కాని ఆ సమయము వచ్చినప్పుడు తమకు తాము పెద్ద పండితులుగా భావించుచున్న విద్యావంతులు ఇమామ్ మహ్దీకి బద్ధ వ్యతిరేకులుగా మారిపోయిరి.

یا تو وہ دن جب کہ کہتے تھے یہ سب ارکانِ دیں　　مہدئ موعُود اَب جلد ہوگا آشکار
کون تھا جِس کی تمنّا یہ نہ تھی اِک جوش سے　　کون تھا جس کو نہ تھا اس آنے والے سے پیار
پھر وہ دن جب آ گئے اور چودھویں آئی صدی　　سب سے اوّل ہو گئے منکر یہی دِیں کے منار
پھر دوبارہ آ گئی احبار میں رسمِ یہود !　　پھر مسیحِ وقت کے دُشمن ہوئے یہ جُبّہ دار
کیوں عجب کرتے ہو گر مَیں آ گیا ہو کر مسیح　　خود مسیحائی کا دم بھرتی ہے یہ بادِ بہار

1. అనగా వాగ్దత్త మహ్దీ అతి త్వరలో అవతరించునని ధార్మిక పెద్దలు ప్రకటించుచుండిరి.

2. ఆ అవతరించబోవు సంస్కర్తకై ఎంతో ఉద్రేకము, అభిమానముతో నిరీక్షించుచుండిరి.

3. కాని ఆ నిర్ణీత సమయమనగా 14వ శతాబ్దము రాగానే ప్రథమ తిరస్కృతులు ఈ పెద్దలే తేలినారు.

4. యూదుల ఆచారము మరల మొదలై ఈ తల పండినవారే మసీహ్‌కు శత్రువులుగా మారినారు.

5. ఈ కాలము మసీహ్ అవసరాన్ని చాటుచుండెను అందుకే నేను

మసీహ్‌గా వచ్చాను మీరెందుకు ఆశ్చర్యపడుచున్నారు.

సత్యుల నాయకులు మహాప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లం ఆదేశము ప్రకారము 14వ శతాబ్దములో అవతరించబోవు ఈ కాలపు సంస్కర్త, మసీహ్, మహ్ది శతాబ్దము పూర్తయినను, చిహ్నములన్నియు సంభవించినను ఎందుకు ప్రభవించలేదో దైవభీతితో గమనించండి ? నిశ్చయముగా అతను హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం రూపంలో అవతరించినారు. సజీవ దైవముతో తాజా సమాచారమందుకొని తమరిని ఎదురించుచున్న వ్యక్తి నేడు ప్రపంచములో ఎవ్వరు లేరు. వ్యతిరేకులు కేవలం మానవ దృష్టితో ఆలోచించుచున్నారు. దైవప్రవక్త (స) కు విరుద్ధమైన ఈ మానవ పిలుపులను మేము స్వీకరించలేము. సమయము దాటినందున, చిహ్నములన్నియు సంభవించినందున అవతరించబోవు ఈ కాలపు సంస్కర్త, ఇమామ్ మహ్ది, వాగ్దత్త మసీహ్ ప్రభవించినారని భూమ్యాకాశములు కూడ సాక్ష్యమిచ్చినవను విషయము సత్యము. వారిట్లు ప్రకటించారు.

وقت تھا وقتِ مسیحا نہ کسی اور کا وقت        میں نہ آتا تو کوئی اور ہی آیا ہوتا

అనగా ఇది మసీహ్ అవతరణ సమయముగా నిర్ణయించబడెను. నేను రానిచో నా బదులు మరొకరు అవతరించియుండెడివారు.

# నాలుగవ భాగము

## ఇమామ్ మహ్దీ (అ) అవతరణకు నిరీక్షణ

అంతిమ కాలములో సర్వమతాల విశ్వాసం మేరకు ఒక వాగ్దత్త అవతరణ అనివార్యమని స్పష్టమగును. పవిత్ర ఖురాన్, ప్రవక్త సల్లం ప్రవచనములు, ఇస్లాం సమాజ సత్పురుషులు, ఇతర విద్యావంతులు, హదీస్ పండితులు, ముస్లిమేతర మత పెద్దల వ్యాఖ్యానములు, పరిశీలన, సత్యస్వప్నములు, దైవవాణీల అనుసారము ఆ సర్వ మతాల వాగ్దత్త ఇస్లాం పరిభాషలో ఇమామ్ మహ్దీగా అవతరించును. హిజ్రి 13వ శతాబ్దము, క్రీ.శ.19వ శతాబ్దాంతము లేదా హిజ్రి 14వ శతాబ్దము, క్రీ.శ.20 శతాబ్దారంభము, ఈ ప్రపంచ ఆయువులోని 6వ వెయ్యి సం॥ల అంతిమములో లేదా 7వ వెయ్యి సం॥ల ఆరంభములో వారు అవతరించుదురని తెలియును. వారి పూర్తి లక్షణములు, కార్యముల ప్రకారము అరబ్ కు తూర్పు వైపున వున్న భారత దేశములో వారు ప్రత్యక్షమగుదురని కూడ సంకేతములు గలవు.

ముస్లిం, ముస్లిమేతరుల గొప్ప గొప్ప సత్పురుషులు వారి ఆగమనము కొరకు తీవ్రంగా నిరీక్షిస్తున్న కాలములో సరిగ్గా నిర్ణీత సమయమున భారతదేశంలోని **ఖాదియాన్** అను గ్రామములో వారు ప్రత్యక్షమైనారు. పండితుల నిరీక్షణకు పలు ఉదాహరణలు ఇట్లు గలవు.

## ముస్లిం మత పెద్దల తీవ్ర ఎదురుచూపు

## 1. అహ్లె సున్నత్, అహ్లె హదీస్ సత్పురుషుల అభిప్రాయములు, వ్యాఖ్యానములు

1. మౌల్వీ షకీల్ అహ్మద్ షహ్సవానీ గారు హి॥ 1309వ సం॥లో ఒక పద్యములో ఇట్లు వ్రాశారు. "అహ్మద్ ధర్మము పేరు ఈ కాలములో మసకబారుతున్నది. ఓ అల్లాహ్! చాలా బాధాకరమైన విషయమిది. ఇదేమి జరుగుతుంది. ఇంకా సత్యవంతులైన మహ్దీ ఎందుకు ప్రత్యక్షం కావడం లేదు. ఈసా అవతరణకు ఇంకా ఆలస్యమెందుకవుతుంది. నీవు పరోక్ష, ప్రత్యక్షములను ఎరుగువాడవు. దర్పములా అన్ని విషయములు నీకు తెలుసు. ఇప్పుడు ఇస్లాం సమాజ పరిస్థితి నేనేమి వివరించెదను. రాత్రింబవళ్ళు వర్షము వలె పీడనములు సంభవించుచున్నవి. నీవు పర్యవేక్షించనిచో రక్షణ లేదు.

(అల్‌హఖ్ఖుస్సరీహ్ ఫీ హయాతిల్ మసీహ్ పేజి 133, ముద్రణ 1309 హిజ్రి)

2. అబుల్ ఖైర్ నవాబ్ నూరుల్ హసన్ గారు హిజ్రి 1301వ సం॥లో ఇట్లు వ్యాఖ్యానించారు. "ఇమామ్ మహ్దీ (అ) హిజ్రి 13వ శతాబ్దములో అవతరించ వలసి యుండెను. కాని ఆ శతాబ్దము గడిచిపోయినను మహ్దీ అవతరించలేదు. ఇప్పుడు 14వ శతాబ్దము ప్రారంభమైనది. ఈ పుస్తకము రచించుచున్న ఇప్పుడు 6 మాసాలు గడిచిపోయినవి. అల్లాహ్ తాలా దయ, న్యాయము, కరుణ, అనుగ్రహముతో నాలుగైదు సం॥లలోపు అవతరించవచ్చును."

(ఇక్తిరాబుస్సాఅహ్: పేజి 221)

3. అహ్లె హదీస్ పత్రిక: 26 జనవరి 1912 సంచిక మొదటి పుటలో ఇట్లు వ్రాయనైనది. "ఖ్వాజా (హసన్ నిజామీ)గారు ఇట్లు పేర్కొన్నారు. ముస్లిం దేశాల పర్యటనలో నేను కలిసిన సత్పురుషులు, విద్యావంతులందరు ఇమామ్ మహ్దీ అవతరణ కొరకు తీవ్రంగా నిరీక్షించుచున్నట్లు నేను గమనించాను. షేఖ్ సనోసీ (రహ్మ)గారి ఒక ఉత్తరాధికారితో కలిసిన సందర్భమున ప్రశంసించదగ్గ ఇమామ్ హిజ్రి 1320వ సం॥ లో అవతరించెదరని కూడ వారన్నారు."

**4.** అల్లామా ఇఖ్బాల్ తన కవిత్వములో ఇట్లు తెలిపిరి.

یہ دورا پنے ابراہیم کی تلاش میں ہے صنم کدہ ہے جہاں لاالٰہ اِلاّ اللہ!

"ఈ కాలము తన ఇబ్రాహీమ్ (సంస్కర్త) అన్వేషణలో గలదు. నేడు లాఇలాహ ఇల్లల్లాహ్ కూడ అన్యారాధనాలయముగా మారెను." (జర్బె కలీమ్)

**5.** భూపాల్ పాలకులు నవాబ్ సిద్దీఖ్ హసన్ గారు అనేక విద్యావంతుల సహాయముతో ఎంతో శ్రమతో 'మసీహ్, మహ్దీ– ప్రళయ సంకేతములు' గూర్చి పరిశోధన జరిపినారు. వారు కూడ గట్టి విశ్వాసముతో మసీహ్, మహ్దీ తొందరగానే అవతరించినచో మహా ప్రవక్త సల్లం 'సలాం' శాంతి సందేశము అందియ్యవలెనని ఎదురు చూసినారు. వారిట్లు వ్రాశారు. అనగా హజ్రత్ రసూలుల్లాహ్ (ఈసా) అలైహిస్సలాం కాలము నేను పొందినచో మహా ప్రవక్త సల్లం 'సలాం' శాంతి సందేశము అందించు మొట్టమొదటి వ్యక్తి నేనే కావాలని ఆశిస్తున్నాను".

(హుజజుల్ కిరామహ్: పేజి 449, ముద్రణ హిజ్రి 1291)

**6.** హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అ) గారు బైఅత్ ప్రకటన చేయక ముందే లక్షలాది అభిమానులు గల ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు హజ్రత్

సూఫీ అహ్మద్ జాన్ (రహ్మ) పరమపదించినారు. వారప్పుడు వర్తమాన కాలమును మసీహ్, మహ్దీ అవతరించు కాలమని దృఢంగా విశ్వసించేవారు. తమ విద్య, సత్యస్వప్నముల ఆధారంగా హజ్రత్ మిర్జా గారే మసీహ్, మహ్దీగా ప్రకటించబడుదురని కూడ నమ్మేవారు. బైఅత్ స్వీకరించగలరని కూడ అనేక సార్లు కోరినారు. ఒక సారి వారొక ఖసీదహ్ (ప్రశంసముతో కూడిన కవిత్వము) వ్రాసినారు. అందులో వారిట్లు మనవి చేసినారు.

ہم مریضوں کی ہے تمہی پہ نظر          تُم مسیحا بنو خدا کے لئے

"మా లాంటి రోగులకు తమరే ఆశాకిరణం. దైవ సాక్ష్యముగా మీరే మా కొరకు మసీహ్ రూపంలో అవతరించగలరు." (తారీఖె అహ్మదియ్యత్)

**7.** చౌద్రీ ముహమ్మద్ హుసేన్ ఎం.ఏ గారు ఇట్లు పేర్కొన్నారు."ఓ పోషకుడా! దయాసాగరుడైన ప్రవక్త సల్లం శిశువుని అవతరణ కాలమును చూసేంతవరకు మా ఆయువును పొడిగించుము. ఓ దేవుడా ! అతన్ని ఇప్పుడే పంపు. ఈ సమయము అతని అవతరణకు అనుకూలము కానిచో మరెప్పుడు అతడు వచ్చును.(కాషిఫ్ ముఘాల్తయె ఖాదియానీ పేజి 35)

**8.** ప్రజల తీవ్ర నిరీక్షణను చూసి జమాఅతె ఇస్లామి స్థాపకులు గౌ॥ సయ్యద్ అబుల్ ఆలా మౌదూది గారిట్లు స్పందించారు. "ధర్మ పునరుత్తేజం కొరకు నేడు అనేకులు వారి దృష్టిలో అన్ని విధాలా పరిపూర్ణత కలిగి వున్న ఒక సంపూర్ణ పురుషున్ని అన్వేషించుచున్నారు. మరో విధంగా చెప్పాలంటే వీరు ఒక ప్రవక్త రాకకై ఎదురుచూస్తున్నారు. బాహ్య రూపంలో నాలుకతో ఖత్మె నబువ్వత్‌ను ప్రకటించుచున్నారు. ప్రవక్తృత్వము అంతము కాలేదని వ్యాఖ్యానించిన వ్యక్తి నాలుకను బయటికి లాగుటకు సిద్ధముగానున్నారు. కాని అంతర్గతంగా వారు హృదయపూర్వకంగా ఒక

ప్రవక్త రాకకు ఎదురుచూస్తున్నారు. ప్రవక్త స్థాయి కంటే తక్కువ వ్యక్తితో వారు రాజీ పడే అవకాశం లేదు.”

(తర్జుమానుల్ ఖురాన్ డిసెంబర్ 1942 పేజి 4-6)

**9.** భారత దేశమునకే గర్వకారణమైన గౌ॥ మిర్జా రఫీ సౌదా మ॥ హి్జ్రి 1195 ఇట్లు తన కోరికను వెలువరించినారు. “తమరు అవతరించినప్పుడు మీ పాదరక్షలతో ఈ బలహీనుడు సౌదా శుభములు పొందగోరుతున్నాడు.”

(కుల్లియాతె సౌదా పేజి 264, ముద్రణ నవల్ కిశోర్ లఖ్నో1932)

**10.** హజ్రత్ సయ్యద్ అహ్మద్ బరేల్వీ (రహ్మ) గారి ఆస్థాన కవి గౌ॥ హకీమ్ మోమిన్ ఖాన్ మోమిన్ మరణం: హిజ్రి 1268 ఇట్లు తెలిపారు.

زمانہ مہدیء موعود کا پایا اگر مؤمنؔ   تو سب سے پہلے تو کہیو سلام پاک حضرت کا

“ఓ మోమిన్ ! నీవు వాగ్దత్త మహ్దీ కాలమును పొందినచో మహా ప్రవక్త సల్లం సలాం సందేశమును అందించుటలో మొదటి వ్యక్తిగా అనుగ్రహము పొందుము.”

**11.** ఖ్యాతి గాంచిన దైవవాణి గ్రహీత హజ్రత్ మౌల్వీ అబ్దుల్లాహ్ ఘజ్నవీ మరణించే కొద్ది రోజుల ముందు ఒక సత్యస్వప్నము ఫలితముగా ఈ క్రింది భవిష్యవాణి తెలిపినారు.

“ఆకాశము నుండి ఒక కాంతి ఖాదియాన్ లో ప్రత్యక్షమైనది. కాని విచారమేమనగా నా సంతానము దానిని పొందుటలో విఫలమగును.” ఈ విషయమును వారి ఒక మిత్రుడు గౌ॥ హాఫిజ్ ముహమ్మద్ యూసుఫ్, జిలాదార్నెహర్ గారు అనేక చోట్ల వివరించినారు.

(ఇజాలయె ఔహామ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 479)

**12.** చాచడాం షరీఫ్ నివాసి హజ్రత్ ఖ్వాజా గులాం ఫరీద్ (రహ్మ) గారు ఒక సందర్భమున హాఫిజ్ గుమ్ము నామము గల ఒక వ్యక్తి హజ్రత్ మిర్జా (అ) గారి గురించి అమర్యాదగా మాట్లాడుటకు ప్రయత్నించినప్పుడు వారు అతన్ని తీవ్ర పదజాలంతో ఇట్లు మందలించారు.

"మహ్దీ లక్షణములు ప్రజల హృదయాలలో వున్నవి కావు అవి పరోక్షమైనవి. ఖాదియాన్ కు చెందిన మిర్జా గారు మహ్దీ అగుటలో ఆశ్చర్యము లేనే లేదు.

(ఇర్షాదాతె ఫరీదీ సంపుటి 3 పేజి 123)

**13.** అహ్నాఫ్ తెగకు చెందిన ప్రఖ్యాత విద్యావంతులు మౌల్వీ ముహమ్మద్ రమజాన్ షాహ్ గారు "ఆఖ్రీ గత్" ముద్రణ ముజ్తబాయి హిజ్రి 1278 లో ఇట్లు వ్రాసినారు. "ఈ సంవత్సరము రమజాన్ మాసములో సూర్య, చంద్ర గ్రహణములు సంభవించునని వినికిడి. ముందుగా 13వ రాత్రి చంద్ర గ్రహణము సంభవించగా తర్వాత 27వ రోజున సూర్య గ్రహణము సంభవించును." అనగా మహ్దీ అవతరణ సంకేతములలో ఒకటైన సూర్య, చంద్ర గ్రహణములు సంభవించును కావున మహ్దీ అవతరణకు సమయము సమీపించెనని వారి భావము.

**14.** "మహ్దీ అవతరణకు ముందే ఈ సంవత్సరం రమజాన్ మాసములో సూర్య, చంద్ర గ్రహణములు సంభవించును. బైఅత్ ప్రతిజ్ఞ చేసే సమయం వచ్చినది, నిజమైన మహ్దీ అవతరించెను, అతని ఆదేశాలను పాటించమని అకాశము నుండి ఆజ్ఞ వినిపించును."

(ఆసారె మహ్షర్ పేజి 9, ముద్రణ 1869)

**15.** ఇమామ్ మహ్దీ లక్షణములను తెలుపుతూ ఇక్తిరాబుస్సాఅహ్

రచయిత ఇట్లు వ్రాశారు.

كُلُّهَا مَوْجُوْدَةٌوَهِىَ فِى التَّزَايُدِ يَوْمًا فَيَوْمًا وَقَدْكَادَتْ تَبْلُغَ الْغَايَةَ اَوْقَدْ بَلَغَتْ

అనగా వారి రాకకు తగిన సంకేతములు పూర్తయినవి. గడుస్తున్న ప్రతి రోజు అధికమవుతుంది. కావున గడువు మాత్రం పూర్తయినది.”

(ఇక్తిరాబుస్సాఅహ్: పేజి 54)

రచయిత హిజ్రి 1076 సం॥లో ఈ అభిప్రాయము తెలిపినారు. ఇప్పుడు హిజ్రి 1301 సం॥ అయినందున అన్ని విధాలా సంకేతములు పూర్తయినవి.

**16.** పత్రిక **వతన్**లోని ఒక పేరుగాంచిన కవిత్వము ఇట్లు గలదు.

یاصاحب الزّمان بظہور شتاب کُن　　　عالَم زدست رفت تو پادر رکاب کُن

“ఈ కాలపు చక్రవర్తి! నీవు త్వరగా అవతరించుము. ఎందుకనగా ఇప్పుడు ప్రపంచము సన్మార్గము కోల్పోయెను.”

**17.** ఇమామ్ మహ్దీ అవతరించుటకు గల ముఖ్య సంకేతములలో దజ్జాల్, యాజూజ్, మాజూజ్ రాక కూడ గలదు. వారు ప్రత్యక్షమైనందున ఇమామ్ మహ్దీ అవతరణకు తీవ్రంగా నిరీక్షణ మొదలయ్యెను. జమీన్దార్ పత్రిక సంపాదకులు మౌలానా జఫర్ అలీ ఖాన్ గారు ఈ విధంగా తెలిపినారు.

الٰہی! ہستیٔ مُسلم کا اب تو ہُما نگہباں ہے　　　فرنگی لشکرِ دجّال ہیں، یاجوج ہیں روسی!

“ముస్లిం ఉనికిని రక్షించుటకు ఓ అల్లాహ్! నీవే దిక్కు. ఎందుకనగా ఫిరంగుల రూపంలో దజ్జాల్, రూస్ రూపంలో యాజూజ్ వెలువడినారు.”

(జమీన్దార్ దివి:16 నవంబర్ 1933, శీర్షిక “నిరాశ పీడనము”)

**18.** ఖ్వాజా హసన్ నిజామీ గారిట్లు వ్యాఖ్యానించారు. "అంతిమ కాలపు ఇమామ్ అనగా ఇమామ్ మహ్దీ అవతరణ వారి (ఈజిప్టు వాసుల) విశ్వాసము ప్రకారము అతి తొందరలోనే జరుగును. హజ్రత్ ఇమామ్ మహ్దీ ప్రపంచములో గల అంధకారములన్నిటిని దూరము చేయునని వారి నమ్మకము." (షేఖ్ సనోసి అవుర్ జహూరె ఆఖిరుజ్జమాన్:పేజీ7)

**19.** అరబ్, ఈజిప్టు వాసుల తీవ్ర నిరీక్షణను వివరించిన తర్వాత స్వయాన ఖ్వాజా హసన్ నిజామీ గారు కూడ తమ అభిప్రాయమును తెలుపుతూ ఇట్లు పేర్కొన్నారు. "హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం గారి నిజమైన గొప్పతనాన్ని చాటు సమయము అతి త్వరలోనే వచ్చును."

(షేఖ్ సనోసి అవుర్ జహూరె మహ్దీ ఆఖిరుజ్జమాన్ : పేజీ7)

**20.** ఇమాముల్ హింద్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారు ఇట్లు తెలిపినారు. "మత ప్రచారము, సమాజ పునరుత్తేజం గురించి ఊహించని పరిణామంగా కొన్ని అక్షరాలు వ్రాసినాను. ఈ విషయమును ఇచట విస్తారంగా ప్రస్తావించవలసిన అవసరం లేకుండెను. కాని అధిక శాతం నేటి పరిస్థితులు. సంఘటనలను పరిశీలించినచో సంస్కరణ కార్యములు చేపడుతున్న వారికి విద్యా, ఆచరణ రూపంలో ప్రయోజనం కలుగుననే ఉద్దేశముతో సమాజ సంస్కర్తల, సత్యమును రక్షించేవారిని అనుసరించే ఉత్తేజం కలుగునని వ్రాయనైనది. నేటి కాలముకు అనుగుణంగా ఒక సంపూర్ణ, సాహసవంతుడైన పురుషుడు అవతరించి ఈ కాలములోని విషయములను పరిశీలించి తగు చర్యలు తీసుకొనవచ్చును. నేడు ఇదే పనిలో నిమగ్నమై, ఈ అన్వేషణలో మాత్రమే ఉన్నాను."

(తజ్కిరహ్: పేజి 264, ద్వితీయ ముద్రణ, కితాబీ దున్యా లాహోర్)

**21.** జమీన్దార్ పత్రికలో ఒక సుదీర్ఘ కవిత్వము "**ఒక సంస్కర్త అవతరణ**" అను శీర్షికతో ప్రచురితమైనది. అందులోని అంతిమ పంక్తులు ఇట్లు గలవు. "ఓ అవతరించబోయె పురుషుడా! ఈ కాలమును పాలించుటకు రమ్ము. నీ దర్శనం కొరకు ప్రజలు నిరీక్షణలో వున్నారు. మార్గభ్రష్టులైన వారికి సత్పథము చూపుము. మార్గదర్శి కొరకు అనేకులు ఎదురుచూస్తున్నారు."

(జమీన్దార్: 9 మార్చి 1925)

**22.** గౌ॥ సయ్యద్ అబుల్ ఆలా మౌదూది గారు ఇట్లు వ్యాఖ్యానించారు. "మహా ప్రవక్త సల్లం శాసనములో గల భవిష్యవాణీల ప్రకారము ఇమామ్ మహ్దీ నామము గల "నాయకుడు" తక్షణమే లేదా వేలాది ఆపదల తర్వాతనైనను అవతరించాలని వివేకము కోరుకుంటున్నది, మానవ స్వభావము అడుగుచున్నది. నేటి ప్రపంచ స్థితిగతులు ఆశిస్తున్నవి."

(తజ్దీద్ వ ఇహ్యాయె దీన్ పుట 530)

**23.** తమ కాలములో ఇమామ్ మహ్దీ అవతరణకై తీవ్రంగా నిరీక్షిస్తు ఇమాముల్ హింద్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారిట్లు తెలిపిరి. "సమాజ దీన స్థితి గురించి కొద్ది క్షణాలు ఆలోచించే అవకాశము ఈ పెద్దలకు లభించినను ఇప్పుడు మీ, మా ప్రయత్నములతో ఒరిగే అద్భుతమేమి లేదు. ప్రళయ దినము సమీపించినదని ముస్లిముల వినాశనము అత్యవసరమని తమకు తాము, అనుచరులను కూడ ఓదార్చువారు. సర్వ కార్యములను ఇమామ్ మహ్దీ అవతరణకే వదిలేయవలెను ఎందుకనగా అప్పుడు ప్రపంచమంత తనంతట తానే ముస్లిముల అధీనములో వచ్చునని భావించేవారు."

(తజ్కిరహ్: ద్వితీయ ముద్రణ పుట 10)

**24.** మౌలానా సయ్యద్ అబుల్ హసన్ నద్వీ గారు తన పుస్తకము "ఖాదియానియ్యత్" లో ఆరంభములోనే ఇట్లు వ్రాసినారు. " మసీహ్, మహ్దీ అవతరణ కొరకు ప్రపంచము నిరీక్షించుచున్న సమయములో మిర్జా గారు ప్రకటన చేశారు."

**25.** షర్ఫుష్షరా గౌ॥ సూఫీ సిద్దీఖ్ మీరఠీ గారు ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కై నిరీక్షణ చేయుచు ఇట్లు ప్రార్థన చేశారు. "మేము మా దుఃఖకర కథను వినిపించుటకు వచ్చితిమి. ఓ దైవ ప్రసన్నుడా! మా విన్నపం వినుము. ఇస్లాం పునరుద్ధరణ కొరకు నేటికి హజ్రత్ ఈసా రాలేదు. ఇక ముందు వచ్చే నమ్మకమేముంది. ఈ లోకములో దౌర్జన్యము, నేరములు అధికమైనందున ఇప్పుడు ఈ కాలమునకు సంస్కర్త అవసరము గలదు."

(అఖ్బార్ మదీనా 9 మే 1922)

## 1. షియా సత్పురుషులు, విద్యావంతుల వ్యాఖ్యానములు, తీవ్ర నిరీక్షణ

**1.** షియా పత్రిక బుర్హాన్ సంచిక నవంబర్ 1912, పుట 37 లో మౌల్వీ నబీ బఖ్ష్ గారు ఇమామ్ మహ్దీనుద్దేశించి ఇట్లు వేడుకొన్నారు.

شب وروز ہے خلق کو انتظار — دکھا دیجئے جلوہ عیاں السّلام
نہیں تاب ہے اب ہمیں صبر کی — یہ غیبت ہے بارِ گراں السّلام
ہماری دُعا ہے یہ صبح و مَسا — تمہارا ہو ظاہر نشاں السّلام

"రాత్రింబవళ్ళు ప్రజలు తమరి రాకకు నిరీక్షించుచున్నారు. కావున

తొందరగా ప్రకాశించగలరు. మేము ఇంతకంటే ఎక్కువ సహనం పాటించుట అసాధ్యం. ఇంకా దూరాన్ని మేము భరించలేము. తమరు త్వరగా అవతరించగలరని ఉదయం, సాయంత్రం మేము ప్రార్థన చేయుచున్నాము."

**2.** హిజ్రి 1336 సంIIలో మౌల్వీ సయ్యద్ ముహమ్మద్ సబ్తైన్ గారు ఇట్లు తెలిపినారు.

بیا اَے امامِ صداقت‌شعار — کہ بگذشت ازحدِغمِ انتظار
زردئے ہمایوں بیفگن حجاب — عیاں سازرکسارچوں آفتاب
بروں آئید از منزلِ اختفا — نمایاں کُن آثارِ مہرووفا

"ఓ సత్యవంతుడైన ఇమామ్! నీ రాకకు ఎదురు చూస్తూ మేము ఇంకా బాధ తట్టుకోలేము. ఇప్పటికైనా మీరు తెర తొలగించుకొని సూర్యుని వలె ఉదయించుము. సమయమైనందున తెర వెనుక నుండి కాదు గట్టి నిదర్శనములతో తమరు ప్రత్యక్షము కాగలరని కోరుకుంటున్నాము."

*(ఘాయతుల్ మఖ్సూద్ సంపుటి 2, పుట 84,అస్సిరాతుస్సవియ్యి ఫీ ఇహ్వాలిల్ మహ్దీ 363)*

**3.** గౌII సయ్యద్ ముహమ్మద్ అబ్బాస్ ఖమర్ జైదీ అల్‌వాస్తీ ఇట్లు వ్యాఖ్యానించారు.

"నేడు ప్రపంచానికి ప్రవక్త రూపంలో లేదా ఇమామ్ నామముతో దైవ సందేశహరుడు అవతరించవలెనని నేటి విశ్వ స్వభావము కోరుతుండగా, వివేకము సాక్ష్యమిచ్చుచున్నది, మానవ అవసరము బలపరుస్తుంది. .....ప్రపంచ ప్రజలు ఇమామ్ ఉనికి లేనిదే జీవించలేరు. కావున ఇమామ్

ఉనికిని తిరస్కరించుట వాస్తవానికి ప్రవక్తృత్వ, ప్రకృతి చట్టమును, మానవ స్వభావ, దైవ సూక్తులను కూడ తిరస్కరించుట అగును. ఈ విషయమును కులమతాలకతీతంగా ఏ వివేకవంతుడు సమర్థించలేడు. అందుకే నేటి వివేకవంతులైన జర్మన్లు కూడ నేడు ప్రపంచ సంస్కరణకు ఒక '**సంపూర్ణ పురుషుడు**' అనివార్యమని ప్రకటించుచున్నారు."

*(ఆసారె ఖియామత్ వ జహూరు హుజ్జత్, ముద్రణ 1952 పేజి 17,18)*

4. షేఖ్ అలీ అస్ఘర్ అబ్బార్‌వజర్వీ పుస్తకము లో సూక్తి لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّه విశ్లేషణలో ఇట్లు వ్రాశారు. "అల్లాహ్ తాలా మహ్దీని తొందరగా పంపవలెను. ఈ సూక్తి వారి అవతరణను బలపర్చును. ఎందుకనగా ఇప్పటికి మహా ప్రవక్త సల్లం ప్రస్తానమునకు 1275 సం॥లు గడిచిపోయినవి. ప్రవక్త సల్లం ధర్మము నేటికి ఇతర సర్వమతాలపై విజయము సాధించలేదు."

అటులనే ఇతర ధర్మములను ప్రస్తావించిన తర్వాత వారిట్లు వ్రాసినారు.

"ముస్లిములలో లేదా హజ్రత్ ముహమ్మద్ సల్లం వంశములో నుండి అల్లాహ్ తాలా ఒక దైవసన్నిధి గల వ్యక్తిని నిలిపినచో అతడు ఇతర మతాలన్నిటిని ఏకాభిప్రాయానికి తీసుకొచ్చి ముహమ్మద్ సల్లం ధర్మములో విలీనం చేయును. తద్వారా అవన్నియు తొలగిపోవును. లేనిచో అల్లాహ్ తాలా అసత్యుడనబడును, ఇటుల వ్యాఖ్యానించుట అవిశ్వాసమే అగును."

(నూరుల్ అన్వార్ పుట 179, 180)

5. షియా వారు ఇట్లు ప్రార్థన చేయుదురు.

"عَجِّلْ فَرَجَهٗ وَأَمْكِنْهُ مِنْ اَعْدَآئِكَ وَاَعْدَآءِ رُسُلِكَ يَااَرْحَمُ الرَّاحِمِيْنَ"

అనగా ఓ అల్లాహ్! మహ్దిని తొందరగా పంపుము. నీ, నీ ప్రవక్తల శత్రువులపై అతనికి విజయము ప్రసాదించుము.

(ఘాయతుల్ మఖ్సూద్ సంపుటి 2, పుట 192, అజ్ అలీ హాయిరీ)

6. గౌరవనీయులైన ఆమిర్ బిన్ ఆమిర్ బస్రీ ఇట్లు తెలిపిరి.

اِمَامُ الْهُدٰی مَتٰی اَنْتَ غَائِبٌ فَهَنِّ عَلَيْنَا يَا اَبَانَا بِاَوْبَةٍ

అనగా ఓ మార్గదర్శకుడా! (ఇమామ్ మహ్ది) నీవెంత వరకు అదృశ్యమైయుందువు. నీవు అవతరించి మమ్ము కరుణించుము.

(అస్సిరాతుస్సవియ్యి, మొదటి భాగము, పుట 367)

7. ఒక సత్యవంతులు ఇమామ్ షాఫయీ హమ్వేని రిజా గారితో ఇట్లు తెలిపినప్పుడు వారు విచారముతో ఇట్లనిరి.

سَيِّدِیْ غَيْبَتُکَ لَفَتْ رِقَادِیْ

అనగా ఓ నా నాయకుడా! నీవు లేక నాకు నిద్ర పట్టడం లేదు. హృదయ సంతృప్తి కరువయ్యెను. (అస్సిరాతుస్సవియ్యి, మొదటి భాగము పుట 534)

8. మీర్ సయ్యద్ అబ్దుల్ హై గారు అలాహబాద్ హిజ్రి 1301 లో ప్రచురితమైన పుస్తకము "హదీసుల్ ఘాషియా" 349 పుటలో ఇట్లు వ్రాసిరి. "భూకంపాలు, భయము, తీవ్ర పీడనములు మహ్ది అవతరణకు సంకేతములు" మరల ఇట్లు వ్రాసిరి. "అటులనే ఈ సంవత్సరం 13వ శతాబ్ది అంతిమ సంవత్సరము కాగా 14వ శతాబ్దమునకు మొదటి సంవత్సరము ఇందులో చాలా భూకంపములు సంభవించినవి. వివిధ నగరములలో భూమ్యాకాశమునకు సంబంధించిన అనేక ప్రకృతి వైపరీత్యాలు తరచుగా సంభవించినవి. ఈ వైపరీత్యాలు, చిహ్నాములు,

భూకంపములన్నియు ప్రళయ దినము సమీపమునకు సంకేతము".

(హదీసుల్ ఘాషియా,పుట 318)

9. అల్లామా అలీ అస్గర్ అబ్రూజర్దీ మహ్దీ అవతరణ సంకేతముల గూర్చి ఇట్లు వ్రాసిరి. "అన్ని అద్భుతముగా పూర్తయినవి"

(నూరుల్ అన్వార్, పుట 39)

10. క్రీ.శ. 1920 లో ఒక కరపత్రము "ముజ్ద-జిక్ర్ ఇహ్వాలె జహూర్ హజ్రత్ సాహిబుల్ అమ్ర్" ప్రచురితమైనది. దానిని మాస పత్రిక తష్హీజుల్ అజ్హాన్ జూలై క్రీ.శ.1921లో ముద్రించనైనది. అందులో ఇట్లు వ్రాయబడెను.

"ఈ సంవత్సరం హిజ్రి 1339 ముహర్రమ్ 10 న శుక్రవారము రోజు ...... ఇదే రజబ్‌లో లేదా మున్ముందు ఆకాశము నుండి ఖలీఫతుల్లాహ్ మహ్దీ హసన్ కుమారుడని తెలుపు ప్రకటన వెలువడినచో ఆశ్చర్యము లేదు."

(ఇమామ్ మహ్దీ కా జహూర్, అజ్ ముహమ్మద్ అసదుల్లాహ్ గారు కాశ్మీరి, పుట 404)

11. అస్సిరాతుల్ సవియ్యి ఫీ అహ్వాలిల్ మహ్దీ, ముద్రణ హిజ్రి 1336 లో షేఖ్ అత్తార్ పేరున రెండు పద్యములు ముద్రించబడినవి.

صد ہزاراں اولیاء روئے زمیں      از خُدا خواہند مہدی را یقیں

یاالٰہی! مہدیم از غیب آر      تا جہانِ عدل گردد آشکار

అనగా భూమిపై నున్న లక్షలాది దైవ మిత్రులు ఇమామ్ మహ్దీ అవతరణను అల్లాహ్‌తో కోరుచున్నారు. ఓ అల్లాహ్! ప్రపంచములో న్యాయ స్థాపనకు

పరోక్షము నుండి త్వరగా నా మహ్దీని పంపుము”

(పుట 368)

12. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. “ఖాయిమ్ ఆలె ముహమ్మద్‌నకు లభించబోవు స్థానమును మరియమ్మ కుమారుడు యేసు మొదటి సారి చూచినప్పుడు ఇట్లనెను. ఓ అల్లాహ్! నన్ను ఖాయిమ్ ఆలె ముహమ్మద్ గా పంపుము. ఖాయిమ్ వ్యక్తి అహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తీర్మాణించబడెను”

(అనువాదము అజ్ కితాబుల్ మహ్దీ పుట 112, ముద్రణ తుహ్రాన్ 1966, రచన అస్సయ్యద్ సద్రుద్దీన్ సదర్)

13. షియా పత్రిక “మఆరిఫె ఇస్లాం” లాహెూర్ నవంబర్ 1968 సంచిక “సాహిబుజ్జమాన్ నంబర్” టైటిల్ పుటపై “ఖితాబ్ బ హజ్రత్ సాహిబుజ్జమాన్” శీర్షికన హకీమె మష్రిఖ్ ఇఖ్బాల్ వారి రెండు పారసీక పద్యములు వ్రాయబడినవి.

اَے سوارِ شہبِ دوراں بیا    اَے فروغِ دیدۂ امکاں بیا
شورشِ اقوام را خاموش کُن    نغمۂ خود را بہشتِ گوش کُن
باز در عالم بیار ایّامِ صلح    جنگجوہاں را بدہ پیغامِ صلح

14. గౌ॥ డా॥ సయ్యదహ్ అష్రఫ్ బుఖారి గారు ఎం.ఏ.,పి.హెచ్.డి కఠోర శ్రమతో పరిశోదనాత్మక “హఖీఖతె మన్తజిర్” అను వ్యాసము వ్రాసిరి. దర్జనుల కొలది పుస్తకముల సూచనలతో వారిట్లు వ్రాసిరి.

“ఎప్పుడు పరోక్షముగా అవతరించెదరని కాలము నిరీక్షించుచున్నది. గత సమాజముల దృఢ సంకల్ప సందేశహరుల ఉత్తరాధికారి అయిన మానవుని

కొరకు నిరీక్షణ గలదు. నాయకత్వ సూర్యుడు, ప్రపంచ సంస్కర్త, ప్రేమకు నిర్వచనం, వాస్తవ నిరీక్షకుడు, ఇఖ్బాల్ కూడ ఈ విషమయును కోరి యుండిరి.”

(మఆరిఫె ఇస్లాం సాహిబుజ్జమాన్ నెంబర్ పుట 44)

15. హజ్రత్ ఇమామ్ మహ్ది ఆఖిరుజ్జమాన్–“అజ్జల్లాహ్ తాలా ఫర్జ” వారి ఆస్థానములో హుజూర్ సయ్యద్ పాకిన్హాద్ ఆఖాయి అలిఫ్ షాహ్ అలల్లాహ్ మఖామహు వారి విశ్వాసము, నిరీక్షణ.

اَے مبشر درکتابِ آسمانی السّلام — اَے زنورِ وّلیں والے امامِ آخریں
اَے کہ بنی ملّتِ اسلام درب چارگی — بے ہمہ چیزے جہاں جُز طاعتِ مغرب زمیں
مژدہ وصلِ توبعد ازانتظارِ قہرنہا — حکم ابرِ رحمتے وارد برتشنہ زمیں
چہرہ بکُشاتا بریزد چشمِ من لعل وگُہر — در نثارِ مقدمت اے سرورِ دنیا ودیں

అనగా ఇమామ్ మహ్ది అలైహిస్సలాం రాక కొరకు ఇస్లాం ప్రపంచమంతయు ఎదురు చూచుచు న్నది.

(మఆరిఫె ఇస్లాం సాహిబుజ్జమాన్ ప్రత్యేక సంచిక పుట 29)

16. హజ్రత్ షంస్ తబ్రేజ్ బిరుదు మహ్ది ఆఖిరుజ్జమాన్ పేరున రచించిన పారసీక కవిత్వము ముంతఖబ్ అజ్ కుల్లియాతె తబ్రేజ్ పుట 904, ముద్రణ 1335 హిజ్రి, ఏప్రిల్ 1917, ముద్రణాలయము నవల్‌కిశోర్.

بہ عصا شگاف دریا کہ تو موسیٰ کلیمی — بہ درآں قبائے مَہ راکہ تو نُورِ مُصطفائی
زغلافِ تن بروں آکہ تو تیغِ آبداری — زکمیں گاہ بروں آکہ تو نقد بس ردائی
بشکن سبوئے خُوباں کہ یُوسفِ زمانی — چو مسیحؑ دم رواں کن کہ تو ہم ازاں ہوائی

(మఆరిఫె ఇస్లాం, సాహిబుజ్జమాన్ నంబర్ 3)

17. “సాహిబుల్” అస్ర్ శీర్షికన ఖాజీ వసియ్యత్ అలి వారి కవిత్వము.

صاحب العصرعیاں ہو تو مزہ آجائے　　بُت کدوں میں بھی اذاں ہوتومزہ آجائے

وصف ہے اَشْرَقَتِ الْاَرْضُ میں اُس کا آیا　　اس سے پُرنُور جہاں ہو تومزہ آجائے

جلوہ افروز ہو کُرسی پہ امامِ عالَمؑ　　رؤیتِ حق کا گماں ہو تو مزہ آجائے

అనగా ఈ కాలపు సంస్కర్త అవతరించినచో ఎంత బాగుండునో, విగ్రహాలయాలలో కూడ అజాన్ ఇవ్వబడినచో ఎంత బాగుండునో, పశ్చిమ ప్రాంతములో అవతరించునని తెలుపబడెను. కాని వారి ద్వారా ప్రపంచమంతయు కాంతిమయం అయినచో ఎంత బాగుండునో.

(మఆరిఫె ఇస్లాం సాహిబుజ్జమాన్ ప్రత్యేక సంచిక పుట 31)

18. “బతఖ్రీబ్ జహూర్ హజ్రత్ సాహిబుల్ అస్ర్ వజ్జమాన్ అలైహిస్సలాం” అస్ర్ తురాబీ కవిత్వములోని ఉదాహరణకు కొన్ని.

طُور پر مُوسیٰؑ نہ لائے جس کی تاب　　وہ تجلّی آج ہوگی بے حجاب

آگئے عیسیٰ بھی شوقِ دید میں　　حضرت حجّتؑ! اُلٹ دیجے نقاب

(1) అనగా తూర్ పర్వతము నుండి మూసా (అ) భరించలేని, ఆ కాంతి నేడు ప్రకాశించును. యేసు కూడ సందర్శనమునకు వచ్చిరి, ఓ నిదర్శనము గల వారా! త్వరగా అవతరించుము!

حضورؑ! دید کی حسرت بھی اِک قیامت ہے　　یہ وارداتِ محبت بھی اِک قیامت ہے

ظہورِ حشر بداماں ہے آپؑ کا یہ بجا　　جناب! آپؑ کی غَیبت بھی اِک قیامت ہے

(2) అనగా హుజూర్ (అ) వారిని తిలకించే కోరిక ప్రళయ దినముతో సమానము. ఈ ప్రేమ పూర్వక సంఘటనలు కూడ ప్రళయ దినముతో సమానము. వారు అవతరించక అశాంతి పెరిగిపోతుంది. నాయకులా!

మీరు లేక పోవడం కూడ ప్రళయమే.

(మఆరిఫె ఇస్లాం సాహిబుజ్జమాన్ ప్రత్యేక సంచిక పుట 32)

19. గౌ॥ డా॥ సయ్యదహ్ అష్రఫ్ బుఖారి గారు ఎం.ఏ.,పి.హెచ్.డి పరిశోధనాత్మక వ్యాసము "హఖీఖతె మన్తజర్" ఎనిమిది పుటలలో గలదు. అందులో ఇమామ్ మహ్ది (అ) అవతరణ నిరీక్షణ గురించే చర్చ గలదు. (చూడుము! మఆరిఫె ఇస్లాం, సాహిబుజ్జమాన్ నెంబర్ పుట 37 నుండి 44)

20. అహ్లె బైత్ ప్రేమికులు గౌ॥ అసర్ ఫిదా బుఖారి వారి "ఆయియె" అను శీర్షికన అద్వితీయమైన కవిత్వము.

اَے جانشینِ احمدِ مختار آیئے — اَے ورثہ دارِ حیدر کرّار آیئے
دینِ خدا کے قافلہ سالار آیئے — دینِ نبیؐ کے مُونس وغم خوار آیئے
چوتھے فلک پہ حضرتِ عیسیٰؑ ہیں منتظر — لے کر جلو میں عرش کے انوار آیئے
گھیرا ہُوا ہے قوم کی فسق و فُجور نے — مٹنے کو اَب ہیں دین کے آثار آیئے
اب حد سے بڑھ گئی ہیں مظالم کی سختیاں — جتنا بھی جلد ہو سکے سرکار آیئے
اب انتظار کرتے ہوئے تھک گئے ہیں ہم — ڈھلنے لگا ہے سایہ دیوار آیئے
اب آ بھی جایئے گا مرے منتظر امام — مدّت سے منتظر ہیں عزادار آیئے
ارمانِ دید شوقِ زیارت لئے ہوئے — بیٹھے ہوئے ہیں طالبِ دیدار آیئے

(మఆరిఫె ఇస్లాం సాహిబుజ్జమాన్ ప్రత్యేక సంచిక పుట 36)

అనగా ఓ అహ్మద్ సల్లం ఉత్తరాధికారి రమ్ము! హైదర్ కరార్ వారసత్వము పొందువారు రమ్ము! అల్లాహ్ ధర్మ నాయకులు రమ్ము! సందేశహరుల మతమును అతిగా ప్రేమించు వారు రమ్ము! 4వ ఆకాశమున హజ్రత్ యేసు నిరీక్షించుచున్నారు. సింహాసనపు కాంతులతో రమ్ము! యూదులు, క్రైస్తవులు మాపై దాడులకు దిగుచున్నారు. అవిశ్వాసులు మరల

దౌర్జన్యమునకు పాల్పడుచున్నారు. నేరములు, పాపములు జాతిని ఆవహించుకొన్నవి. ధర్మ చిహ్నములు అంతమగుచున్నవి. హింసల కఠినత్వము హద్దులు దాటెను. ఓ అధికారి వీలైనంత త్వరగా రమ్ము! ఎదురు చూచి చూచి మేము ఇప్పుడు అలసిపోతిమి. గోడ నీడ తొలగిపోనున్నది రమ్ము! ఓ ఎదురు చూడబడుచున్న ఇమామ్! ఇక రమ్ము! బాధాతప్తులు ఎప్పటి నుండో ఎదురు చూచుచున్నారు. తిలకించే, దర్శించే కోరికతో నిరీక్షణలో కూర్చున్నారు.

21. "ఖితాబ్ బ పర్వర్దిగార్" శీర్షికతో సయ్యద్ అఖ్తర్ అలి షాహ్ బాఖరి కవిత్వము.

అనగా నేటి కాలములో అంధకారము అలుముకొన్నది. అవిశ్వాసము, నాస్తికమే విశ్వాసముగా భావించబడుచున్నది. చూడుము! నీవు నీ ఏకత్వమును రక్షించుకొనదలచినచో తెరలో దాచి పెట్టిన వానిని పంపుము!

(మఆరిఫె ఇస్లాం, సాహిబుజ్జమాన్ నెంబర్ పుట 68)

## ముస్లిమేతర పెద్దల వ్యాఖ్యానములు, తీవ్ర నిరీక్షణ

ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం వాస్తవమునకు ప్రపంచ జాతులకు వాగ్దత్త. అందుకే ముస్లిములతో పాటు ఇతర జాతులు కూడ తమ తమ పవిత్ర సందేశహరుని పేరున వారి కొరకు తీవ్రముగా నిరీక్షించుచున్నవి.

1. హిందువుల ప్రఖ్యాత పత్రిక "తేజ్ ఢిల్లీ" 18 ఆగస్టు 1930 ప్రచురణలో "భగవాన్ క్రిష్ణ రమ్ము భారత దేశమునకు శ్రీ క్రిష్ణ ఎంతో అవసరము" అనే శీర్షిక పేరుతో ఇట్లు వ్రాసెను.

"భగవాన్ క్రిష్ణ అవసరము ఇప్పుడు మహా భారత కాలము కంటే ఎక్కువ గలదు. గత వెయ్యి సంవత్సరముల నుండి భారత దేశములో

సంభవించిన విపత్తుల ఉదాహరణ ప్రపంచములో లభించదు. కాని 20వ శతాబ్దములో సామాజిక, రాజకీయ పరిస్థితి దిగజారిపోయినది. భగవత్ గీతలో భగవాన్ వాగ్దానము నిజమే అయినచో అవతారుని అవసరము నేడే ఎక్కువ గలదు. కనుక భగవాన్ క్రిష్ణ రమ్ము! జన్మించుము! ప్రపంచమునకు పాప విముక్తి కల్పించుము. ధర్మమును వ్యాపింపజేయుము."

(అల్ అమాన్ ఢిల్లీ 23 ఆగస్టు 1930 సౌజన్యముతో)

2. హిందు పత్రిక 17 ఏప్రిల్ 1930 లో ఒక పద్యము ప్రచురితమైనది. అనగా మసీహ్ కొరకు ప్రేమికులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. రోగులు చికిత్స కొరకు నిన్ను ఆశ్రయించనున్నారు. నిన్ను కోరుకునే వారు నీ వాగ్దానము పై ఇప్పటికి జీవించి వున్నారు. ఇంకా అలస్యమెందుకు తొందరగా వడిలో చేర్చుకొనుము.

3. ప్రఖ్యాత క్రైస్తవులు మిస్టర్ జె.ఎచ్.మయూర్ ఇట్లు వ్రాసిరి.

"నిజమైన మోక్షము కల్పించు వ్యక్తి మనకు అవసరము. బాల్యము నుండి బంధించబడి వున్న మనల్ని ఈ బేడీల నుండి రక్షించు మోక్షకుడు వుండవలెను." (పుస్తకము ఇల్ముల్ అఖ్లాఖ్ అవుర్ తాలీమ్ పుట 9)

4. క్రైస్తవ సోదరులు నిరీక్షించి, నిరీక్షించి అలసిపోయిరి. ఇప్పుడు వారు "మసీహ్ ద్వితీయ" అవతరణకు భావము చర్చి పునరుజ్జీవమే అంటున్నారు. ఎదురు చూపులో క్రైస్తవ పరిశోధకులు అనేక అంచనాలు వేసిరి. అనేక పుస్తకములు రచించిరి. ఈ విషయమును తెలుపు కొన్ని సూచనలు ఇచట ప్రస్తావించుచున్నాము.

1. క్రైస్తవ విద్యావంతులు కె.బోర్డ్ గారు చాలా ఆలోచించి ఒక పుస్తకము రచించిరి. తమ అంచనాలు ప్రచురించుచూ తీవ్ర

నిరీక్షణను వ్యక్తపర్చిరి. "మిలినల్ దాన్" ముద్రణ 1884 లండన్.

2. THE APPOINTED TIME, ముద్రణ లండన్ 1896
3. హిజ్ గ్లోరియస్ ఎపీయరింగ్, ముద్రణ లండన్
4. క్రైస్ట్ సెకండ్ కమింగ్, ముద్రణ లండన్, పుట 15
5. "ది కమింగ్ ఆఫ్ ది లార్డ్" ముద్రణ లండన్, పుట 1
6. పత్రిక "ఫ్రీ థింకర్" లండన్, 7 అక్టోబర్ 190

(ఈ సూచనలు తుహ్ఫా గోల్డవియాలో కూడ ఇవ్వబడినవి)

5. ఒక క్రైస్తవ విద్యావంతుడు ఇట్లు వ్రాసెను.

"మనకు శిక్షకుడు కావలెను, సందేశహరుడు కూడ. .... వాస్తవానికి మనకు ఒక మసీహ్ అవసరము".

6. ఒక హిందు ప్రఖ్యాత కవి గౌ॥ తసవ్వుర్ డ్రామాటిస్ట్ లుధ్యాన వారి పిలుపు. ......

అనగా "నిన్ను తిలకించే కోరిక ప్రతి ఒక్కరికి గలదు. నీ నిరీక్షణ ప్రతి బాధాతప్త హృదయునికి గలదు. ఓ మోహనుడా! ఇంకా మమ్ములను నిరీక్షణలో వుంచకుము. నీ సాక్ష్యముగా నీవే రమ్ము! బాధలో వున్న వారిని ఆలింగనము చేసుకొనుము. దీనావస్థలో వున్న మమ్ము ఆదుకొనుము. ఎంతో కాలము నుండి మీ రాకకు ఎదురు చూచుచున్నాము. కేవలం మీ కోరికతోనే వున్నాము." (ప్రతాప్ క్రిష్ణ నెంబర్ 20 ఆగస్టు 1927 పుట 4)

7. అంతిమ కాలపు వాగ్దత్త (ఇమామ్ మహ్ది అ) గూర్చి అన్ని జాతులు ఎదరు చూచుచున్నవి. కనుక హిందు సోదరులు కూడ ఈ విషయమును అంగీకరించి నిరీక్షించిరి.

అనగా "ఓ కల్కి అవతారుడా! ఇహ పర లోక ఇమామ్ రమ్ము! నీవు

ఎప్పుడు వచ్చెదవని మేము నిరీక్షించుచున్నాము. నీవు ముస్లిములకు మహ్దీ, క్రైస్తవులకు యేసు, అందరి ప్రగతికి చిహ్నము, యూదులకు నాయకుడవు."

(అజ్ ప్రీతమ్ జియాయి, వీర్ భారత్ పత్రిక, లాహోర్, క్రిష్ణ నెంబర్ ఆగస్టు, 1937, పుట 25)

8. "భగవాన్ తమ అనాథ పిల్లల పిలుపు విని రమ్ము! జన్మాష్టమి వచ్చెను. కాని మీరు రాకపోయిరి."

(సుదర్శన్ చక్ర క్రిష్ణ నెంబర్ 29 ఆగస్టు 1928 పుట 25)

9. "నేటి కాలము నీచమైన పశువు జీవితమునకు నిదర్శనము.... ప్రజలకు ఇటువంటి పరిస్థితి నుండి విముక్తి కల్పించుటకు ఒక అవతార పురుషుడు రావలెనని ప్రపంచము కోరుచున్నది."

(పత్రిక ఇండియన్ కోల్కత 14 అక్టోబర్ 1900)

10. గౌ॥ లాలా రామ్ రఖ్ఖామల్ గారు బర్ఖ్ ఇట్లు వ్రాసిరి.

అనగా "భారతీయ స్త్రీ, పురుషులు నిన్ను రాత్రింబవళ్ళు వెతుకుచున్నారు. ఈ దేశీయులు మరల నిన్ను తిలకించుటకు తహతహలాడుచున్నారు. మరల ఆధ్యాత్మిక రహస్యములను వీరికి అందించుము. ఎండిపోయిన తోటను మరల రక్తముతో జీవింపజేయుము. ఓ బర్ఖ్! మరల హిందువులలో ఇటువంటి ఉత్సాహము నింపుము."

(ప్రతాప్ క్రిష్ణ నెంబర్ 11 ఆగస్టు 1925. పుట 32)

# ఐదవ భాగము

# ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం పలు ప్రకటనలు, ఆదేశములు

అంతిమ కాలపు ఇమామ్ కొరకు 14వ శతాబ్దపు ఆరంభములో ప్రపంచ జాతులు తీవ్రముగా నిరీక్షించినవి. సర్వ ధర్మముల, వర్గముల భవిష్యవాణీలు ఈ సమయమునే సూచించుచుండెను. ప్రపంచ ధర్మముల మధ్య యుద్ధము భారత దేశములో వేడిగా జరుగుచుండెను. అంతిమ కాలములో అవతరించబోవు వాగ్దత్త గూర్చి సంకేతములన్నియు పూర్తయినవి. ఈ నేపథ్యములో ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం భారత దేశములో అవతరించుట ఆకాశములో నిర్ణయించబడి యుండెను. సరిగ్గా నిర్ణీత సమయములోనే హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం అల్లాహ్ ఆజ్ఞతో, తాను అల్లాహ్ వైపు నుండి పంపబడిన వ్యక్తినని ప్రకటించిరి. వారిట్లనిరి.

کیوں عجب کرتے ہوگرمَیں آگیا ہوکر مسیح    خود مسیحائی کا دم بھرتی ہے یہ بادِ بہار
وقت تھا وقتِ مسیحا نہ کسی اور کا وقت    مَیں نہ آتا تو کوئی اور ہی آیا ہوتا
اِبنِ مریم ہُوں مگر اُترا نہیں مَیں چرخ سے    نیز مہدی ہُوں مگر بے تیغ اور بیکارزار

అనగా 1. ఈ కాలము మసీహ్ అవసరాన్ని చాటుచుండెను అందుకే నేను మసీహ్‌గా వచ్చితిని మీరెందుకు ఆశ్చర్యపడుచున్నారు. 2. ఇది మసీహ్ అవతరణ సమయముగా నిర్ణయించబడెను. నేను రానిచో మరొకరు

అవతరించియుండెడివారు. 3.నేను మరియమ్మ కుమారుడనే కాని ఆకాశము నుండి దిగలేదు. ఖడ్గము, బాణములు లేని మహ్దీని కూడ నేనే.

☆ "ఇది చాలా విచిత్రమైన విషయము. నేను దీనిని అల్లాహ్ ఒక సంకేతముగా భావించుచున్నాను. సరిగ్గా 1290 హిజ్రిలోనే అల్లాహ్ ద్వారా నేను దైవవాణి, దైవసంభాషణ ను పొందియుంటిని".

(హఖీఖతుల్ వహీ: పుట 199, సంకేతము 11)

☆ దైవవాణి ద్వారా ప్రసంగించిన జుమా ఖుత్బాలో ఇట్లనిరి.

يَاأَيُّهَاالنَّاسُ اِنِّيْ اَنَاالْمَسِيْحُ الْمُحَمَّدِيُّ وَاَحْمَدُ الْمَهْدِيُّ

"అనగా ఓ ప్రజలారా! నేనే ముహమ్మదీయ మసీహ్‌ను, నేనే అహ్మద్ మహ్దీని"

☆ "నేనే వాగ్దత్త మసీహ్‌ని, మహ్దీ మాహూద్‌ననుటకు ఈ సంకేతములు స్పష్టముగా నిరూపించును. నిస్సందేహముగా నిష్ఠాపరుడైన ఒక వ్యక్తి ఈ నిదర్శనములన్నిటిని గ్రహించినచో నేను అల్లాహ్ వైపు నుండి అని అతనికి స్పష్టముగా తెలిసిపోవును. నేను ప్రకటన చేసినప్పుడు నా సత్యము గురించి ఎన్ని సాక్ష్యములున్నవో న్యాయముగా ఆలోచించుము",

(తుహ్ఫా గోల్డవియ: పుట 102)

☆ "ముస్లిములలో సత్య స్వప్నములు పొందిన వెయ్యి కంటే అధికులు తమ సత్యస్వప్నముల ద్వారా, అల్లాహ్ గ్రంథము విశ్లేషణతో వాగ్దత్త మసీహ్ అవతరణ 14వ శతాబ్దపు ఆరంభములో తప్పక వుండునని ఏకగ్రీవంగా తెలిపియుండిరి. ఆరంభ, అంతిమ కాలమునకు చెందిన సత్యస్వప్నములు పొందిన అత్యధికులందరు అసత్యులగుట వారి విశ్లేషణలన్నియు కూడ అబద్ధమగుట అసాధ్యము. కనుక పవిత్ర ఖురాన్, హదీసు, గత పుస్తకముల

ఆధారముగా, సత్యస్వప్నములు పొందిన వారందరి సాక్ష్యముతో 14వ శతాబ్దపు ఆరంభములో అవతరించిన నన్ను ఇప్పుడు ముస్లిములు స్వీకరించనిచో ముమ్ముందు వారి విశ్వాస పరిస్థితికి కఠిన పరీక్ష ఎదురవును. ఎందుకనగా నన్ను నిరాకరించినందుకు వాగ్దత్త మసీహ్ గురించి పవిత్ర ఖురాన్ అనుసారము గత గొప్ప పండితులు విశ్లేషించినది మొత్తం అసత్యమని, వాగ్దత్త మసీహ్ గురించి సత్యస్వప్నములు పొందిన వారందించిన వార్తలన్నియు అబద్ధమని వారి విశ్వాసముండవలెను. హదీస్ ప్రకారము భూమ్యాకాశానికి సంబంధించిన సంకేతములు ఉ॥ రమజాన్‌లో నిర్ణీత తేదీలలో సూర్య,చంద్ర గ్రహణం సంభవించుట, భూమిపై రైలు వాహనము ప్రారంభమగుట, తోక చుక్క ప్రత్యక్షమగుట, సూర్యున్ని అంధకారము అలుముకొనుట, నవూజుబిల్లాహ్ అవన్నియు అబద్ధమైయుండెనా. ఇటువంటి ఆలోచనల ఫలితముగా తుదకు ఈ భవిష్యవాణినే ఒక అసత్యపు భవిష్యవాణిగా నిర్ణయించెదరు. నవూజుబిల్లాహ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనే అసత్యుడని భావించెదరు."

(తుహ్ఫా గోల్డవియ పుట 134–135)

## మసీహ్, మహ్ది అవతరణను తిరస్కరించుట

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తల ప్రకారము వారి (స) ఆధ్యాత్మిక సుపుత్రుడు, ఈ కాలపు సంస్కర్త హజ్రత్ ఇమామ్ మహ్ది మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర ఖురాన్, హదీసు, సమాజపు నిష్ఠాపరుల వ్యాఖ్యానములు, సత్యస్వప్నముల అనుసారము నేను అల్లాహ్ వైపు నుండి నిర్ణీత సమయములో అవతరించితినని తెలిపిరి.

"కనుక ఇప్పుడు ముస్లిములు నన్ను స్వీకరించనిచో ..... మున్ముందు వారి విశ్వాస పరిస్థితికి కఠిన పరీక్ష ఎదురవును.....ఫలితముగా తుదకు ఈ భవిష్యవాణినే ఒక అసత్యపు భవిష్యవాణిగా నిర్ణయించెదరు." (తుహ్ఫా గోల్డవియ పుట 135)

హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం సరైన సమయములో హెచ్చరించినది పూర్తిగా నిజమగుచున్నది. నేడు తమ దృష్టిలో పెద్ద పెద్ద విశాల దృక్పథము, నూతన విద్యలు, గొప్ప వివేకము గల ఉన్నత స్థానములో నున్న వారు ఈ (మసీహ్, మహ్దీ అవతరణ) భవిష్యవాణిని అసత్యమని భావించుచున్నారు. ఇటువంటి వారు రెండు వర్గాలుగా వున్నారు.

1. ఒక వర్గమునకు ప్రతినిధిగా "తులూయె ఇస్లాం" సంపాదకులు గౌ॥ గులాం అహ్మద్ పర్వేజ్ గారు వున్నారు. విస్పష్ట పదములలో వీరు అవతరించబోవు వారి గురించి గల ఆలోచనను వినాశకరమని, ఖత్మె నబువ్వత్‌నకు విరుద్ధమైన, మూర్ఖత్వపు భావమును ప్రకటించుచున్నారు. వీరు స్పష్టమైన పదములలో మసీహ్, మహ్దీ రాకను ఖండించుచున్నారు.

2. రెండవ వర్గము స్పష్టమైన నిరాకరణ బదులు ఒక నూతన విషయమును ప్రకటించడం మొదలు పెట్టెను. వారి దృష్టిలో తానే ఇమామ్ మహ్దీ అని ప్రకటించుకునే వ్యక్తి రావడం తప్పని సరి కాదు. ప్రజలకు కూడ అతను మహ్దీ అను విషయము తెలియాల్సిన అవసరం లేదు. తానే మహ్దీ అని స్వయాన అతనికి కూడ బహుశ తెలియకపోవచ్చు. ఎలాంటి ప్రకటన చేయనిదే ఈ లోకమునకు వీడ్కోలు పలుకవచ్చును. కాని అతని మరణము తర్వాత అతని కార్యముల, గొప్ప కార్యక్రమాల వలన అతనే మహ్దీ అని ప్రజలు గ్రహింతురు. ఇటువంటి వర్గము, ఆలోచనకు ప్రతినిధిగా

జమాఅతె ఇస్లామి వ్యవస్థాపకులు గౌ॥ సయ్యద్ అబుల్ ఆలా మౌదూదీ గారై యుండిరి.

పర్వేజ్ గారి విస్పష్ట నిరాకరణ, మసీహ్, మహ్దీ అవతరణకు గట్టి వ్యతిరేక ఆలోచనలు, వ్యాఖ్యానములు తులూయె ఇస్లాం సంపుటిలలోనే గాక వారి ప్రత్యేక రచనలైన "షాహ్కారె రిసాలత్" అటులనే "తహ్రీకె అహ్మదియ్యత్–ఖత్మె నబువ్వత్" లో ప్రస్తావించిరి. గౌ॥ మౌదూదీ గారి అభిప్రాయాలు వారి పుస్తకము "తజ్దీద్ వ ఇహ్యాయె దీన్" లో స్పష్టముగా పేర్కొనబడినవి.  వారే స్వయముగా మహ్దీ స్థానమును పొందినట్లు భావించిరని వారి అభిప్రాయాలతో అనుమానం కలుగును. కాని ఇందుకు ప్రకటన ఆవశ్యకమని భావించరు. వారి మరణము తర్వాత ప్రజలే అర్థం చేసుకొనెదరు. వారిట్లు వ్రాసిరి.

"అతడు తనే మహ్దీనని ప్రకటించునని నేను ఆశించలేను. బహుశ అతనికి కూడ తను మహ్దీనని తెలియకపోవచ్చు. అతని మరణము తర్వాత అతని ఘనకార్యముల వలన ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్‌ను స్థాపించు వ్యక్తి రాక గురించి భవిష్యవాణి చేయబడిన అతనే నని ప్రపంచమునకు తెలిసిపోవును." (తజ్దీద్ వ ఇహ్యాయె దీన్: పుట 33)

## నిరాకరణకు కారణము

ఇమామ్ మహ్దీ అవతరణను ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా నిరాకరించు అభిప్రాయములు రెండును సత్యదూరమైనవి. ఎందుకనగా మహ్దీ అవతరణ గూర్చి ముహమ్మదీయ సమాజములో ఏకగ్రీవము గలదు. నిరాశయే ఈ నిరాకరణకు కారణము. ఎందుకనగా సంకేతములన్నియు పూర్తయినవి, నియమిత సమయము దాటి పోయినను మహ్దీ రానప్పుడు, మరెప్పుడు

వచ్చును? ఇటువంటి పరిస్థితులలో ప్రజలకు తృప్తి కలిగించుటకు లేదా వారిని శాంతపరచుటకు రెండే మార్గములుండెను. వాటిలో ఒక దానిని పర్వేజ్ గారు అవలంభించగా రెండవ దానిని గౌ॥ మౌదూదీ గారు ఎన్నుకొనిరి. فَاِنَّالِلّٰهِ وَاِنَّا اِلَيْهِ رَاجِعُوْنَ

## ఏకగ్రీవ విశ్వాసము

తుది కాలములో మసీహ్, మహ్దీ రూపంలో ఒక వాగ్దత్త అవతరించునని ముహమ్మదీయ సమాజములోని వివిధ వర్గములలో, విద్యావంతులలో కొంత భేదముతో కూడినను ఎల్లప్పుడు ఏకగ్రీవమే యుండినది.

1. షీఅ పత్రిక మఆరిఫె ఇస్లాం లాహోర్ తన సంచిక నవంబర్ 1968 అనగా హిజ్రి షాబాన్ 1388ను "సాహిబుజ్జమాన్ నంబర్" పేరున ముద్రించెను. అందులో "హఖీఖతె మున్తజర్" అను శీర్షికతో పరిశోధనాత్మక వ్యాసము వ్రాసి, "పవిత్ర ఖురాన్ కంటే ముందు గ్రంథములు కూడ ఒక జగత్ శోధకుడు, ప్రపంచ సంస్కర్త నిరీక్షణలో వున్నాయని నిరూపించబడినది. అటులనే హజ్రత్ మసీహ్ ఆకాశము నుండి దిగి, మహ్దీ వెనుక నమాజ్ చేయుదురని ఇస్లాం పండితులు కూడ వ్రాసిరి. ..... వారి గురించి సుమారు రెండు వేల హదీసులు, వార్తలు గలవు. వాటిని అనేక హదీస్ విద్వాంసులు పొందుపరచిరి. తిర్మిజి, అబూదావూద్, ఇబ్నె మాజ, హాకిమ్, తిబ్రానీ, అబుల్ ఆలా అల్‌మౌసలీ మొ॥. ఈ షీఅ, సున్నీ హదీసులు హజ్రత్ అలీ (రజి), హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి), ఇబ్నె ఉమర్ (రజి), ఇబ్నె మసూద్ (రజి), హుజైఫ యమానీ (రజి), ఉమ్మె సల్మ (రజి), ఉమ్మె హబీబా (రజి), సౌబాన్ (రజి), ఖుర్రత్ ఇబ్నె ఆయాస్,

అలల్‌హలాలీ, అబ్దుల్లాహ్ బిన్ అల్‌హారిస్, అబూహురైరహ్ (రజి), అనస్ (రజి), అబూసయీద్ ఖుద్రీ (రజి) వారి ద్వారా ప్రస్తావించబడినవి. “కితాబుల్ ఘైబ” షేఖ్ ముఫీద్, “కమాలుద్దీన్ వతమామున్నిమహ్” షేఖ్ సద్దూఖ్, “అల్‌బయాన్ ఫీ అఖ్బార్ సాహిబుజ్జమాన్ (స)’ అబూఅబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ యూసుఫ్ కున్జీ షాఫయీ గార్లు వ్రాసినారు. ఆ తర్వాత ఈ శీర్షికపై అధిక రచయితలు పరిశోధనాత్మక రచనలు, వ్యాసములు వ్రాయు పరంపర కొనసాగుచున్నది.” (పుట 41-42)

2. నవాబ్ అబుల్ ఖైర్ నూరుల్ హసన్ గారు మసీహ్ (అ) అవతరణ అను విశ్వాసమును ముస్లిం సమాజపు విశ్వాసముగా అభివర్ణించుచు ఇట్లు వ్రాసిరి.

“మసీహ్ అలైహిస్సలాం అవతరణలో వెంట్రుకతో సమానమైన భేదము కూడ లేదు. క్రైస్తవులు కూడ వారి రాకను విశ్వసించుచు నిరీక్షణలో ఉన్నారు.....ఇబ్నె మర్యమ్ తప్పక అవతరించుదురని అందరిలో నమ్మకమున్నది.”

(ఇఖ్తిరాబుస్సాఅ పుట 147,148, ముద్రణ హిజ్రి 1301)

3. సయ్యద్ సులెమాన్ నద్వీ గారిట్లు వ్రాసిరి.

“నాకు తెలిసినంత వరకు మసీహ్ అవతరణను ఎవరు నిరాకరించలేదు. ము’తజిల వారి పుస్తకములు అందుబాటులో లేనందున వారి అభిప్రాయము తెలియదు. కాని ఇబ్నె హజమ్ మరణమును నమ్మేవారు అటులనే అవతరణను కూడ విశ్వసించేవారు.”

(ఇఖ్బాల్ నామ అనగా మజ్మూఅ మకాతీబె ఇఖ్బాల్ భాగము 1, పుట 196, సూచన, ముద్రణ లాహోర్)

4. గౌ॥ సయ్యద్ అబుల్ ఆలా మౌదూదీ గారు స్వయాన ఇట్లు వ్రాసిరి.

"మసీహ్ అలైహిస్సలాం ద్వితీయ అవతరణ ముస్లిముల మధ్య ఒక ఏకగ్రీవ సమస్య.  దీనికి మూలము ఖురాన్, హదీస్, సమాజపు ఏకగ్రీవము. హదీసు ద్వారా ఇది స్పష్టముగా రుజువైనది. అటులనే మసీహ్ ద్వితీయ రాక వార్త సరైనదేనని విశ్లేషకులు, హదీస్ విద్యావంతుల ఏకగ్రీవము కూడ గలదు." (ఖాదియానీ మస్అల అవుర్ ఉస్‌కే సియాసీ దీనీ, తమద్దునీ పహ్‌లూ: పుట 33-36, ముద్రణ 1963 లాహోర్)

5. గౌ॥ ఇబాదుల్లాహ్ అఖ్తర్ గారు "మషాహీరె ఇస్లాం" లో ఇట్లు వ్రాసిరి.

"మసీహ్, మహ్ది ద్వితీయ అవతరణ గురించి గల హదీసులను కొందరు విద్యావంతులు కథనము ప్రకారము బలహీనమైనవిగా, వివేకపరంగా అసంబంధమైనవిగా పేర్కొన్నారు. .....కాని అధికులలో ద్వితీయం అవతరణ అను విశ్వాసము గతము మాదిరిగానే కొనసాగుచున్నదనుటలో సంశయము లేదు. ముస్లిములు కూడ మసీహ్, మహ్ది నిరీక్షణలో వున్నారనుటలో ఏమాత్రం అనుమానం లేదు." (మషాహీరె ఇస్లాం: సంపుటి 1, పుట 18, ఇదార సఖాఫతె ఇస్లామియా లాహోర్)

6. అహ్లె సున్నత్ వారి విశ్వసనీయ పుస్తకము "షరహ్ అఖాఇదె నఫ్సీ" విశ్వాసాల గురించి గలదు. ఇందులో మహ్ది అవతరణ విశ్వాసమును చాలా వివరముగా ప్రస్తావించుచు మౌలానా అబ్దుల్ అజీజ్ గారు ఇట్లు వ్రాసిరి.

"قَدْتَوَاتَرَتِ الْاَحَادِيْثُ فِىْ خُرُوْجِ الْمَهْدِىِّ۔"

అనగా ఇమామ్ మహ్ది అవతరణ గురించి విరివిగా హదీసులు

ప్రస్తావించబడినవి.

(నిబ్రాస్, షరహ్ అఖాఇదె నఫ్సీ: పుట 524)

7. అల్లామా ఇబ్నె ఖుల్దూన్ తన జీవిత చరిత్రలో మహ్దీ ప్రత్యక్షమగు, మసీహ్ అవతరణ విశ్వాసమును ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి.

اِعْلَمْ اَنَّ الْمَشْهُوْرَ بَيْنَ الْكَافَّةِ مِنْ اَهْلِ الْاِسْلَامِ عَلٰى مَمَرِّ الْاَعْصَارِ اَنَّهٗ لَابُدَّ فِیْ اٰخِرِ الزَّمَانِ مِنْ ظُهُوْرِ رَجُلٍ مِنْ اَهْلِ الْبَيْتِ يُؤَيِّدُ الدِّيْنَ وَيُظْهِرُ الْعَدَلَ ........ وُسَمّٰى بِاِالْمَهْدِیِّ۔

అనగా గుర్తుంచు కోవలసినదేమనగా ఒక సుదీర్ఘ కాలము గడిచి పోయినను ముస్లిములలో అంతిమ కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబములోని ఒక వ్యక్తి ప్రత్యక్షమై ధర్మమును బలపరచును, న్యాయమును స్థిరపరచును అతడు మహ్దీ అనబడునను ఈ విశ్వాసము ప్రసిద్ధిగాంచి యున్నది.

(తారీఖ్ ఇబ్నె ఖుల్దూన్: సంపుటి 1, పుట 260, అల్ ఫస్లుస్సాలిస్)

సారాంశమేమనగా మసీహ్ ద్వితీయ రాక, మహ్దీ ప్రత్యక్షమగు విశ్వాసము ముస్లిములలో ఏకగ్రీవంగా గట్టి పునాదులతో కొనసాగుచున్నదని పవిత్ర ఖురాన్, సమాజపు ఆచరణ. హదీసులు, ఖురాన్ విశ్లేషకులు, హదీస్ పండితులు, సమాజపు పెద్దలు విస్పష్ట సాక్ష్యమిచ్చిరి. కావున నేడు కూడ ఒక నిజమైన ముస్లిం సమయము, సంకేతములను గ్రహించి ఇమామ్ మహ్దీని గుర్తు పట్టి, వారికి దైవ ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా, అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం సలాంను అందించవలెను. ఎందుకనగా "گیا وقت پھر ہاتھ آتا نہیں" అనగా గడిచిన సమయం మరల రాదు.

# ఇమామ్ మహ్దీ ఎవరు ?
# ఎక్కడున్నారు ?

ఇస్లాం ప్రపంచపు ఏకగ్రీవ విశ్వాసము ప్రకారము సంకేతములు సరియైన సమయంలో పూర్తయినప్పుడు తప్పక వాగ్దత్త ఇమామ్ మహ్దీ (అ) అవతరించవలసి యుండెను. కనుక సయ్యద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ లైహిస్సలాం రూపంలో వారు ప్రత్యక్షమైరి. వారు హిజ్రి 1250 సం॥లో జిల్లా గుర్దాస్‌పూర్‌లోని ఖాదియాన్ ప్రాంతములో జన్మించిరి. హిజ్రి 1268 సం॥లో యవ్వనమునకు చేరుకొనిరి. హిజ్రి 1290 సం॥లో 40 సం॥ల వయస్సులో దైవ సువార్త వాణి ద్వారా సత్కరించబడిరి. హిజ్రి 14వ శతాబ్దము ఆరంభములో అల్లాహ్ ఆదేశానుసారము తానే ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్‌నని ప్రకటించిరి. హిజ్రి 1311 (క్రీ.శ 1894) రమజాన్‌లో సూర్య చంద్ర గ్రహణముల అద్భుత సంకేతము వారిని బలపరచెను. నాస్తికులు, హిందువులు, క్రైస్తవులు ఇతర జాతుల దాడుల నుండి ఇస్లాంను రక్షించుటలో ఆకాశపు సహాయ, సహాకారముతో విజేత సేనాపతిగా సఫలమైరి. వారిని బలపరచుచు వేలాది భూమ్యాకాశ చిహ్నాములు వెలువడినవి. ప్రపంచ నలుమూలల వరకు ఇస్లాం ప్రచారము, ఖురాన్ వ్యాప్తికి తగిన గట్టి ఏర్పాట్లు చేసిరి. క్రీ.శ. 1908 మే నెలలో వారి మరణము తర్వాత వారి జమాఅత్ ఖిలాఫత్ లాంటి దృఢ కార్యాచరణలో ఇమిడిపోయి విశ్వవ్యాప్తముగా ఇస్లాం ప్రచారము, ఖురాన్ వ్యాప్తికి కృషి చేయుచున్నది. హజ్రత్ మౌలానా హకీమ్

నూరుద్దీన్ ప్రథమ ఖలీఫా రజియల్లాహు అన్హు, హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ మసీహ్ ద్వితీయ ఖలీఫా రజియల్లాహు అన్హు, హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ మసీహ్ తృతీయ ఖలీఫా రహ్మాహుల్లాహు, హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ మసీహ్ నాలుగవ ఖలీఫా రహ్మాహుల్లాహు తర్వాత క్రీ.శ. 2003 సం॥ నుండి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తాలా గారు వారి ఐదవ ఖలీఫాగా వారి కార్యమును పూర్తి చేయుటకు ఇస్లాం విజయానికి మార్గం సుగమం చేయుచు వారి జమాఅత్‌కు దిశానిర్దేశం చేయుచున్నారు. నేడు ప్రపంచ వ్యాప్తముగా ఇస్లాం సందేశము, ఖురాన్ ప్రచారము కొరకు 355 కార్యాలయములు కొనసాగుచున్నవి. 72 భాషలలో పవిత్ర ఖురాన్ అనువాదము ప్రచురించబడినది. 10 వేలకు పైన మస్జిదులు, 500 పాఠశాలలు, 25 ఆసుపత్రులు, వివిధ భాషలలో దేశ విదేశాలలో వేలాది పత్రికలు ప్రచురించబడుచున్నవి. ఈ కార్యములన్నిటికి ఖాదియాన్ (జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్ రాష్ట్రం) శాశ్వత కేంద్రముగా నున్నది.

కావున దైవ ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా, అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం, ఈ సమాజపు వేలాది దైవ మిత్రులు, సత్పురుషుల సత్యస్వప్నములు, భవిష్యవాణీల ప్రతిరూపమైన హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాంను గుర్తించు అనుగ్రహము పొందిన వారికి శుభాకాంక్షలు. ఎందుకనగా అవతరించే వారు అవతరించిరి. ఇప్పుడు మరెవ్వరు అవతరించరు. హిజ్రి 14వ శతాబ్దము ముగిసినది. సంకేతములన్నియు పూర్తయినవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఒక పద్యములో ఇట్లు తెలిపిరి.

وہ آیا منتظر تھے جس کے دِن رات — مُعمّہ کُھل گیا روشن ہوئی بات
دِکھائیں آسماں نے ساری آیات — زمیں نے وقت کی دے دیں شہادات
پھر اس کے بعد کون آئے گا ہَیہات — خُدا سے کُچھ ڈرو چھوڑ دو معادات
خُدا نے اِک جہاں کو سُنا دی — فَسُبْحَانَ الَّذِیْ اَخْزَی الْاَعَادِیْ

అనగా దివారాత్రులు ఎదురు చూడబడిన వ్యక్తి వచ్చెను. రహస్యము పరిష్కరించబడి విషయము స్పష్టమైనది. అన్ని చిహ్నములు ఆకాశము చూపెను. సమయము అయిపోయినదని భూమి సాక్ష్యమిచ్చెను. విచారము! అతని తర్వాత ఎవరు వచ్చును. అల్లాహ్‌తో కొంచమైనా భయపడుము. సాకులను వదులుము. అల్లాహ్ ఒక సమూహమునకు దీనిని వినిపించెను. నా శత్రువులను అవమానపరచిన అల్లాహ్ పవిత్రుడు.

وَاٰخِرُ دَعْوٰنَااَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔

❁ ❁ ❁